వైసిపి అడుగు జాడల్లో టిడిపి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- నాలుగో రోజు కొనసాగిన ప్రజాపోరు

3

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 100 | విజయవాడ, మంగళవారం 12 నవంబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 12 November 2024 | Rs



సిజెఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నాతో ప్రమాణ స్వీకారం చేయిసున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

నిరాశా పూరితం

హామీల అమలు ఎప్పుడో చెప్పని ప్రభుత్వం

2.94 లక్షల కోట్లతో పయ్యావుల తొలి బడ్జెట్

- దళితులు, గిరిజనులు, మైనార్టీల సమస్యల విస్మరణ
- నిర్వాసితులు, కార్మికుల ఊసులేని ప్రసంగం
- మహిళల రక్షణపై చర్యల ప్రస్తావన శూన్యం
- వైసిపి గైర్హాజరు

ప్రజాశక్తి - అమరావతి

రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2.94 కోట్ల అంచనా వ్యయంతో ప్రవేశ పెట్టిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ప్రజానీకానికి నిరాశను మిగిల్చింది. అధికారమే లక్ష్యంగా ఎన్నికల ముందు గుప్పించిన అనేక హామీలు ఎప్పటి నుండి అమలుకు వస్తాయో ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రకటించలేదు. మహిళలకు ఉచిత బసు ప్రయాణాన్ని త్వరలో ప్రారంభిస్తామని చెప్పడం మినహాసూపర్ సిక్స్‌లోని అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి ఎన్నో పథకాల అమలు దాటవేతే! డిఎస్‌సిలో పోస్టులు పెంచే అవకాశం ఉన్నా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఏజెన్సీలో ప్రత్యేక డిఎస్‌సి నిర్వహణ, జిఓ నెం.3పునరుద్దరణ వంటి గిరిజనుల సమస్యల పరిష్కారానికి సర్కారు అడుగులు వేయలేదు. దళితులకు, గిరిజనులకు సబ్‌ప్లాన్ కేటాయింపులకు, మహిళలు, మైనార్టీలు సంక్షేమానికి నామమాత్రపు నిధులతోనే సరిపెట్టింది. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల విషయంలో గత నిర్లక్ష్యమే ఇప్పుడూ కొనసాగింది. పరిశ్రమలకు రెడ్ కార్పెట్ పరుస్తున్నామని చెబుతూ, వాటి మనుగడకు కీలకమైన కార్మికుల గురించి ఒక్క మాట కూడా మంత్రి మాట్లాడలేదు. వివిధ సమస్యల పరిష్కారం కోసం ఎదురు చూస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ వర్కర్లు, అంగన్‌వాడీలు, ఆశాలు, మధ్యాహ్నభోజన కార్మికులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అసంఘటిత రంగ కార్మికులకు నిరాశ తప్పలేదు. ఆర్థికశాఖ మంత్రి హోదాలో తొలిసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన పయ్యావుల కేశవ్ టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రిని ఘనంగా ప్రస్తుతించడానికి ఇచ్చిన ప్రాధాన్యత సమస్యల పరిష్కారంపై చూపలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ముందుగా ప్రకటించినట్లు వైసిపి ఎంఎల్‌ఏలు శాసనసభకు హాజరుకాలేదు.

బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

అంకెల్లో బడ్జెట్ (రూ. కోట్లలో)

వివరాలు	2022-23 తుది లెక్కలు	2023-24 అంచనా	2023-24 సవరించిన అంచనా	2024-25 అంచనా
ప్రారంభపు నిల్వ	-64.80	177.96	-53.54	-67.23
రెవెన్యూ ఆదాయం	1,57,768.04	2,06,224.01	1,73,767.01	2,01,173.61
పెట్టుబడి ఆదాయం	68,085.57	73,055.26	79,775.85	93,253.64
మొత్తం ఆదాయం	**2,25,853.61**	**2,79,279.27**	**2,53,542.86**	**2,94,427.25**
రెవిన్యూ వ్యయం	2,01,255.53	2,28,540.71	2,12,449.56	2,35,916.99
పెట్టుబడి వ్యయం	7,244.14	31,061.04	23,330.48	32,712.84
మొత్తం వ్యయం	**2,25,842.35**	**2,79,279.27**	**2,53,556.55**	**2,94,427.25**
రెవిన్యూ లోటు	-43,487.49	-22,316.70	-38,682.55	-34,743.38
ద్రవ్యలోటు	-52,508.34	-54,587.52	-62,719.59	-68,742.65
ప్రాథమిక లోటు	-27,016.07	-25,913.81	-33,286.40	-39,988.33

మరిన్ని వివరాలు లోపలి పేజీల్లో...

సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం

'సంక్షేమంతో పాటు అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తుంది. రాష్ట్ర ప్రగతి పున:ప్రారంభానికి, రాష్ట్ర పునర్నిర్మాణానికి ఈ బడ్జెట్ తొలిమెట్టు. ప్రతి ఒక్కరికి ఆరోగ్యం, విద్య, జ్ఞానం, నైపుణ్యం, సంపదలు అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. స్వర్ణాంధ్రలో నివసించాలన్న ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తాం. ఆర్థిక పునరుజ్జీవమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది.'

ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

మోసం అని తేలిపోయింది

'వారు చెప్పేవని మోసం, అబద్దం అని తేలిపోయింది. అప్పుల మీద ఎన్నికల ముందు వాళ్ల చేసిన ప్రచారం అబద్దమని బడ్జెట్ పత్రాల ద్వారా వాళ్లే చెప్పారు. దీనిపై రాష్ట్ర ప్రజలకు ప్రెస్‌మీట్ ద్వారా వివరిస్తాను. మేనిఫెస్టోలో చెప్పిన హామీలను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. . ఆరు నెలల కాలంలోనే చంద్రబాబు నైజం బయట పడింది. ప్రజలు గుర్తిస్తున్నారు. పూర్తి వివరాలు, ఆధారాలతో సహా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం'

- వైసిపి అధినేత వైఎస్ జగన్

ఎన్నికల హామీల అమలు ప్రస్తావన లేదు

'తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను ఎప్పటి నుండి అమలు చేస్తారో బడ్జెట్లో కనీస ప్రస్తావన చేయకపోవడం ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుంది. బడ్జెట్ ప్రసంగం ఆత్మస్తుతి, పరనిందతో నిండిపోయింది. రాష్ట్ర ప్రజలకు నిర్దిష్టంగా కలిగే ప్రయోజనాల గురించి ప్రస్తావించలేదు. బడ్జెట్ పూర్తి రాజకీయ కరపత్రంగా ఉంది. ఆదివాసులు, దళితులకు, మహిళలు, మైనార్టీల సంక్షేమానికి నామమాత్రంగా నిధులు కేటాయించడం అన్యాయం.'

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

మౌలిక రంగాలకు సరైన కేటాయింపులు లేవు

'రాష్ట్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో మౌలిక రంగాలకు సరైన కేటాయింపులు లేవు. ఇరిగేషన్ రంగానికి కేటాయించిన రూ.16,705 కోట్లు ప్రాజెక్టుల నిర్మాణానికి ఎంతమాత్రం సరిపోవు. రాజధానికి అంతర్జాతీయ సంస్థలు ఇస్తామన్న రూ.15వేల కోట్లు గ్రాంటో? రుణమా? తేల్చలేదు. విద్యుత్ ట్రూఅప్ చార్జీలు పెంచడం ప్రజలపై భారాలు మోపడమే.'

పిడిఎఫ్ ఎమ్మెల్సీలు
కెఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు

భారత ప్రధాన న్యాయమూర్తిగా

జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో నిరాడంబరంగా జరిగిన కార్యక్రమంలో జస్టిస్ సంజీవ్ ఖన్నా చేత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఎపి గవర్నర్ అబ్దుల్ నజీర్, సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు డివై చంద్రచూడ్, ఎన్‌వి రమణ, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, మనోహర్‌లాల్ ఖట్టర్ తదితరులు హాజరయ్యారు. సిజెఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆరు నెలలు మాత్రమే ఉంటారు. వచ్చే ఏడాది మే 13న ఆయన పదవీ విరమణ చేయనున్నారు. సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత, తన చిన్నాన్న జస్టిస్ హెచ్‌ఆర్ ఖన్నా కూర్చొన్న కోర్టు గది నుంచి తన మొదటి రోజు విధులను ప్రారంభించారు.

జీవిత విశేషాలు

జస్టిస్ సంజీవ్ ఖన్నా న్యూఢిల్లీలో 1960, మే 14న జన్మించారు. ఢిల్లీలోని బరాఖంబా రోడ్‌లోని మోడరన్ స్కూల్‌లో పాఠశాల విద్యను పూర్తి చేసిన ఖన్నా 1980లో ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి న్యాయ శాస్త్రంలో పట్టా తీసుకున్నారు. 1983లో ఢిల్లీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నారు. తీస్ హజారీ కాంప్లెక్స్‌లోని జిల్లా న్యాయస్థానంలో తొలుత ప్రాక్టీస్ చేశారు. 2004లో ఢిల్లీ ప్రభుత్వం తరపున నేషనల్ క్యాపిటల్ టెరిటరీకి స్టాండింగ్ కౌన్సెల్‌గా నియమితులయ్యారు. 2005లో ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2006లో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ప్రస్తుతం నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా సేవలందిస్తున్నారు. సుప్రీంకోర్టు మిగతా 7లో

బిజెపితో ప్రజాస్వామ్యానికి ముప్పు

- అమరావతి అప్పుపై అసెంబ్లీలో చర్చించాలి
- ప్రజాచైతన్య సభలో బివి రాఘవులు

ప్రజాశక్తి- విజయవాడ

ఒకే దేశం, ఒకే ఎన్నిక పేరుతో ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పు తెచ్చేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూనుకుందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు పేర్కొన్నారు. సిపిఎం విజయవాడ నగర కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రజాచైతన్య సభ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా 'దేశం ఎదుర్కొంటున్న సవాళ్లు- ప్రజల కర్తవ్యం'పై రాఘవులు మాట్లాడుతూ ఒకే దేశం, ఒకే ఎన్నిక పేరుతో ప్రజలను బిజెపి ప్రభుత్వం మోసగిస్తోందన్నారు. దీనివల్ల డబ్బు ఆదా అవుతుందని చెప్పినా, దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే ఖర్చు ఎక్కువవుతుందని తెలిపారు. ఈ నినాదం వెనుక స్థానిక పార్టీలను దెబ్బతీసే కుట్ర ఉందన్నారు. ఈ విధానాన్ని అన్ని రంగాల నిపుణులూ వ్యతిరేకిస్తున్నా బిజెపి పట్టించుకోవడం లేదని తెలిపారు. భాషలు, మతాలు, ప్రాంతాలకు ఉండే వైవిధ్యాలు బిజెపికి కనిపించడం లేదన్నారు. దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్రలో భాగంగానే ఒకే ఎన్నిక, ఒకే దేశం నినాదం తీసుకొస్తుందని విమర్శించారు. ఇంతపెద్ద దేశంలో ఒకే మార్కెట్ చేయాలనే దుర్బిద్ధి (ఒకే పన్ను విధానం) ఇందులో దాగి ఉందన్నారు. దీనివల్ల స్థానిక సంస్థలకు విలువ ఉండదని, స్థానిక సమస్యలు ముందుకు వచ్చే ప్రసక్తి ఉండదని ఆయన వివరించారు. రాజ్యాంగం రాష్ట్రాలకు కల్పించిన హక్కులను బిజెపి హరిస్తోందన్నారు. అన్ని వైవిధ్యాలను, మతాలను గౌరవించడం వల్లనే దేశం ఐక్యం ఉందని, దీనిద్వారానే దేశం ముందుకు వెళ ్తుందని వివరించారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, మేకిన్ ఇండియా, మేడిన్ ఇండియా గురించి మోడీ ఇప్పుడు మాట్లాడడం లేదని అన్నారు. ఉపాధి సృష్టించే పరిశ్రమలు పెట్టేందుకు ప్రభుత్వాలు కృషి చేయాల్సి ఉందని తెలిపారు.

ప్రజాచైతన్య సభలో మాట్లాడుతున్న బివి రాఘవులు

మోడీ బాటలోనే చంద్రబాబు

మోడీ బాటలోనే చంద్రబాబు నడుస్తున్నారని రాఘవులు అన్నారు. అమరావతి అభివృద్ధి జపం చేస్తున్నారని, అమరావతిలో ఏ పరిశ్రమ పెడతారో? ఎంతమందికి ఉద్యోగాలు ఇస్తారో మిగతా 7లో

ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి

ఉప ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఉప ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్‌ను నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ విడుదల చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్సీగా ఉన్న షేక్ సాబ్జీ మరణించడంతో ప్రస్తుతం ఆ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. సోమవారం నుంచి ఈ నెల 18వ తేదీ వరకూ పని దినాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్నాహ్నం 3 గంటల మధ్య రిటర్నింగ్ అధికారి లేదా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారికి కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కోర్టు హాల్లో నామినేషన్లు అందజేయవచ్చని పేర్కొన్నారు. వీటిని ఈ నెల 19న ఉదయం 11 గంటలకు పరిశీలిస్తారని, 21న మధ్నాహ్నం 3 గంటల వరకూ నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 5న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ పోలింగ్ జరుగుతుందని, 9న కౌంటింగ్ నిర్వహిస్తామని నోటిఫికేషన్‌లో కలెక్టర్ పేర్కొన్నారు.

రూ.15 వేల కోట్ల రుణం

- అమరావతికి ప్రపంచ బ్యాంక్, ఎడిబి చెరిసగం అప్పు
- కేంద్ర, రాష్ట్ర అధికారులు, ప్రపంచ బ్యాంక్, ఎడిబి ప్రతినిధులు కీలక భేటీ
- డిసెంబర్‌లో ఒప్పందంపై సంతకాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి ఇచ్చే రూ.15 వేలకోట్ల రుణంపై చర్చలు కొలిక్కి వచ్చాయి. ప్రపంచ బ్యాంక్, ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎడిబి) చెరిసగం అప్పు ఇచ్చేందుకు అంగీకరించాయి. సోమవారం నాడిక్కడ ప్రపంచ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ, రాష్ట్ర ఆర్థిక మంత్రిత్వశాఖ, సిఆర్‌డిఎ, ప్రపంచ బ్యాంక్, ఎడిబి అధికారుల కీలక సమావేశం ఎనిమిదిన్నర గంటలపాటు జరిగింది. మూడు, నాలుగు దఫాలుగా జరిగిన ఈ చర్చల్లో సిఆర్‌డిఎ నుంచి అన్ని అంశాలపై ప్రపంచబ్యాంకు, ఎడిబి అధికారులు వివరాలు తీసుకున్నారు. సాంకేతిక, కోర్టు ఉత్తర్వులు, గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలపై సిఆర్‌డిఎ అధికారులు సవివరంగా నివేదిక ఇచ్చారు. ఒప్పందంలో పొందుపరిచే అంశాలపై కూలం కషంగా చర్చించిన అధికారులు తుది ఒప్పంద పత్రాలు రూపొందించారు. కేంద్ర, రాష్ట్ర అధికారుల తరపున జరగాల్సిన అన్ని అధికారిక లాంఛనాలు పూర్తి చేసినట్లు సమాచారం. ఖరారు చేసిన అవగాహన ఒప్పంద పత్రాలపై ప్రపంచ బ్యాంకు, ఎడిబి కేంద్ర కార్యాలయాల ఆమోదముద్రే పెండింగ్‌లో ఉంది. డిసెంబర్‌లోని జరిగే ప్రపంచ బ్యాంక్ బోర్డు సమావేశంలో ఈ ఒప్పంద పత్రాన్ని ప్రపంచ బ్యాంక్ అధికారులు ప్రవేశపెట్టనున్నారు. దీనిపై చర్చించి అప్పుడు నిర్ణయం తీసుకుంటారు.

ప్రపంచ బ్యాంకు బోర్డు ఆమోద ముద్ర అనంతరం ఒప్పంద పత్రంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు ప్రతినిధులు సంతకాలు చేయనున్నారు. అనంతరం నిధులు విడుదల ప్రక్రియ ప్రారంభం కానుంది. రుణ రూపేణ అందనున్న మొత్తం రూ.15 వేల కోట్ల నిధులను ప్రపంచ బ్యాంక్ రూ.7,500 కోట్లు, ఆసియా అభివృద్ధి బ్యాంక్ రూ.7,500 కోట్లు ఇవ్వనున్నాయి. ఈ సమావేశంలో ఎపి తరపున సిఆర్‌డిఎ కమిషనర్ కె భాస్కర్, ఎడిసిఎల్ సిఎమ్‌డి లక్ష్మీ పార్థసారధి, ఆర్థికశాఖ కార్యదర్శి డి సురేంద్ర పాల్గొన్నారు. రాజధాని అమరావతి అభివృద్ధి కోసం ఈ ఏడాదికి రూ.15 వేల కోట్ల రుణం ఇప్పిస్తామని కేంద్ర బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ప్రపంచబ్యాంకు, ఎసిబిల నుంచి ఆంధ్రప్రదేశ్‌కు రుణం ఇప్పిస్తుంది. ఇప్పటికే అమరావతి అభివృద్ధి కోసం రుణ ప్రతిపాదనకు ఆమోదం తెలుపుతూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

మణిపూర్‌లో మళ్లీ హింస

12 మంది ఎన్‌కౌంటర్

మృతులంతా కుకీ సాయుధ గ్రూపు సభ్యులే!

ఇంఫాల్: రావణ కాష్టంలా రగులుతున్న మణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగింది. జిరిబామ్ జిల్లాలో భద్రతా బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో 12మంది సాయుధ గ్రూపు సభ్యులు మరణించారు. ఇద్దరు సిఆర్‌పిఎఫ్ సిబ్బంది కూడా గాయపడ్డారు. మృతులు ఏ కమ్యూనిటీకి చెందినవారో అధికారులు కానీ, కేంద్ర బలగాలు కానీ వెల్లడించలేదు. స్థానిక మీడియా తెలిపిన వివరాలను బట్టి వీరంతా కుకీ తెగకు చెందినవారేనని భావిస్తున్నారు.. బోరోబెక్రా సబ్ డివిజన్‌లో జకురాడార్ కరాంగ్ వద్ద ఈ కాల్పులు చోటు చేసుకున్నాయి. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని పోలీసులు తెలిపారు.. అస్సాం రైఫిల్స్, సిఆర్‌పిఎఫ్, సివిల్ పోలీసులతో కూడిన బృందాలు ఆ ఏరియా చుట్టుపక్కల ఆపరేషన్స్ మొదలు పెట్టాయని, సాయుధ తీవ్రవాదులను ఏరివేసే కార్యక్రమం కొనసాగుతోందని చెప్పారు. అస్సాం సరిహద్దులో ఉన్న జిరిబామ్‌లో నిషేధాజ్ఞలు విధించారు. గ్రామ వలంటీర్లను చంపినందుకు పొరుగున గల చురాచాంద్‌పూర్ జిల్లా పౌరసమాజ గ్రూపు కుకీ-జో కౌన్సిల్ బంద్‌కు పిలుపునిచ్చింది.

ప్రేమ్‌కుమార్

కుక్కల దాడిలో బాలుడు, వృద్ధుడు మృతి

ప్రజాశక్తి- ఆలమూరు, పెనుగంచిప్రోలు

కుక్కల దాడిలో ఒకే రోజు బాలుడు, వృద్ధుడు మరణించారు. ఎన్‌టిఆర్ జిల్లాపెనుగంచిప్రోలు గ్రామం తుపాన్ కాలనీకి చెందిన బాలతోటి గోపీ దంపతుల కుమారుడు ప్రేమ్‌కుమార్(1) ఇంటి బయట ఆడుకుంటుండగా ఒక్కసారిగా 15 కుక్కలు దాడి చేసి పత్తి పొలాల్లోకి లాక్కెళ్లాయి. గమనించిన కుటుంబసభ్యులు, చుట్టుపక్కల వారు కుక్కలను తరిమేయడంతో అక్కడే వదిలి వెళ్లిపోయాయి. తీవ్రగాయాలతో బాలుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరుకు చెందిన అంగర సూర్యారావు (60) రజక వృత్తితో జీవనం సాగిస్తున్నారు. పనిలో భాగంగా కలవచర్లకు వెళ్లగా ఊర కుక్కలు మూకుమ్మడిగా దాడి చేశాయి. తీవ్ర గాయాల తో చికిత్స పొందుతూ మృతి చెందారు.

యురేనియం తవ్వొద్దు

- కలెక్టరేట్‌ను ముట్టడించిన ప్రభావిత గ్రామాల ప్రజలు
- జెసి హామీతో ఆందోళన విరమణ
- చంద్రబాబు, పవన్ కల్యాణ్ స్పష్టమైన ప్రకటన చేయాలి : ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

కలెక్టరేట్‌ను ముట్టడించిన యురేనియం ప్రభావ గ్రామాల ప్రజలు

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లా దేవనకొండ మండలం కప్పట్రాళ్ల ఫారెస్టు భూమిలో యురేనియం తవ్వొద్దంటూ ప్రభావిత గ్రామాల ప్రజలు సోమవారం పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. యురేనియం తవ్వకాల వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో కర్నూలు సుందరయ్య సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. కలెక్టరేట్ గేటు ఎదుట బైఠాయించారు. యురేనియం తవ్వబోమని జిల్లా కలెక్టర్ వచ్చి ప్రకటన చేస్తే తప్ప ఇక్కడి నుంచి కదిలేది లేదని తేల్చి చెప్పారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి పోలీసులు తీసుకెళ్లారు. దీంతో, కలెక్టర్ ఆదేశాల మేరకు డిఆర్‌ఒ వెంకటనారాయణమ్మ, జిల్లా అటవీ శాఖాధికారి వచ్చి ఆందోళనకారులకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. కలెక్టర్ వచ్చి స్పష్టమైన ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎంతసేపటికీ కలెక్టర్ నుండి స్పందన రాకపోవడంతో కలెక్టరేట్ గేట్లను ఎక్కి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య అక్కడికి వచ్చారు. యురేనియం తవ్వకాలు చేపడితే ప్రజల అభిప్రాయాలు సేకరిస్తామని, ఆందోళన చెందవద్దని అన్నారు. దీంతో, ప్రజలు శాంతించారు. ప్రజల ఆందోళనకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిఐటియు, మహిళ, ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిగతా 7లో

అభివృద్ధి ...సంక్షేమం

- బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- వైసిపి పాలన ఆర్థిక పతనం అంచుకు నెట్టివేసిందని విమర్శ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సంక్షేమంతో పాటు అభివృద్ధికి తమ ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తుందని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. 2024-25 సంవత్సరపు వార్షిక బడ్జెట్‌ను ఆయన సోమవారం శాసనసభలో ప్రవేశపెట్టారు. మండలిలో బడ్జెట్‌ను ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రవేశపెట్టారు. అంతకుముందు సిఎం క్యాంపు కార్యాలయానికి వెళ్లి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌లకు బడ్జెట్ కాపీలను మంత్రి అందజేశారు. బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన అనంతరం శాసనసభలో పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతి పున:ప్రారంభానికి, రాష్ట్ర పునర్నిర్మాణానికి ఈ బడ్జెట్‌ను తొలిమెట్టుగా అభివర్ణించారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్యం, విద్య, జ్ఞానం, నైపుణ్యం, సంపదలు అందించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. స్వర్ణాంధ్రలో నివసించాలన్న ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తామని చెప్పారు. గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పతనం అంచునకు నెట్టివేసిందన్నారు. తమ ప్రభుత్వం ఆర్థిక పునరుజ్జీవమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. బడ్జెట్ ప్రసంగం తొలి భాగంలో గతంలో వివిధ సందర్భాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన మాటలను పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. చంద్రబాబు ఇచ్చే ప్రేరణే తమకు చోదక శక్తి అని చెప్పారు. సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్,ప్రధాని మోడీనాయకత్వంపట్ల ప్రతిభపై ప్రజలకు ఉన్ననమ్మకం వల్లే అత్యధిక సంఖ్యలో సీట్లు వచ్చాయన్నారు. 2014 జూన్‌లో ఉమ్మడి ఎపి అన్యాయంగానూ, అశాస్త్రీయంగానూ, అప్రజాస్వామికంగానూ శాశ్వత రాజధాని లేకుండా విభజించడంతో రాష్ట్రం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణ దిశగా, సుసంపన్నమైన దిశగా తీసుకొచ్చే బాధ్యతను సిఎం చంద్రబాబునాయుడు తన భుజస్కంధాలపై వేసుకుని, 2014-19 మధ్య కాలంలో ఎన్నో అభివృద్ధి పరనులు చేసిందన్నారు. ఆ కృషిని ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీసిందన్నారు.



బడ్జెట్ బ్యాగ్‌ను చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కు అందిస్తున్న అచ్చెన్నాయుడు కేశవ్

వైసిపిపాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవహారాల దుర్వినియోగం, రాష్ట్ర వనరుల మళ్లింపు, లోపభూయిష్టమైన ఎక్సైజ్, ఇసుక విధానల వల్ల సహజ వనరుల దోపిడీతో రాష్ట్ర ఆదాయానికి గండి పడడంజరిగిందన్నారు. ప్రత్యక్ష పన్నులను దారిమళ్లించడంతో పాటు రాబోయో 25 సంవత్సరాల భవిష్యత్తు ఆదాయాన్ని దెబ్బతీశారని, పరిమితికి మించి రుణాలను అధిక వడ్డీ రేట్లకు తీసుకున్నారని చెప్పారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు రూ.21,980 కోట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాలకు రూ.4,657 కోట్లు బకాయిలతో కలిపి రూ.1,35,224 కోట్లను బకాయిలుగా పెట్టి వెళ్లిపోయారని, ఇప్పటికే ఈ విషయాన్ని శ్వేతపత్రంలో పేర్కొనట్లు సభ దృష్టికి తీసుకొచ్చారు.

ఈ పరిస్థితిని చక్కదిద్దుతామని, ఎన్ని సవాళ్లు ఎదురైన ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పారు. ఆర్థిక పునరుజ్జీవనమే లక్ష్యంగా, అభివృద్ధి చక్రాన్ని పున:ప్రారంభించాలన్న ఉద్దేశ్యంతో బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలిపారు.

అమరావతికి రూ.4,169 కోట్లు

సిఆర్‌డిఏ పరిధిలో అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.4,169 కోట్లు కేటాయించారు. రాజధానిలో మౌలిక వసతులు కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతిపాదించారు. అమరావతి ప్రపంచ బ్యాంకు కేటాయించిన నిధులు రూ.15వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపడతామని బడ్జెట్ ప్రతిపాదనలో పేర్కొన్నారు. ఈ మొత్తం రుణమో, గ్రాంటో అన్న విషయంపై స్పష్టత ఇవ్వలేదు. ఈ ఏడాది బడ్జెట్‌లో మాత్రం అమరావతి క్యాపిటల్ సిటీ ప్రాజెక్టుకు రూ.3,000 వేల కోట్లు కేటాయించారు. అసంపూర్తిగా ఉన్ననిర్మాణాలను పూర్తి చేయడంతో పాటు ఇటీవల సిఎం చంద్రబాబు శంకుస్థాపన చేసిన సిఆర్‌డిఏ భవనం, శాశ్వత రాజధాని భవనాల నిర్మాణంకు ఈనిధులు వెచ్చిస్తారు. రాజధానిలో మౌలిక సదుపాయాల కోసం అమృత్ ప్రాజెక్టు ఫండ్ కింద రూ.751.72 కేటాయించారు.

హైకోర్టు భవనాల నిర్మాణం రూ.13.33 కోట్లు, రాజధాని రైతులకు కౌలుకు రూ.400 కోట్లు బడ్జెట్ లో ప్రతిపాదించారు. అమరావతి ప్రాంతంలో రైతులకు కేటాయించిన భూముల అభివృద్ధిపై ఇంకా స్పష్టత రాలేదు. రైతులకు రిటర్నబుల్ ప్లాట్స్ కేటాయింపునకు వారికి కేటాయించిన భూముల అభివృద్ధికి నిధులు కేటాయించాల్సి ఉంది.

శాఖల వారీ కేటాయింపులు (రూ.కోట్లలో)

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి	16,739
వ్యవసాయం, అనుబంధరంగాలు	11,855
జలవనరులు	16,705
పాఠశాల విద్య	29,909
ఉన్నత విద్య	2,326
వైద్య ఆరోగ్యం	18,421
పట్టణాభివృద్ధి	11,490
పరిశ్రమలు, వాణిజ్యం	3,127
ఇంధనరంగం	8,207
హోం	8,495
బిసిసంక్షేమం	39,007
షెడ్యూల్ కులాలు	18,497
మైనార్టీ సంక్షేమం	4,376
ఎస్‌టి సంక్షేమం	7,557
అటవీ, పర్యావరణం	687
గృహ నిర్మాణం	4,012
నైపుణ్యాభివృద్ధి	1,215
మహిళా సంక్షేమం	4,285
రోడ్లు భవనాలు	9,554
యువజన,సాంస్కృతిక	322

బడ్జెట్‌పై అధ్యయనానికే సభకు విరామం

- స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాసనసభలో తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికైనవారు అధికంగా ఉన్నారని, వీరంతా బడ్జెట్‌ను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సూచించారు. ప్రభుత్వం సభలో సోమవారం బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. 84 మంది తొలిసారి, 39 మంది రెండవ పర్యాయం ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారని తెలిపారు. సభ్యులందరూ బడ్జెట్‌ను అధ్యయనం చేసేందుకు మంగళవారం అసెంబ్లీ సమావేశాలకు విరామం ఇచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే మొత్తం 39 శాఖలు ఉన్నాయని, ఒక్కో శాఖకు బడ్జెట్‌లో ఎంత కేటాయింపు చేశారనే అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ నెల 13, 14 తేదీల్లో బడ్జెట్‌పై చర్చ జరగనుందని, ఈ చర్చలో కొత్త ఎమ్మెల్యేలు పాల్గొని మాట్లాడటంతోపాటు ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వొచ్చని పేర్కొన్నారు. శాసనసభకు బయటి వ్యక్తుల తాకిడి అధికంగా ఉందని, ఈ విషయాన్ని సభ్యులు గమనించాలని చెప్పారు. శాసనసభ్యుల వెంట వచ్చిన వారిని సభకు తీసుకురావద్దని సూచించారు. సచివాలయంలోనో, మరోచోట ఉంచవచ్చన్నారు.

తల్లికి వందనానికి రూ.5,387 కోట్లు

- సంక్షేమశాఖల నుంచే కేటాయింపు
- విద్యకు రూ.32,235 కోట్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సూపర్ సిక్స్ హామీల అమల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం పథకానికి రూ.5,837 కోట్లు కేటాయించింది. బడికి వెళ్తున్న ప్రతి విద్యార్థికీ ఏటా రూ.15 వేలు చొప్పున ఆర్థికసాయం అందిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఇందుకు సంబంధించిన బడ్జెట్‌ను గత వైసిపి ప్రభుత్వం లానే సంక్షేమశాఖల నుంచే ప్రభుత్వం కేటాయించింది. వెనుకబడిన సంక్షేమశాఖ నుంచి రూ.2,491.95 కోట్లు, ఆర్థికంగా వెనుకబడినవర్గాల నుంచి రూ.1,160.40 కోట్లు, మైనార్టీ సంక్షేమశాఖ నుంచి రూ.50.22 కోట్లు, సాంఘిక సంక్షేమశాఖ నుంచి రూ.1,303.90 కోట్లు, గిరిజన సంక్షేమశాఖ నుంచి రూ.380.55 కోట్లు చొప్పున బడ్జెట్ కేటాయించింది. విద్యాశాఖకు మొత్తం రూ.32,235 కోట్లు కేటాయించగా, పాఠశాల విద్యకు రూ.29,909 కోట్లు, ఉన్నత విద్యకు రూ.2,326 కోట్లు కేటాయింపులు జరిగాయి. పాఠశాల విద్యలో బడికొస్తా కార్యక్రమానికి రూ.48.24 కోట్లు కేటాయించింది. ఈ కార్యక్రమం కింద 8, 9వ తరగతుల 1,76,848 మంది విద్యార్థినులకు సైకిళ్లను అందించనుంది. మనబడి-మన భవిష్యత్తు కార్యక్రమానికి రూ.1000 కోట్లు కేటాయించారు. సమగ్రశిక్షాకు రూ.3,507 కోట్లు కేటాయింపులు జరిగాయి. నెల్లూరులో ఎస్‌సిఇఆర్‌టి ప్రాంతీయ కార్యాలయం నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం రూ.9 కోట్లు కేటాయించింది. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర (విద్యార్థి కిట్లు)కు బడ్జెట్‌లో రూ.789.49 కోట్లు కేటాయించింది. అయితే ఇదే పథకానికి రూ.953.71 కోట్లకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తూ బుధవారం జిఓ విడుదల చేసింది. ఉన్నత విద్యలో అంబేద్కర్ యూనివర్సిటీకి రూ.8 కోట్లు, కేంద్రీయ విశ్వవిద్యాలయాల భవనాల కోసం రూ.47.58 కోట్లు, కర్నూలులోని ఉర్దూ యూనివర్సిటీకి రూ.1.50 కోట్లు, ట్రిపుల్ ఐటికి రూ.19.52 కోట్లు, శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీకి రూ.100.13 కోట్లు, పద్మావతి మహిళా యూనివర్సిటీకి రూ.72.33 కోట్లు, శ్రీ వెంకటేశ్వరకు రూ.226.38 కోట్లు, విక్రమ సింహపురికి రూ.20.69 కోట్లు కేటాయించింది.

మార్పులు చేయాలి

- సిఐటియు రాష్ట్ర కమిటి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో : ప్రజల, కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ ప్రతిపాదనల్లో మార్పులు చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటి డిమాండ్ చేసింది. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో వేతనాలు, కార్మిక సామాజిక భద్రత వంటి అంశాల ప్రస్తావనే లేదని పేర్కొంది. అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం వంటి స్కీమ్ కార్మికులకు డిఎ సౌకర్యం లేనందున, వారికి రెండు సంవత్సరాలకు ఒక సారి వేతనాలను పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని యూనియన్ అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఎ.వి నాగేశ్వరావు, సి.హెచ్ నరసింగరావు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు సంవత్సరాలు దాటినా వారి ఆందోళనలను ప్రభుత్వం గమనించి కూడా వేతనాల పెంపునకు కేటాయింపులు చేయటేదన్నారు. 50 లక్షల మంది షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో పని చేసే కార్మికుల వేతనాలను ఐదు సంవత్సరాల కోసారి పెంచాల్సి ఉండగా, 2006 తరువాత వారి వేతనాలను ప్రభుత్వాలు పెంచలేదన్నారు. ఈ కాలంలో ధరలు 100 నుంచి 300 శాతం పెరిగినా కనీస వేతనాల పెంపునకు బడ్జెట్‌లో ప్రతిపాదించకపోవడం అన్యాయం అన్నారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత కార్మికులందరికీ రంగాల వారీగా సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌లో వాటిని నిధులు కేటాయిస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో ముఠా కార్మికులకు, రవాణా కార్మికులకు కనీసం బోర్డులు ఏర్పాటు చేయమని కోరినా కూటమి ప్రభుత్వం స్పందిచలేదన్నారు. ఉన్న లేబరు వెల్ఫేర్, బిల్డింగ్ కార్మికులు సంక్షేమ చట్టాలు అమలు కాకుండా ప్రభుత్వం వాటిని అటకెక్కించాయన్నారు. బిల్డింగ్ కార్మికుల సంక్షేమానికి కేటాయించిన రూ.1,400 కోట్లు ప్రభుత్వాలు వేరే ఖాతాలకు మళ్లించి కార్మిక సంక్షేమానికి చిల్లిగవ్వ లేకుండా చేశాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డును పునరుద్ధరించి మళ్లించిన నిధులు బోర్డు ఖాతాలోకి వేస్తామని వాగ్ధానం చేసినా బడ్జెట్‌లో దాని ఊసే లేదన్నారు. ధరల పెరుగుదల నుంచి ప్రజలకు కలిగించే ఉపశమనం ఎంటో ప్రసంగంలో చెప్పలేదన్నారు. విద్యుత్ చార్జీల భారాలు మోపిన ప్రబుత్వం మద్యం అమ్మకాలు, రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుతో మరిన్ని భారాలు వేసిందన్నారు. సరాసరి రాష్ట్రంలో ఒక్కోక్కరి నెత్తిన రూ.1.44 లక్షల అప్పుల భారం పడిందని చెప్పిన ప్రభుత్వం, ఈ బడ్జెట్‌లో రూ.68,743 కోట్లు అప్పులు వేస్తూ భారాన్ని మరింత పెంచడం అన్యాయని అన్నారు. దీనికి తోడు విద్యుత్ చార్జీల పెంపు భారం రూ.17వేల కోట్లు వేస్తుందని చెప్పారు.

వ్యవసాయానికి రూ.43,402 కోట్లు

- శాసనసభలో అచ్చెన్న

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వ్యవసాయ రంగ అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ లక్షమని వ్యవసాయ శాఖామంత్రి కె.అచ్చెన్నాయుడు అన్నారు. శాసనసభలో ఆయన వ్యవసాయ బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. మండలిలో మున్సిపల్‌శాఖ మంత్రి పి నారాయణ సోమవారం ప్రవేశపెట్టారు. వ్యవసాయం, విద్యుత్, మార్కెటింగ్, సహకారం, పశు సంవర్ధకశాఖలతో ఇతర అనుబంధ శాఖలకు కలిపి మొత్తం రూ.43,402 కోట్ల అంచనాలతో బడ్జెట్ ప్రతిపాదనలను సమర్పించారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.41,149 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది స్వల్పంగా కేటాయింపులు పెరిగాయి. వ్యవసాయశాఖకు రూ.8,564 కోట్లు, ఎన్‌జి రంగా విశ్వవిద్యాయానికి రూ.507 కోట్లు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖలకు రూ.1,476 కోట్లు, ఉద్యానశాఖకు రూ.3,469 కోట్లు, వైఎస్‌ఆర్ విశ్వవిద్యాలయానికి రూ.102 కోట్లు, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి రూ.5,150 కోట్లు, నీటిపారుదల శాఖకు రూ.14,637 కోట్లు, విపత్తుల నిర్వహణకు రూ.968 కోట్లు, విద్యుత్ రాయితీ కోసం రూ.7,241 కోట్లు, పశు సంవర్ధకశాఖకు రూ.1095 కోట్లు కేటాయించారు. ఎన్‌టిఆర్ జలసిరికి కేవలం రూ.50 కోట్లు కేటాయించారు. పట్టు పరిశ్రమ శాఖకు రూ.108 కోట్లు, వెంకటేశ్వర పశు విశ్వవిద్యాలయానికి రూ.1,717 కోట్లు, డెయిరీ డెవలప్‌మెంట్‌కు రూ.44 కోట్లు, మత్స్యశాఖకు రూ.521 కోట్లు, సహకారశాఖకు రూ.308 కోట్లు కేటాయింపులు చేసిననట్టు మంత్రులు బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. త్వరలో కౌలు రైతులకు ప్రత్యేక చట్టం తెస్తామని బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు.

అన్నదాత సుఖీభవకు రూ.4,500 కోట్లు

బడ్జెట్‌లో అన్నదాత సుఖీభవకు కేవలం రూ.4,500 కోట్లు కేటాయించారు. ఒక్కో రైతుకు రూ.20 వేలు పెట్టుబడి సాయం అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం కేటాయింపులు మాత్రం తక్కువగా చూపింది. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.7500, కేంద్రం పిఎం కిసాన్ కింద రూ.6 వేలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్రం రూ.6 వేలు ఇచ్చేలా ప్రణళిక రూపొందించారు. కేవలం రూ.7,500 కింద రాష్ట్ర ప్రభుత్వం 2023-24 సంవత్సరంలో రూ.4,123 కోట్లు ఖర్చు చేయగా, రూ.14 వేలు ఇస్తామని ప్రకటించిన కూటమి ప్రభుత్వం మాత్రం రూ.4,500 కోట్లు కేటాయించడం చర్చనీయాంశంగా మారింది.

ఎన్నికల హామీల అమలు ప్రస్తావన లేదు

- సిపిఎం రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను ఎప్పటి నుండి అమలు చేస్తారో బడ్జెట్లో కనీస ప్రస్తావన చేయకపోవడం ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ప్రకటన విడుదల చేశారు. బడ్జెట్ ప్రసంగం ఆత్మస్తుతి, పరనిందతో నిండిపోయిందని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు నిర్దిష్టంగా కలిగే ప్రయోజనాల గురించి ప్రస్తావించలేదని పేర్కొన్నారు. బడ్జెట్ పూర్తి రాజకీయ కరపత్రంగా ఉందని తెలిపారు. ఆదివాసులు, దళితులకు, మహిళలు, మైనార్టీల సంక్షేమానికి నామమాత్రంగా నిధులు కేటాయించడం అన్యాయమని పేర్కొన్నారు. సబ్‌ప్లానుగా దళితులకు కేవలం 6.28 శాతం, గిరిజనులకు 2.56 శాతం కేటాయించారని, మహిళా శిశు సంక్షేమం కేటాయింపులు రూ.4,285 కోట్లు మాత్రమేనని పేర్కొన్నారు. మహిళలు, బాలికలపై జరుగుతున్న అత్యాచారాల నుండి రక్షణకు తీసుకోవాల్సిన చర్యల ప్రస్తావన లేదన్నారు. వివిధ పథకాలు వల్లెవేసిన మంత్రి బాలబాలికలకు, బాలింతలకు సేవలందిస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లకు పెండింగ్‌లో ఉన్న వేతన పెంపు హామీల గురించి మాత్రం ప్రస్తావించలేదని విమర్శించారు. సంక్షేమ పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం గురించి ఘనంగా చెప్పిన ఆర్థిక మంత్రి.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం త్వరలో ప్రారంభిస్తామని చెప్పారే తప్ప సూపర్‌సిక్స్‌లో భాగమైన అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటివి ఎప్పుడు అమలు చేస్తారో చెప్పకపోవడం ఆయా తరగతులకు తీవ్ర నిరాశ కలిగిస్తోందని తెలిపారు. పంటల బీమా స్వచ్ఛంద నమోదు అన్న ఆకర్షణీయ మాటల వెనుక ఇప్పటి వరకూ వున్న ఉచిత బీమా ఇకపై రైతు ప్రీమియం చెల్లిస్తేనే అమలవుతుందన్న విషయాన్ని దాచిపెట్టడం అన్నదాతను మభ్యపుచ్చడమేనని తెలిపారు. మత్స్యకారుల గురించి చాలా చెప్పినా ఇప్పటివరకూ చెల్లించని వేట నిషేధ భృతి గురించి ప్రస్తావించకపోవడం వారిని గందరగోళానికి గురిచేస్తోందని అన్నారు. మెగా డిఎస్‌సి ద్వారా 16,347 పోస్టుల భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్ ప్రస్తావించారు గానీ ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక డిఎస్‌సి గురించి జిఓ నెంబరు మూడు పునరుద్ధరణ గురించి పేర్కొనకపోవడం అన్యాయమని తెలిపారు. పట్టణాభివృద్ధికి రూ.11,490 కోట్లు ప్రస్తావించారని, ఇటీవల కాలంలో తరచూ సంభవిస్తున్న తాగునీరు కలుషితం కావడం, ఆకస్మిక భారీ వర్షాల వల్ల నీటమునగడం వంటి సంఘటనలను ప్రస్తావించడం గానీ, పరిష్కార మార్గాలకు చర్యలను గానీ ప్రస్తావించలేదని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడం ప్రభుత్వ ప్రాధాన్యత అని చెప్పారని, నిర్వాసితుల గురించి మాటమాత్రమైనా ప్రస్తావించలేదని తెలిపారు. ఎప్పటిలోగా ప్రాజెక్టును పూర్తిచేస్తారన్నది స్పష్టంగా చెప్పలేదని పేర్కొన్నారు. పరిశ్రమలకు, పెట్టుబడులకు గమ్యంగా రాష్ట్రాన్ని మారుస్తామన్నారు కానీ సంపద సృష్టించే కార్మికుల సంక్షేమం ఊసులేదని విమర్శించారు. అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పినా కూటమి బడ్జెట్లో ఛార్జీల తగ్గింపు గురించి ప్రస్తావనే చేయకపోవడం విడ్డూరమని, అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు నిధులను కేంద్రం నుండి పొందామని చెప్పి ప్రపంచ బ్యాంకు దగ్గర అప్పు అన్న విషయాన్ని దాచిపెట్టిందని పేర్కొన్నారు. మొత్తమ్మీద బడ్జెట్ ప్రజల సంక్షేమాన్ని, రాష్ట్రాభివృద్ధిని విస్మరించిందని తెలిపారు.

అన్ని శాఖలకు ప్రాధాన్యత

- పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో

ఆర్థిక ఇబ్బందులున్నా బడ్జెట్‌లో అన్ని శాఖలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం విజయవాడ,వత్సవాయి మండలం, వైసిపి కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, నేతలు, సామాజిక వేత్తలు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ రాష్ట్ర పునర్నిర్మాణానికి అందరూ కలిసి నడవాల్సిన సమయం ఇదన్నారు.

ఈ ఆర్థిక సంవత్సరంలోనే 'ఉచిత బస్సు'మంత్రి కె పార్థసారధి

ఈ ఆర్థిక సంవత్సరంలోనే మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, కూటమి ప్రభుత్వం ప్రజారంజక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని సమాచార, పౌరసంబంధాల, గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు.

అసెంబ్లీకి జగన్ రావాలి : మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

రహదారుల అభివృద్ధిపై జగన్ అసత్య ప్రచారం మానుకోవాలని ఆర్‌అండ్‌బి శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి హితవు పలికారు. టిడిపి, వైసిపి ప్రభుత్వాల పాలనాకాలంలో రహదారుల నిర్మాణం, అభివృద్ధికి కేటాయింపులు, నిధులు వ్యయంపై చర్చించేందుకు నిజాయతీ ఉంటే జగన్ అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు.

వైద్య రంగానికి ప్రాధాన్యత : మంత్రి సత్యకుమార్

కూటమి ప్రభుత్వం విద్యారంగం తర్వాత వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని వైద్యారోగ్యశాఖ మంత్రి పి సత్యకుమార్ పేర్కొన్నారు. వైసిపి పాలనలో ఆరోగ్యశ్రీకి నిధులు విడుదల చేయలేదని ఆరోపించారు. గత ప్రభుత్వ బకాయిలను చెల్లించడంతోపాటు సేవలకు అవసరమైన నిధులను కూటమి ప్రభుత్వం కేటాయించిందన్నారు.

మండలిలో నిలదీస్తాం : వైసిపి ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

సార్వత్రిక ఎన్నికల్లో గొప్పగా ప్రచారం చేసుకున్న సూపర్ సిక్స్ పథకాలకు బడ్జెట్‌లో అవసరమైన నిధులు కేటాయించలేదని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ.. మండలిలో ఈ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్, అమ్మకు వందనం, చేయూత, వసతి దీవెన, అన్నదాత సుఖీభవ పథకాలకు ప్రభుత్వం అరకొరగానే నిధులు కేటాయించిందని అన్నారు. ఉచిత బస్సు, నిరుద్యోగ భృతి, 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వయసులోపు ఉన్న మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని చేసిన వాగ్దానాల అమలు చేయడానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదన్నారు.

ఐఎఎస్‌లపై బెదిరింపులు శోచనీయం : ఎమ్మెల్సీ అనూరాధ

సప్త సముద్రాలు అవతల ఉన్నా తీసుకొస్తామని జగన్.. ఐఎఎస్‌లను బెదిరించేందుకు పూనుకోవడం శోచనీయమని టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ పేర్కొన్నారు. ప్రజలు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదన్న విషయాన్ని మరిచి జగన్ సోషల్ మీడియాలో అసత్యాలను ప్రచారం చేస్తూ ట్వీట్లు పెడుతున్నారని అన్నారు.

చివరి 4 నెలలకు 56 వేల కోట్లే!

- లోటు అంచనా 68,742 కోట్లు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

వార్షిక బడ్జెట్‌ను పరిశీలిస్తే ఈ ఆర్థిక సంవత్సరంలోని చివరి నాలుగు నెలలూ కష్టంగానే సాగే అవకాశాలు ఉన్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. సోమవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో చివరి నాలుగు నెలలకు కేవలంం రు. 56 వేల కోట్ల వరకు మాత్రమే నిధులు అందుబాటులో ఉండే పరిస్థితి నెలకొంది. అంటే నెలకు కేవలం 14 వేల కోట్లు మాత్రమే ఉంటాయని ఆర్థికశాఖ అధికారులు చెబుతున్నారు. ఇదే సమయంలో లోటు కూడా గణనీయంగా ఉండటంతో వారిలో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుత బడ్జెట్‌ను 2.94 లక్షల కోట్లకు ప్రతిపాదించారు. అంతకు ముందు ఫిబ్రవరిలో 2.86 లక్షల కోట్లకు ప్రతిపాదించగా, తొలి ఓట్ ఆన్ అక్కౌంట్‌లో ఏప్రిల్ నుంచి జూలై నెలాఖరు వరకు 1.09 లక్షల కోట్ల వ్యయానికి శాసనసభ అనుమతి తీసుకున్నారు. ఆ తరువాత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఎన్నికైన తరువాత మరోసారి ఓట్ ఆన్ అక్కౌంట్‌కు వెళ్లి 1.29 లక్షల కోట్ల వ్యయానికి అనుమతి తీసుకున్నారు. దీంతో తొలి ఎనిమిది నెలలకూ కలిపి మొత్తం బడ్జెట్‌లో 2.38 లక్షల కోట్ల వ్యయానికి అనుమతి తీసుకున్నట్లయింది. ఇప్పుడు 2.94 లక్షల కోట్లకు బడ్జెట్ ప్రతిపాదించగా, అందులో ఓట్ ఆన్ అక్కౌంట్ అనుమతి తీసుకున్న నిధులు పోగా, ఇంకా కేవలం 56 వేల కోట్ల వరకు మాత్రమే అందుబాటులో ఉండే పరిస్థితి నెలకొంది. అయితే, తొలి ఎనిమిది నెలల కాలంలో అనుమతి తీసుకున్న మొత్తం ఖర్చు చేశారా, లేక అందులో ఏమైనా నిధులు ఇంకా ఖర్చు కాకుండా మిగిలి ఉన్నాయా అన్నది ఇంకా తేలలేదు. అది కూ

అభివృద్ధికి ఇబ్బందులే

ఒకవేళ అందుబాటులో ఉండేది 56 వేల కోట్లు మాత్రమే అయితే అభివృద్ధి కార్యక్రమాలకు పెట్టుబడి వ్యయం రూపంలో నిధుల కొరత ఉంటుందని భావిస్తున్నారు. ఇప్పటికే పోలవరం, రాజధాని నిర్మాణం, చెడిపోయిన రోడ్లకు భారీగా మరమ్మతులు, ఇతర శాఖల్లో నిర్మాణాలకు భారీగానే నిధులు కావాల్సి ఉంటుంది. తాజా బడ్జెట్‌లో లోటు కూడా ఎక్కువగా ఉండడం గమనార్హం. ఫిబ్రవరి బడ్జెట్‌లో రు. 24,758 కోట్లను ఆదాయ లోటుగా చూపించగా, తాజా బడ్జెట్‌లో ఏకంగా 34,743 కోట్లుగా చూపించారు. ఇక ద్రవ్యలోటు కూడా ఫిబ్రవరిలో 55,817 కోట్లుగా చూపించగా, తాజాగా 68,742 కోట్లుగా అంచనా వేశారు.

మిగిలే నిధుల వివరాలు (రూ. కోట్లలో)

ఫిబ్రవరి బడ్జెట్	2,86,389
తొలి ఓట్ ఆన్ అక్కౌంట్	1,09,052
రెండో ఓట్ అక్కౌంట్	1,29,072
మొత్తం ఓట్ ఆన్ అక్కౌంట్	2,38,124
తాజా బడ్జెట్	2,94,427
4 నెలలకు మిగిలేది	56,303

కేంద్రమే ఆధారం...

- తగ్గుతున్న పన్నుల ఆదాయం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఎనిమిది నెలలు ముగిసిపోయిన తరువాత ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో నిధుల కోసం కేంద్ర ప్రభుత్వంపైనే ఎక్కువగా ఆధారపడ్డారు. మిగిలిన అన్ని ఆదాయాల్లోనూ తగ్గుదలే కనిపించింది. సాధారణ ఎన్నికల నేపథ్యంలో వార్షిక బడ్జెట్‌ను 2.86 లక్షల కోట్లకు ప్రవేశపెట్టి ఓట్ ఆన్ అక్కౌంట్ విధానంతో రెండు దఫాలుగా ఎనిమిది నెలలకు అనుమతి తీసుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్‌ను 2,94,427 కోట్లకు ప్రవేశపెట్టారు. అంటే కేవలం 8,038 కోట్లు మాత్రమే పెంచి చూపించారు. ఈ ప్రతిపాదనల్లో అన్ని రకాల ఆదాయాలు తక్కువగా చూపించడం చర్చనీయాంశంగామారింది. మొత్తం ఆదాయం రు. 2,01,174 కోట్ల వరకు వస్తుందని ప్రతిపాదించగా, గతేడాది కన్నా ఇది రు. 4,180 కోట్లు తక్కువ! కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా, కేంద్రం ఇచ్చే రుణాలు, రాష్ట్ర ప్రభుత్వం సేకరించే రుణాలు మాత్రమే గత బడ్జెట్ కన్నా అధికంగా ఉండగా, మిగిలిన అన్ని రంగాల్లో భారీగా తగ్గుదల కనిపిస్తోంది. రాష్ట్ర పన్నులు రు. 1.10 లక్షల కోట్లు వరకు వస్తాయని తాజా బడ్జెట్‌లో ప్రతిపాదించారు. అంటే గత బడ్జెట్ కన్నా కేవలం రు334 కోట్లు మాత్రమే అధికం.

కేంద్రంపైనే ఆధారం

2023-24 సవరించిన బడ్జెట్‌లో కేంద్రం నుండి పన్నుల వాటాగా45,654 కోట్ల రూపాయలు వచ్చినట్లు చూపించారు. గత ఏడాది ఫిబ్రవరిలో ఓటాన్ అక్కౌంట్ కోసం వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో

దీనిని రూ.49,286 కోట్లకు పెంచగా, తాజా బడ్జెట్‌లో రూ. 50,392 కోట్లు వరకు వస్తాయని ప్రతిపాదించడం గమనార్హం, ఇక వివిధ పథకాలు, నిర్మాణాలకు కేంద్రం ఇచ్చే రుణాల ద్వారా గత ఫిబ్రవరిలో 6,164 కోట్లు వస్తాయని ప్రతిపాదించగా, కొత్త బడ్జెట్‌లో ఏకంగా 18,250 కోట్ల వరకు వస్తాయని అంచనా వేశారు. వివిధ రంగాల్లో కేంద్రం నుండి అందే మొత్తం ఫిబ్రవరి అంచనాలతో పోలిస్తే రు.11,398 కోట్లు అధికంగా వస్తాయని పేర్కొన్నారు.

పెరిగిన రెవెన్యూ వ్యయం

ఫిబ్రవరిలో వైసిపి ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలతో పోలిసపేత రెవెన్యూ వ్యయం పెరిగింది.

ఆదాయ వ్యయ వివరాలు ఇలా (రూ. కోట్లలో)

రంగం	ఫిబ్రవరిలో	నవంబర్‌లో
ఆదాయం	2,05,352	2,01,173
కేంద్ర పన్నుల్లో వాటా	49,286	50,392
రాష్ట్ర పన్నులు	1,09,538	1,09,872
పన్నేరత ఆదాయం	14,400	10,576
కేంద్ర గ్రాంట్లు	32,127	30,334
కేంద్ర రుణాలు	6,164	18,250
మార్కెట్ రుణాల ద్వారా	71,000	71,000
వ్యయం	**ఫిబ్రవరిలో**	**నవంబర్‌లో**
మొత్తం	2,86,389	2,94,427
రెవెన్యూ వ్యయం	2,30,110	2,35,817
పెట్టుబడి వ్యయం	30,530	32,713

గత ఫిబ్రవరి బడ్జెట్‌లో 2.30 లక్షల కోట్లకు ప్రతిపాదించగా, తాజా బడ్జెట్‌లో 2.36 లక్షల కోట్ల వరకు పెంచి చూపించడం విశేషం.2023-24 సవరించిన అంచనాల్లో లో2.12 లక్షల కోట్లగానూ, 2022-23 వాస్తవ లెక్కల్లో 2.01 లక్షల కోట్ల రూపాయలుగానూ రెవెన్యూ వ్యయం ఉంది. అయితే పెట్టుబడి వ్యయాన్ని మాత్రం ఈ స్థాయిలో పెంచకపోవడం గమనార్హం. ఫిబ్రవరిలో 30,530 కోట్లుగా చూపించగా, తాజాగా దీనిని స్వల్ప పెంపుతో 32,713 కోట్ల వరకు మాత్రమే పెంచడం గమనార్హం.

మౌలిక రంగాలకు సరైన కేటాయింపులు లేవు

- పిడిఎఫ్ ఎమ్మెల్సీలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మౌలిక రంగాలకు సరైన కేటాయింపులు లేవని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు విమర్శించారు. ఇరిగేషన్ రంగానికి కేటాయించిన రూ.16,705 కోట్లు ప్రాజెక్టుల నిర్మాణానికి ఎంతమాత్రం సరిపోవని తెలిపారు. రాజధానికి అంతర్జాతీయ సంస్థలు ఇస్తామన్న రూ.15వేల కోట్లు గ్రాంటో? రుణమా? తేల్చలేదన్నారు.

విద్యుత్ ట్రూఅప్ చార్జీలు పెంచడం ప్రజలపై భారాలు మోపడమేనని విమర్శించారు. పాఠశాల విద్యకు రూ.29,909కోట్లు కేటాయించినా మొత్తం బడ్జెట్‌లో 10శాతం కంటే తక్కువేనని పేర్కొన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన రూ.22వేల కోట్లు బకాయిలు గురించి, 12వ పిఆర్‌సి గురించి ప్రస్తావించకపోవడం ఉద్యోగులను నిరాశకు గురిచేసిందని వెల్లడించారు.

పునరావాసం ఊసు లేదు!

- ప్రాజెక్టుల నిర్వహణకు రూ.14,637 కోట్లు
- పోలవరం ఎడమ కాలువకు రూ.4,202.69 కోట్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్లో సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి అత్యంత కీలకమైన పునరావాసానికి సంబంధించిన ప్రస్తావనే లేదు. ప్రాజెక్టుల కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన నిర్వాసితులు తమకు న్యాయం చేయాలని ఒకవైపు ఆందోళనలు చేస్తుండగా, ప్రభుత్వం మాత్రం ఆ విషయాన్ని అసలు పట్టించుకోలేదు. రాష్ట్రంలోని పోలవరం మినహా అన్ని నీటి పారుదల ప్రాజెక్టుల నిర్వహణ కోసం రూ.14,637 కోట్లు కేటాయిస్తూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రతిపాదనలలో పేర్కొన్నారు. బడ్జెట్‌లో పేర్కొన్న గణాంకాల ప్రకారం 2022-23లో రూ.4,719 కోట్లు ఖర్చు చేయగా 2023-24లో రూ.6,702 కోట్లు ప్రాజెక్టుల కోసం ఖర్చు చేశారు. పోలవరం ప్రాజెక్టు కోసం రూ.55,548.87 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చూపినా ఈ ఆర్థిక సంవత్సరంలో ఎంత ఖర్చు చేయనున్నారన్న విషయమై స్పష్టత లేదు. కేంద్రం ఇచ్చే రూ.12,000 కోట్లకు సంబంధించిన ప్రతిపాదనలను పేర్కొనలేదు. 2028కి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెబుతున్న ప్రభుత్వం నిర్వాసితుల సహాయ, పునరావాస కార్యక్రమాల గురించి నామమాత్రంగా కూడా ప్రస్తావించకపోవడం గమనార్హం. గోదావరి పెన్నా అనుసంధాన ప్రాజెక్టుకు రూ.6,020.15 కోట్లు కేటాయించారు. పోలవరం ఎడమ కాలువకు రూ.4,202.69 కోట్లు కేటాయించి అనకాపల్లి, కాకినాడ, కోనసీమ తూర్పుగోదావరి జిల్లాల్లో 3.99 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించేందుకు, విశాఖపట్నం పారిశ్రామిక అవసరాలకు, గృహ అవసరాలకు 23.44 టిఎంసిల నీటిని సరఫరా చేస్తామని పేర్కొన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువను పూర్తి చేయనున్నట్లు ప్రతిపాదించారు. రూ.2,059.55 కోట్ల వ్యయంతో బిఆర్‌ర్ వంశధార ప్రాజెక్టు రెండో దశ స్టేజ్ -11 పనులు 92 శాతం పూర్తయినట్లు పేర్కొన్నారు. రూ. 9,700 కోట్ల అంచనాలతో చేపట్టిన పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పురోగతిలో ఉందన్నారు. రాయలసీమలోని నాలుగు జిల్లాల పరిధిలో రూ.13,635 కోట్ల వ్యయంతో హంద్రీ నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పనులను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈప్రాజెక్టు కింద మొత్తం 6 లక్షల ఎకరాలకు నీరు అందించడం, 33 లక్షలమందికి తాగునీటిని అందిస్తామన్నారు.

చెరువుల కింద కొత్త ఆయకట్టు

చిన్న తరహా నీటిపారుదల విభాగంలో 40,817 చెరువుల కింద 25.60 లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టు, గతంలో ఉన్న ఆయకట్టును స్థిరీకరించడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను పెంచడానికి కృషి చేస్తామని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి తెలిపారు. రియల్ టైమ్ మానిటరింగ్ లో భాగంగా రాష్ట్రం మొత్తం మీద 40 పెద్ద, మధ్య తరహా చిన్న తరహా నదుల ద్వారా 108 రిజర్వాయర్లలో నీటి నిర్వహణ సామర్థ్యం పెంచి రాష్ట్రాన్ని కరవు రహిత రాష్ట్రంగా మారస్తామని వెల్లడించారు. సెప్టెంబరు మొదటి వారంలో సంభవించిన వరదల వల్ల బుడమేరకు గండిపడి తీవ్ర నష్టం జరిగిన నేపథ్యంలో ఇలాంటి పరిస్థితులు పునరావృత్తం కాకుండా రూ.3,300 కోట్ల అంచనాలతో మాస్టర్ ప్లాన్ రూపొందించినట్లు బడ్జెట్ అంచనాల్లో పేర్కొన్నారు.

వైసిపి అడుగు జాడల్లో టిడిపి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- నాలుగో రోజు కొనసాగిన ప్రజాపోరు

ప్రజాశక్తి - యంత్రాంగం

వైసిపి ప్రభుత్వ విధానాలనే టిడిపి కూటమి ప్రభుత్వం కొనసాగిస్తోందని, ఎన్నికల ప్రచార సభల్లో ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారాలను మోపమంటూ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన అనంతరం రూ.17 వేల కోట్ల ట్రూ అప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై మోపుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. సిపిఎం ప్రజాపోరు యాత్ర నాలుగోరోజూ కొనసాగింది. ఆయా జిల్లాల్లో నాయకులు ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

నెల్లూరు 16వ డివిజన్ పరిధిలోని ముత్తుకూరు గేట్ సెంటర్ నుంచి గుర్రాల మడుగు సంఘం ప్రాంతంలో వి.శ్రీనివాసరావుతో పాటు పలువురు నాయకులు ఇంటింటికి తిరిగి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ట్రూ అప్ ఛార్జీలు విధించినప్పుడు బాదుడే బాదుడు అని చెప్పిన టిడిపి కూటమి నాయకులు... ఇప్పుడు ట్రూ అప్ ఛార్జీల పేరుతో భారాల మోపడం ఎంత మేరకు సమంజసమని ప్రశ్నించారు. తక్షణమే ట్రూ అప్ ఛార్జీల భారాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే అడ్డుకుంటామని చెప్పిన టిడిపి నాయకులు.. అధికారంలోకి వచ్చిన తర్వాత స్మార్ట్ మీటర్ల బిగింపును వేగవంతం చేశారన్నారు. చెప్పేదొకటి, చేసేదొకటిలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. తక్షణమే ఈ చర్యలు ఉపసంహరించుకోకపోతే వామపక్షాల ఆధ్వర్యంలో నవంబర్ మూడో వారంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణను నిలుపుదల చేయాలని, కృష్ణపట్నం కంటైనర్ టెర్మినల్‌ను పునరుద్ధరించాలని, వేలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పాల్గొన్నారు.

నెల్లూరు 16వ డివిజన్ ప్రచారం చేస్తున్న శ్రీనివాసరావు, నాయకులు

అనంతపురం నగరంతో పాటు శింగనమల, తాడిపత్రి, పెద్దపప్పూరు, రాప్తాడు తదితర మండలాల్లో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పెద్దపప్పూరు, తాడిపత్రి మండలాల్లో విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆందోళనలు చేపట్టారు. అనకాపల్లి జిల్లా అనకాపల్లి, దేవరాపల్లి, విశాఖ జిల్లా భీమిలి, బాపట్ల జిల్లా ఉప్పరపాలెంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. చోడవరంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. కర్నూలు, నంద్యాల జిల్లా వ్యాప్తంగా ప్రజాపోరు నిర్వహించారు. ఆయా మండలాల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ నెల 14న మండల కేంద్రాలు, కలెక్టరేట్ ఎదుట ధర్నాలను జయప్రదానికి ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేట మల్లమ్మ సెంటర్, రొంపిచర్ల మండలం సంతగుడిపాడు, చిలకలూరిపేట పట్టణం, మాచర్ల పట్టణం, వినుకొండ పట్టణంలోని మాస్టిన్ కాలనీలో కరపత్రాలు పంపిణీ చేశారు. గుంటూరు జిల్లాలో తాడేపల్లి మండలం మెల్లంపూడిలో ప్రజాపోరు ప్రచార నిర్వహించారు. మంగళగిరి మండలం నిడమర్రు, రాజధాని గ్రామాలైన నిడమర్రు,కురగళ్ళు, నీరుకొండ, బేతపూడి, నవులూరు, ఎర్రబాలెం గ్రామాలలో ప్రచారం చేశారు.

ధైర్యం లేకపోతే రాజీనామా చెయ్యాలి

- వైసిపికి షర్మిల హితవు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైసిపి అధినేత జగన్ ఇప్పటికైనా తన పిచ్చితనాన్ని పక్కన పెట్టి అసెంబ్లీకి వెళ్లాలని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల హితవు పలికారు. జగన్ వైఖరిపై 'ఎక్స్' వేదికగా సోమవారం పలు వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకుంటే వైసిపి శాసనసభా పక్షం మొత్తం రాజీనామాలు చేయాలని కోరారు. అసెంబ్లీ మీద అలగడానికో, మైకు ఇస్తేనే వస్తానని మారం చేయడానికో ప్రజలు మీకు ఓట్లేసి గెలిపించలేదని గుర్తించాలన్నారు. ఇంట్లో కూర్చొని సొంత మైకులో మాట్లాడేందుకు జగన్‌ను ఎమ్మెల్యేగా ఓటర్లు గెలిపించ లేదన్నారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగు పెడతామనడం మీ అవివేకానికి, అజ్ఞానానికి నిదర్శనమని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలకు దిక్కు లేదని, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదని అన్నారు. మరోవైపు ఇసుక మాఫియా రాజ్యమేలడం, బెల్టు షాపుల దందాను అరికట్టలేకపోవడం, 5 నెలల్లో ఒక్క ఉద్యోగం భర్తీ చేయకపోవడం వంటి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజా గొంతుక అయ్యే అవకాశం వైసిపికి ప్రజలు ఇస్తే.. ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తాననడం సిగ్గుచేటన్నారు. 1994లో కాంగ్రెస్ పార్టీ 26 సీట్లకే పరిమితం అయినా కుంగిపోలేదన్నారు.

EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD
OPERATION CIRCLE : ANAKAPALLI
e-TENDER NOTICE No.s. SE/OC/AKP/Coml & Tech / 01,02 & 03/2024-25
e-tenders are invited from the Registered Contractors for **"Carrying out Operation and Maintenance of 33/11 KV Sub-Stations round the clock on Works Contract Basis as per scope of work in 3 No. Operation Divisions of Operation circle, Anakapalli for a period of Two Years from the date of awarding of work"**. For downloading detailed tender notice explore website **www.apeasternpower.com / www.apeprocurement.gov.in** or contact office of the Superintending Engineer, Operation, Anakapalli. Last date for Submission of tender in online on **03.12.2024.**
Ph : 9490606714 Advt-52 Sd/- Superintending Engineer

గిరిజనులను నిరాశపరిచింది

- ఆదివాసీ గిరిజన సంఘం

ప్రజాశక్తి - అరకులోయ రూరల్ (అల్లూరి జిల్లా)

టిడిపి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లోతా రామారావు, కిల్లో సురేంద్ర సోమవారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం గిరిజనులకు అన్యాయం చేసిందని, ఈ ప్రభుత్వమైనా బడ్జెట్ కేటాయింపుల్లో న్యాయం చేస్తుందేమోనని ఎదురుచూసిన ఆదివాసీలకు నిరాశే ఎదురైందని తెలిపారు. బడ్జెట్లో ఏజెన్సీ స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల, జిఒ నెంబర్ 3కి చట్టబద్ధత వంటి అంశాలపై కనీస ప్రస్తావన లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ. 2,94,427 లక్షల కోట్లు బడ్జెట్ కేటాయింపుల్లో ఆదివాసీలకు కేటాయించింది కేవలం రూ.7,557 కోట్లు మాత్రమేనని వివరించారు. ఆదివాసీలకు జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు 6.59 శాతం జరగాల్సి ఉండగా కేవలం 2.57 శాతమే కేటాయించారని తెలిపారు. తక్షణమే సవరణలు జరిపి ఆదివాసీ జనాభా ప్రాతిపదికన కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌టి సబ్ ప్లాన్, ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీపైనా బడ్జెట్లో ప్రస్తావన లేదని తెలిపారు. ఏజెన్సీలో అక్షరాస్యత శాతం పెంచేందుకు, మౌలిక వసతులు కల్పించేందుకు సరైన కేటాయింపులు ఏవని ప్రశ్నించారు. జిసిసి అభివృద్ధి విషయంలోనూ, అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరల కల్పనలోనూ అన్యాయమే జరిగిందని పేర్కొన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యపైనా, గిరిజన యూనివర్సిటీపై కేంద్రం నుంచి నిధులు సాధించడంపైనా ఎటువంటి హామీ ఇవ్వలేదని తెలిపారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనివ్వాలని కోరారు.

రాష్ట్ర బడ్జెట్‌లో ఉత్తరాంధ్రకు అన్యాయం : అజశర్మ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

రాష్ట్ర బడ్జెట్‌లో ఉత్తరాంధ్రకు అన్యాయం జరిగిందని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ అజశర్మ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. తాజా బడ్జెట్ ఈ ప్రాంత ప్రజానీకాన్ని తీవ్ర నిరాశపరిచిందని పేర్కొన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున పోరాడుతున్నా వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను రక్షిస్తామనే కనీస ప్రస్తావన కూడా బడ్జెట్‌లో ప్రసంగించలేదని తెలిపారు. రాష్ట్రంలోనే అతి పెద్ద భారీ పరిశ్రమగా ఉన్న విశాఖ ఉక్కును కాపాడుకోకుండా ఎన్ని పారిశ్రామిక విధానాలు ప్రకటించినా, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని హామీలిచ్చిన ప్రజలను మోసగించడం తప్ప మరొకటి కాదని తెలిపారు. ఉత్తరాంధ్ర నీటి అవసరాలను తీర్చే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు ప్రస్తావనే లేదని, మహేంద్ర తనయపై ఆఫ్ షోర్ ప్రాజెక్టు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ప్రసంగంలో మంత్రి తెలిపారని పేర్కొన్నారు. వాస్తవంగా ఈ ప్రాజెక్టు ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉందని తెలిపారు. రాష్ట్రంలో జలవనరుల శాఖకు రూ.16,705 కోట్లు కేటాయించినట్లు తెలిపారని, ఇదంతా నీటి ప్రాజెక్టులకే అనుకుంటే పొరపాటు అని పేర్కొన్నారు. సిబ్బంది వేతనాలు, ఇతర పాలనా ఖర్చులు కూడా ఇందులోకే వస్తాయని, అవన్నీ పోగా ఇక మిగిలేది స్వల్పమేనని తెలిపారు. గతేడాది కూడా రూ.11,908 కోట్లు కేటాయించారని, పదేళ్లుగా కేటాయింపులు జరుగుతున్నాయిగానీ ఉత్తరాంధ్రలో ఒక్క నీటి ప్రాజెక్టైనా పూర్తి కాలేదని వివరించారు. రాష్ట్ర విభజన చట్టంలోని వెనుకపడ్డ ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీలు, రైల్వే జోన్, విశాఖ మెట్రోరైల్, గిరిజన వర్సిటీతో సహా విద్యా సంస్థల నిర్మాణం కోసం కేంద్రం చేస్తున్న జాప్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం గమనించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో జిఒ 3 పునరుద్ధరణ ప్రస్తావన లేకపోవడం గిరిజన యువత ఉపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. గిరిజన కార్పొరేషన్‌ను బలోపేతం చేయాల్సిన అవసరం ఉండగా కనీసం ఆ ఆలోచనైనా ప్రభుత్వానికి లేదని బడ్జెట్‌ను చూస్తే అర్థమవుతోందని తెలిపారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని బడ్జెట్‌లో తగు సవరణలు చేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు.

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ **డిమాండ్ నోటీసు**
సంప్రదించాల్సిన చిరునామా : 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి 400 013. సంప్రదించల్సిన నం. (022) 66069383

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 3తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("యాక్ట్") యొక్క సెక్షన్ 13(2) క్రింద.

ఏదైతే టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు చట్టం క్రింద మరియు రూల్స్ యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అధికారాలను అధ్యయనం చేస్తూ రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతల(లు)/హామీదారు(లు) (ఒక్కరు లేదా "పత్రం రాసి ఇచ్చినవారిని పరిగణించే వారందరిని)/చట్టబద్ధవారసు(లు)/చట్టబద్ధప్రతినిధు(లు) జాబితా దిగువ ఇవ్వడమైనది, సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం చెల్లించుటకు, సంబంధిత నోటీసు యొక్క తేది నుండి 60 రోజులలోగా, వివరాల ప్రకారం దిగువన ఇవ్వడమైనది. సదరు నోటీసుల కాపీలు రిజిష్టర్ పోస్టు ఎ.డి. ద్వారా పంపించడం జరిగింది మరియు దిగువసంతకందారుడుతో అందుబాటులో ఉంటుంది మరియు సదరు బాండ్ రాసి ఇచ్చినవారసు(లు)/చట్టబద్ధవారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు), కాబట్టి వారి కోరిక మేరకు, సాధారణ కార్యాలయ వేళలో దిగువ సంతకందారుడి నుండి సంబంధిత కాపీని పొందవచ్చు.
పైదానికి అనుసందానంగా, ఇక్కడ నోటీసు ఇవ్వడమేమనగా, మరొక సారి, సదరు బాండ్ రాసి ఇచ్చినవారు(లు)/చట్టబద్ధవారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు) లోను అగ్రిమెంట్ మరియు ఇతర డాక్యుమెంట్‌లు/వ్రాతపూర్వాకాలు చదువుతూ, చెల్లింపులు మరియు/లేదా తెలుసుకున్న తేది నుండి దిగువ కాలమ్ (డి) లో పేర్కొన్న సంబంధిత తేది నుండి దిగువ వివరించిన వడ్డీతో కలపుకొని సంబందిత పేర్లకు ఎదురుగా దిగువ గుర్తించిన మొత్తాన్ని సంబంధిత నోటీసు/లు తేది నుండి 60 రోజులలోగా టిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లించవలెను, ఒకవేళ, సదరు లోన్ అగ్రిమెంట్ మరియు ఇతర డాక్యుమెంట్లు రాసి ఇచ్చినవారు(లు) ద్వారా అమలు జరిగినట్లయితే. లోను తిరిగిచెల్లించుటకు బకాయిల కొరకు సెక్యూరిటీగా ఉంచబడింది, సదరు బాండ్ రాసి ఇచ్చినవారు(లు) చే టిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు దిగువ సెక్యూర్డ్ ఆస్తు(లు) తాకట్టుపెట్టబడింది.

క్ర సం.	లోన్ అకౌంట్ నం.	ఆబ్లిగేటర్ (లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టబద్ధ ప్రతినిధు(లు) పేరు	దిగువ తేదీ ప్రకారం ఉన్న మొత్తం బకాయిలు (రూ)	డిమాండ్ నోటీసు తేది మరియు ఎన్‌పిఎ తేది
3.	10055902 & TCHIN0453000 100194883	శ్రీ పద్మనాభం వెంకట నీలి (రుణగ్రహీత) శ్రీమతి సిరింగి మౌనిక (సహ రుణగ్రహీత)	07-11-2024 నాటికి రూ. 15,25,111/- (పదిహేను లక్షల ఇరవై ఐదు వేల ఒక వందా పదకొండు రూపాయలు మాత్రమే)	07.11.2024 & 03.11.2024

స్థిరాస్తి వివరణ : కృష్ణాజిల్లా, బాపులపాడు కనుమోలు ఎస్‌ఆర్‌ఓ, కొడురుపాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ప్లాట్ నం.261, ఎల్‌పి.నం.42/2016, ఆర్.ఎస్.నం.217/6 లో శ్రీ.నెల్లి వెంకట పద్మనాభం పేరు మీద ఉన్న వైడ్ సెటిల్‌మెంట్ డీడ్ నం.2668/2017 సైట్ పరిధి 200 చ.గ.లు. లేదా 167.20 చ.మీ.లు. బయట మొత్తం పరిధి ఎ.లు. 0.59 సెంట్లు. తో అన్నీ సౌలభ్య హక్కులు. మరియు క్రింది విధమైన **హద్దులు : తూర్పు :** 40 అ.లు. వెల్పు రోడ్డు 36.0 అ.లు., **దక్షిణం :** ప్లాట్ నం.260 స్థలం 50.0 అ.లు., **పడమర :** ప్లాట్ నం.266 స్థలం 36.0 అ.లు., **ఉత్తరం :** ప్లాట్ నం.262 స్థలం 50.0 అ.లు.

*తదుపరి వడ్డీతో, అదనంగా వడ్డీ సంబంధిత డిమాండ్ నోటీసులో తెలిపిన మరింత ప్రత్యేకంగా వివరించిన రేటు వద్ద, అదనపు వ్యయాలు, ఖర్చులు, చార్జీలు వగైర చెల్లించవలసిన మరియు/లేదా తెలిసినమేర తేదివరకు అనుభవించినవి. ముందు చెప్పి టిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లించుటకు బాండ్ రాసి ఇచ్చినవారసు(లు) విఫలంచెందినట్లయితే, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద పై సెక్యూర్డ్ అసెట్(లు)/స్థిరాస్తు(లు) ఎదురుగా టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ తదుపరి చర్యలు సిద్ధమవుతుంది మరియు ఖర్చులు మరియు తదుపరి పర్యావసనాలకు బాండ్ రాసి ఇచ్చినవారసు(లు)/చట్టబద్ధవారసు(లు)/చట్టబద్ధప్రతినిధు(లు) వర్తించే నియమాలకు మొత్తం బాధ్యత వహిస్తారు.
బాండ్ రాసి ఇచ్చినవారసు(లు)/చట్టబద్ధవారసు(లు)/చట్టబద్ధప్రతినిధు(లు) టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ వారి ముందస్తు అనుమతి లేకుండా ఏవిధంగాను అమ్ముట, విక్రయించుట లేదా ఇతర ఏ రకంగాను ముందు చెప్పిన సెక్యూర్డ్ అసెట్(లు)/స్థిరాస్తు(లు) బదిలీ చేయడం చట్టం క్రింద నిషేధించబడింది. చట్టం యొక్క నిబంధనలను లేదా దానిపై చేసిన నిబంధనలను ఉల్లంఘించే లేదా ప్రోత్సహించే ఏ వ్యక్తి అయినా చట్టం ప్రకారం అందించిన విధంగా జైలు శిక్ష మరియు/లేదా జరిమానా విధించబడతాయి.

ప్రదేశం : ముంబై, తేది : 12.11.2024 సం/- అధీకృత అధికారి, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, కొరకు

చేనేతకు మొండిచెయ్యి

- ఎపి చేనేత కార్మిక సంఘం విమర్శ

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

బడ్జెట్లో చేనేతకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఎపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె శివ దుర్గారావు, పి బాలకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే చేనేతను ఉద్ధరిస్తామని 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తామనిటిడిపి కూటమి ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రూ. 2,94,427 కోట్ల బడ్జెట్లో చేనేత పేరే లేకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగానికి రూ.11,855 కోట్లు కేటాయించిందని, వ్యవసాయం తర్వాత ప్రధాన వృత్తి చేనేత అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఐదవ వంతైనా కేటాయించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఈ నెల 10వ తేదీన మంత్రి నారా లోకేష్ పద్మశాలి భవనం శంకుస్థాపన చేస్తూ చేనేత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారని, బడ్జెట్లో కనీసం చేనేత పేరైనా ఎత్తకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బడ్జెట్లో చేనేతకు రూ.2000 కోట్లు కేటాయించాలని, 200 యూనిట్లకు ఉచిత కరెంటు జిఒ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి- వెల్దుర్తి (కర్నూలు)

మనోహర్ (ఫైల్)

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కథనం మేరకు.. సర్పరాజపురం గ్రామానికి చెందిన రైతు గుడిసె మనోహర్ (39) తన రెండెకరాల సొంత పొలంతో పాటు ఐదెకరాలు కౌలుకు తీసుకున్నారు. అందులో ఉల్లి, పత్తి పంటలు సాగు చేశారు. గడిచిన ఐదు సంవత్సరాల నుంచి పంట దకక్కపోవడంతో సుమారు రూ. పది లక్షల వరకు అప్పుల పాలయ్యారు. వడ్డీల భారం, అప్పులు తీరే దారిలేక ఆదివారం రాత్రి పురుగుల మందు తాగారు. కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

రామ్‌గోపాల్‌వర్మపై కేసు నమోదు

ప్రజాశక్తి-మద్దిపాడు (ప్రకాశం జిల్లా)

ప్రముఖ సినీ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మపై మద్దిపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎన్నికలకు ముందు 'వ్యూహం' సినిమా ప్రమోషన్ సమయంలో సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బ్రాహ్మణి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడారని, ఫొటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ముత్తనపల్లి రామలింగం ఆదివారం ఫిర్యాదు చేశారు. ఎన్నికల సమయంలో ఫిర్యాదు చేస్తే బాగోదని, అందుకే ఇప్పుడు చేశానని తెలిపారు. ఎవరైతే సోషల్ మీడియా వేదికగా ఇతరుల హక్కుకు భంగం కలిగేలా అనుచిత వ్యాఖ్యలు చేస్తే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. రామలింగం ఫిర్యాదు మేరకు రామగోపాల్ వర్మపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివరామయ్య తెలిపారు.

టిటిడి ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా సత్యనారాయణ ప్రమాణం

ప్రజాశక్తి - తిరుమల

టిటిడి ధర్మకర్తల మండలి ఎక్స్ అఫీషియో సభ్యునిగా రాష్ట్ర దేవాదాయ శాఖ సెక్రటరీ (ఎఫ్ఎసి), కమిషనర్ ఎస్.సత్యనారాయణ సోమవారం తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. టిటిడి అడిషనల్ ఇఒ సి.హెచ్.వెంకయ్య చౌదరి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. సత్యనారాయణకు శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అడిషనల్ ఇఒ అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ పాల్గొన్నారు.

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
రికవరీ ఆఫీసర్ కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro2.drtvpatnam@gmail.com. ఫోన్: 0891-2957045
ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు
(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)
RP/186/2020 in OA/950/2017

(1) కెనరా బ్యాంక్, మెయిన్ బ్రాంచ్, హిందూ కాలేజీ కాంపౌండ్, గుంటూరు జిల్లా (ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ ద్వారా) వర్సెస్ మెసర్స్ **బాలాజీ కాటన్ ట్రేడర్స్ & ఇతరులు** మధ్యనున్న ఒ.ఎ. నెం.950/2017 నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19, సబ్-సెక్షన్ (22) పరిధిలోని **గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం** వారిచే రికవరీ సర్టిఫికెట్ **18.07.2022 తేదిన** జారీచేయబడినది & దానిని అమలు పరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపబడినది.
(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన **రూ.2,67,15,700/- (అక్షరాల రెండు కోట్ల అరవై ఏడు లక్షల పదిహేను వేల ఏడు వందల రూపాయలు)** + తో వడ్డీ, ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు **ఆర్.పి. నెం.186/2020** నందలి తీర్మానములు అమలు పరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.
(CD-1) M/s **బాలాజీ కాటన్ ట్రేడర్స్, ప్రొప్రయిటర్: శ్రీ వణికూరి శ్రీనివాస రెడ్డి, తండ్రి: సాంబిరెడ్డి,** డి. నెం. 4-22-51/3/A, 2వ లేను, గౌతమ్‌నగర్, కొరిటిపాడు, గుంటూరు జిల్లా -522616.
(CD-2) **శ్రీ వణికూరి శ్రీనివాస రెడ్డి, తండ్రి: సాంబిరెడ్డి,** డి.నెం.149, ఫ్లాట్ నెం.301, 2వ అంతస్తు, రాఘవ టవర్స్, 3వ లేను, పాండురంగానగర్, కొరిటిపాడు, గుంటూరు కార్పొరేషన్, గుంటూరు జిల్లా.
(CD-3) **శ్రీమతి. వణికూరి శ్రీలక్ష్మి, భర్త: శ్రీనివాస రెడ్డి,** డి.నెం.149, ఫ్లాట్ నెం.301, 2వ అంతస్తు, రాఘవ టవర్స్, 3వ లేను, పాండురంగానగర్, కొరిటిపాడు, గుంటూరు కార్పొరేషన్, గుంటూరు జిల్లా.
(3) తేది **11.01.2014** నాటికి బకాయి **రూ. 7,40,55,983.24/-** (తేది 11.01.2014 వరకు వడ్డీ లెక్కించబడినది) + భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు వగైరాలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించడమైనది.
(4) సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేది, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మొ॥నవి ప్రతి ఐటమ్ / షెడ్యూలు దిగువ సూచించడమైనది.

బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 18.12.2024, సా॥ 4 గం.ల వరకు **వేలం తేది: 20.12.2024**

షెడ్యూలు	ఆస్తి యొక్క విస్తీర్ణం	రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల	వేలం సమయం*
షెడ్యూల్-బి లోని ఐటెం నెం.4	526.92 చ॥గ॥ ఖాళీ స్థలం	రూ. 17,09,100/-	రూ. 1,70,910/-	రూ. 25,000/-	ఉ॥11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు

* ఇ-వేలం సమయం - ఆటో ఎక్స్‌టెన్షన్ పద్ధతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.
(5) సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా **ఆన్‌లైన్ ఇ-వేలం** నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు: మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి పేరు: **శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222,** ఇ-మెయిల్: **andhra@c1india.com**
(6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.
(7) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్. / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా **కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ** వారి అకౌంట్ నెం. **209272434, IFSC Code:CNRB0006682** వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారమ్‌లు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్స్‌ను, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ఫ్లాట్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్ మరియు ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిష్టర్డు పోస్టు / స్పీడ్ పోస్టు / కొరియర్ ద్వారా **19.12.2024 సాయంత్రం 4 గంటల** లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.
(8) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు **శ్రీ. ఎమ్.ఎస్. చిరంజీవి, సీనియర్ మేనేజర్ (మొబైల్ నెం.8331011695),** ఇ-మెయిల్ ఐడి: **armvij@canarabank.com** వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరీక్షించుకొని తృప్తి చెంది వేలంలో పాల్గొనవలెను. దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.

షెడ్యూలు ఆస్తి వివరములు
షెడ్యూల్-బి: ఐటెం నెం.4: చిలకలూరిపేట, పురుషోత్తమపట్నం గ్రామం, డి.నెం.18/1 మరియు 18/4, బ్లాక్ నెం.10, డి.నెం: 10-1 నందు **526.92 చ॥గ॥ లేదా 440.50 చ॥మీ॥ రెసిడెన్షియల్ ఖాళీ స్థలం** దిగువ తెలిపిన హద్దులలో 2 ఐటెంలుగా ఉన్నవి: ఎ) **ప్లాట్ నెం.5 లోని 243.06 చ॥గ॥కు హద్దులు:** తూర్పు: 18 అ॥ వెడల్పు రోడ్డు - 42 అ॥ 9 అంగుళాలు, దక్షిణం: తొనికొండ బాబు యొక్క ఆస్తి - 51 అ॥, పడమర: బిట్ర మంగపతి యొక్క భూమి - 42 అ॥ 9 అంగుళాలు, ఉత్తరం: ప్లాట్ నెం.4 - 51 అ॥. బి) **ప్లాట్ నెం.7 లోని 283.86 చ॥గ॥కు హద్దులు:** తూర్పు: రోడ్డు - 51 అ॥ 6 అంగుళాలు, దక్షిణం: ప్లాట్ నెం.6 - 50 అ॥, పడమర: 18 అ॥ వెడల్పు రోడ్డు - 51 అ॥, ఉత్తరం: ప్లాట్ నెం.8 - 49 అ॥ 6 అంగుళాలు. **Location Coordinates: 16.099913, 80.180007.**
(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.24-10-2024 న జారీచేయడమైనది)
సం/- బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India A Government of India Undertaking
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, 2వ అంతస్తు, ఇంపీరియల్ టవర్స్, మాగుంట లేఅవుట్, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు-524003
ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు
ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారులనుండి స్వాధీనం తీసుకొనబడినవి, వాటిని సెక్యూర్డు క్రెడిటర్ **"ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే"** పద్ధతిలో వెబ్‌సైట్ **https://ebkray.in** ద్వారా చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు **తేది.29.11.2024న** ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర దిగువ తెలుపబడినవి.

దర్గామిట్ట బ్రాంచ్-2

1) **ఋణగ్రహీత/తనఖాదారు: 1.మెస్సర్స్ శ్రీ శివ సాయి ఏజెన్సీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొ: శ్రీ దండమూడి హేమంత్ కుమార్, రిజిష్టర్డ్ చిరునామా:** నెం.17/8, రాయాజీ వీధి, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు-524001. **యూనిట్ చిరునామా:** నెం.జి-12, ఎస్‌వివిఎస్ కాంప్లెక్స్, వహబ్‌పేట, ఆచారి వీధి, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు-524003. **2.శ్రీ దండమూడి హేమంత్ కుమార్, తండ్రి: దండమూడి చంద్రశేఖర్ రావు,** ఫ్లాట్ 2బి, డి.నెం.24-2-1860, దేగ ఎన్‌క్లేవ్, 3వ క్రాస్ రోడ్డు, మాగుంట లేఅవుట్, దర్గామిట్ట, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు-524003. **హామీదారులు: 1.శ్రీమతి దండమూడి రాజశ్రీ, భర్త: దండమూడి హేమంత్ కుమార్,** ఫ్లాట్ 2బి, డి.నెం.24-2-1860, దేగ ఎన్‌క్లేవ్, 3వ క్రాస్ రోడ్డు, మాగుంట లేఅవుట్, దర్గామిట్ట, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు-524003. **2.శ్రీ దేవినేని కోటేశ్వరరావు, తండ్రి: పురుషోత్తం,** డి.నెం.23/1505, అభిరామ్ హోటల్ దగ్గర, వహబ్‌పేట, కృష్ణ చైతన్య కాలేజీ రోడ్డు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు-524003. **3.శ్రీ కావూరు సుబ్బారావు, తండ్రి: రంగారావు,** డి.నెం.23/1505, 1వ ఫ్లోర్, హోటల్ అభారామ్ వెనుకవైపు, వహబ్‌పేట, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు-524003
బకాయి మొత్తం: తేది.**31.10.2024** నాటికి **రూ.2,47,35,689.65 (అక్షరాల రెండు కోట్ల నలభై ఏడు లక్షల ముప్పై ఐదు వేల ఆరు వందల ఎనభై తొమ్మిది రూపాయల అరవై ఐదు పైసలు మాత్రమే)** + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా
స్థిరాస్తి యొక్క సంక్షిప్త వివరములు: ఆస్తి-1: కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, ఎంపీడీవో ఆఫీస్ వెనుకవైపు, వెటర్నరీ హాస్పిటల్ మరియు బరూక్ మందిర్ దగ్గర, గన్నవరం గ్రామం మరియు పంచాయితీ, శ్రీనగర్ కాలనీ, వార్డు నెం.2, డి.నెం.2-118, 2-199 వద్ద గల 614 చ॥గ॥ల భూ విస్తీర్ణంలో గల ఆర్‌సిసి రెసిడెన్షియల్ బిల్డింగ్ మరియు భూమి అందు యావదాస్తి శ్రీ దండమూడి హేమంత్ కుమార్, తండ్రి: చంద్రశేఖర్ రావు గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** జాస్తి కనకదుర్గా దేవి గారికి చెందిన సొంత గోడ, **దక్షిణం:** మండల ప్రజా పరిషత్‌కు చెందిన భూమి, **పడమర:** పంచాయితీ రోడ్, **ఉత్తరం:** బివిఎన్‌కె ఆచార్యులు గారికి చెందిన స్థలం
రిజర్వు ధర రూ.1,71,00,000/- (అక్షరాల ఒక కోటి డెబ్బై ఒక్క లక్షల రూపాయలు మాత్రమే) ధరావత్తు రూ.17,10,000/-(అక్షరాల పదిహేడు లక్షల పది వేల రూపాయలు మాత్రమే)
వేలమునకు సంబంధించిన మరిన్ని వివరముల కొరకు **sarfaesi@unionbankofindia.com** లేదా **శ్రీ ఎస్.హేమంత్ కుమార్, చీఫ్ మేనేజర్ & బ్రాంచ్ హెడ్, దర్గామిట్ట బ్రాంచ్-2,** సంప్రదించవలసిన నెం.**6301097224** సంప్రదించవచ్చును. ఇ-మెయిల్ : **ubin0801364@unionbankofindia.bank.**

వేలం తేది మరియు సమయం: 29-11-2024, మధ్యాహ్నం 12.00 గ॥ల నుండి సాయంత్రం 5.00 గం॥ వరకు
(ప్రతీ 10 నిమిషాలకు అపరిమిత పొడిగింపుతో)
ధరావత్తు సమర్పించుటకు చివరి తేది & సమయం: వేలం వేయడానికి ముందు వేలం సమయం ముగిసేలోపు ఈఎండి డిపాజిట్ చేయబడుతుంది మరియు ఆస్తి ఐడితో లింక్ చేయబడుతుంది / మ్యాప్ చేయబడుతుంది. ఏదైనా సాంకేతిక లోపాన్ని నివారించడానికి ముందుగానే ప్రాపర్టీ ఐడితో ఈఎండి మొత్తాన్ని డిపాజిట్ చేయడం మరియు లింక్ చేయడం / మ్యాప్ చేయడం మంచిది

1. నమోదు సంబంధిత సందేహముల కొరకు ఇ-మెయిల్ : **support.ebkray@psballiance.com** చేయండి.
2. ధరావత్తు చెల్లింపు / వాపసు సందేహముల కొరకు ఇ-మెయిల్ : **support.ebkray@psballiance.com** చేయండి.
3. నమోదు మరియు లాగిన్ ఆగుటకు మరియు బిడ్డింగ్ నిబంధనలు కొరకు **https://ebkray.in** నందలి **"బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ అండ్ రిజిస్ట్రేషన్"** ను క్లిక్ చేయండి.
4. ఉద్దేశించిన బిడ్డర్లు "అమ్మకం ప్రకటన కాపీలు ఇ-వేలం నియమ నిబంధనలు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు సహాయకారి పత్రములు, e-Bkray - IBAPI వారి పోర్టల్ నుండి ఉచితముగా డౌన్‌లోడ్ చేసికొనవచ్చును (**https://ebkray.in**)
5. మీ మొబైల్ నెంబరు మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి మా ఇ-వేలం పోర్టల్ **https://ebkray.in** నందు నమోదు చేసుకొనవలెను.
6. సంబంధిత కెవైసి (KYC) పత్రములు అప్‌లోడ్ చేయండి.
7. చలాను పొందండి మరియు బిడ్డరు యొక్క గ్లోబల్ ఇఎమ్‌డి వాలెట్‌కు ధరావత్తు మొత్తము బదిలీ చేయండి.
8. బిడ్‌లు వేలం తేది మరియు సమయం నందు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే సమర్పించవలెను.
9. ఒకవేళ విజేత అయిన బిడ్డరు మిగులు బిడ్ మొత్తము ఈ దిగువ తెలిపిన తేది మరియు సమయముల నందు నియమముల ప్రకారం చెల్లించవలెను.
10. ఒక వేళ మీ బిడ్ అంగీకారము పొందలేకపోయిన ఎడల MSTC యొక్క వెబ్‌సైట్ నందు మీ వాపసు అభ్యర్ధన చేయండి మరియు MSTC ద్వారా మీకు నేరుగా వాపసు చేయబడును.
11. ఇ-వేలం పూర్తి నియములు మరియు అమ్మకం నిబంధనలకు మీ బిడ్స్ సమర్పించుటకు ముందుగా మరియు ఇ-వేలం అమ్మకం విధానములో పాల్గొనుటకు బిడ్డర్లు మా వెబ్‌సైట్ **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** and **www.unionbankofindia.co.in** దర్శించవలసినదిగా సలహా ఇవ్వబడమైనది.
12. ఉద్దేశించిన బిడ్డరు వారి కోరిన ఎడల అధీకృత అధికారి యొక్క ముందస్తు అనుమతులు పొంది ఇ-వేలం తేది ముందుగా అమ్మకం జరుపబడు స్థిర / చర సెక్యూర్డు ఆస్తులను తనిఖీ చేసికొనవచ్చును. బిడ్డర్లు తమ బిడ్లు సమర్పించుటకు ముందుగానే ఈ సెక్యూర్డు ఆస్తులను తనిఖీ చేసుకొని ఆస్తుల వివరములు మరియు నాణ్యతపై తమంతట తామే సంతృప్తి చెందవలసిన పూర్తి బాధ్యతలను కలిగి ఉండవలెను.

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.
స్థలం: నెల్లూరు, తేది: 04.11.2024 సం/-చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, నెల్లూరు

homefirst We'll take you home
Home First Finance Company India Limited
CIN: L65990MH2010PLC240703
Website: homefirstindia.com Phone No.: 18003008425
Email ID: loanfirst@homefirstindia.com

అనుబంధం-IV-A (రూల్ 8(6) నియమాలను చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలకు ప్రకటన ఇవ్వడమేమనగా, కాలం నెం.(3) ప్రకారం దిగువ నిర్దిష్ట ఆస్తులను కాలం నెం. (2) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు పెట్టబడినది/చార్జ్ చేయబడినది, ఇందు దిగువ వివరించిన దాని బకాయి ప్లస్ వడ్డీ రియలైజేషన్ కొరకు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకోబడినది మరియు ఆ విధంగా బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలంచెందినట్లైతే, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు ఆస్తుల అమ్మకం ద్వారా బకాయిలను రాబట్టుటలకు ప్రతిపాదిస్తున్నారు మరియు దిగువ వివరించినట్లు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది మరియు అది అక్కడ అలాగే"** ప్రాతిపదికన విక్రయించబడును. **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**కు బకాయి కాలం (1) ప్రకాం రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత నుండి బకాయిల మొత్తాల రికవరీకొరకు **"ఆన్ లైన్"** ద్వారా వేలం నిర్వహించబడును.

క్ర. సం.	రుణగ్రహీతలు మరియు సహ-రుణ గ్రహీతలపేరు	ఆస్తి చిరునామా	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు మొత్తం	స్వాధీనతా తేది	రిజర్వు ధర	ధరావత్తు మొత్తం	వేలం యొక్క తేది & సమయం	ధరావత్తు & పత్రాలు దాఖలు చేయుటకు చివరి తేది & సమయం	అధీకృత అధికారి నెంబరు
1.	శేషెట్టి దుర్గారావు, శేషెట్టి జ్యోతి	ఫ్లాట్ నెం.204, మొదటి అంతస్తు, ఏ.ఎస్.ఆర్.ప్లాజా, ఆర్.ఎస్.నెం.18/1, 19/2బి, 19/2సి, ప్లాట్ నెం:105, 105ఎ, 105బి, పాయకాపురం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, కృష్ణా జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520015. సరిహద్దులు : ఉత్తరం : ఇతరుల సైట్, దక్షిణం: 60" అ.ల వైడ్ రోడ్, తూర్పు: 33" అ.ల వెడల్పు రోడ్డు, పడమర: ఇతరుల సైట్.	3-Sep-24	1,806,902	9-Nov-24	1,520,000	1,52,000	13-12-2024 (11am-2pm)	11-12-2024 (upto 5pm)	9346543553

నియమ & నిబంధనలు :

ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్	వివరాలు, ఇతర నియమనిబంధనల కొరకు ఇ-వేలం వెబ్‌సైట్	ధరావత్తు/ఇతర మొత్తాలను డిపాజిట్ చేయుటకు ఖాతా నెం:	బ్రాంచ్ ఐఎఫ్‌ఎస్‌సి కోడ్	లబ్దిదారు పేరు
కంపెనీ పేరు : ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్) హెల్ప్‌లైన్ నెం. : 079-35022160/ 149/ 182 సంప్రదించు వ్యక్తి : రామ్ శర్మ-8000023297	http://www.homefirstindia.com https://homefirst.auctiontiger.net	912020036268117 హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్-యాక్సిస్ బ్యాంక్‌లిమిటెడ్, ఎంఐడిసి, అంధేరి ఈస్ట్	UTIB0000395	అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

బిడ్ పెంపుదల మొత్తం - రూ. 10,000/-. వెబ్‌పోర్టల్: (https://homefirst.auctiontiger.net) వద్ద సమకూర్చిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా క్రింది సంతకందారుచే విక్రయించబడుతుంది. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ నియమాలు & నిబంధనలు కలిగియున్న ఇ-వేలం టెండరు పత్రం పోర్టల్ సైటు వద్ద అందుబాటులో వుంటుంది. అధీకృత అధికారి తెలిసినంతవరకు ఆస్తులపై రుణభారాలు ఏవీ లేవు. అయితే, ఆసక్తిగల బిడ్డరుదారులు రుణబారాలకు సంబంధించి వారి స్వతంత్ర విచారణ జరుపుకోవలెను. వేలంకు వుంచబడు ఆస్తి యొక్క టైటిల్ మరియు వారి బిడ్ దాఖలుకు ముందు ఆస్తికి సంబంధించిన క్లెయింలు/హక్కులు/బకాయిలును సరిచూసుకోవలెను. ఇ-వేలం ప్రకటన హోమ్ ఫస్ట్ యొక్క ఏదేని భరోసా ఏదేని బాధ్యతను తీసుకోదు. హోమ్ ఫస్ట్‌కు తెలిసిన లేదా తెలియని ప్రస్తుత మరియు తదుపరి రుణబారాలు అన్నింటితో విక్రయించబడుతుంది. అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదేని థర్డ్ పార్టీ క్లెయింలు/ హక్కులు/ బకాయిలకు బాధ్యత వహించరు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సిఫారసుచేసిన నియమ& నిబంధనల ప్రాతిపదికన విక్రయించబడుతుంది. ఏదేని వ్యత్యాసం విషయంలో ఇంగ్లీష్ వర్షన్ నోటీసును పరిగణలోకి తీసుకోబడును.
SARFAESI, 2002 క్రింద చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకపు ప్రకటన.
రుణగ్రహీత/హామీదారులు ఇ-వేలం తేదికి ముందు తాజా వడ్డీ మరియు అన్సిలరీ వ్యయాలతోపాటు డిమాండ్ నోటీసులో పేర్కొన్నట్లుగా చెల్లించవలసిందిగా గమనించగలరు, విఫలం చెందినచో, వడ్డీ మరియు ఖర్చులతో వసూలుచేయుట కొరకు ఆస్తి వేలం వేయబడుతుంది / విక్రయించబడుతుంది.
తేది : 12-11-2024, ప్రదేశం : ఆంధ్ర ప్రదేశ్ సం/- అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

కులాల నామినేషన్

ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి కూటమి ప్రభుత్వం కొలువుదీరి ఐదు నెలలవుతుండగా రెండవ విడతగా భారీగా నామినేటెడ్ పదవుల పంపిణీని చేపట్టింది. ఇద్దరు ప్రభుత్వ సలహాదారులు సహా మొత్తం 59 పోస్టులకు శనివారం నియామకాలు జరిపింది. ఇప్పటికే తొలి విడతలో 20 మందికి వివిధ పోస్టులు కట్టబెట్టింది. ప్రభుత్వంలోకొచ్చిన పాలక పార్టీ తొలుత చేసేది నామినేటెడ్ పదవుల భర్తీయే. సహజంగానే అధికార పార్టీలో ఆశావహులు భారీగా ఉంటారు. టిడిపి-జనసేన-బిజెపి.. మూడు పార్టీల కూటమి సర్కారు కనుక, పదవుల పంపిణీకి ఒక ఫార్ములా అనుకున్నందున, మూడు పార్టీల నుంచీ పదవులను ఆశించే వారి సంఖ్య భారీగానే ఉంటుంది. సమర్థత, త్యాగాలు, కూటమి అధికారంలోకొచ్చేందుకు చేసిన కృషిని పరిగనణనలోకి తీసుకొని విస్తృత కసరత్తు అనంతరం పదవులకు ఎంపిక చేశామన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. పదవులు పొందిన వారి జాబితాలను ఆసాంతం పరిశీలిస్తే సి.ఎం. వల్లించిన అంశాలేవీ ఎంపికకు పరిశీలనలోకి తీసుకున్నట్లు అనిపించదు. కేవలం కులాలు, ఉప కులాలను మాత్రమే బేరీజు వేసినట్లు అర్థమవుతుంది. నామినేటెడ్ పదవుల జాతరకు గతంలో వైసిపి అనుసరించిన విధానాన్నే టిడిపి అనుసరించిందని స్పష్టమవుతోంది.

కూటమి ప్రభుత్వం రెండవ తడవ ప్రకటించిన నామినేటెడ్ పదవుల చిట్టాలో ప్రముఖంగా ప్రస్తావించిన పేరు ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావుది. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించే అంశంపై ప్రభుత్వానికి సలహాదారుగా ఆయన్ని నియమించారు. కేబినెట్ మంత్రి హోదా కల్పించారు. ఆధ్యాత్మిక ప్రవచనాలు చెప్పే వ్యక్తి విద్యార్థులకు నైతిక విలువలు బోధించడమేంటో అర్థం కాదు. ఇలాంటి పదవులకు విద్యావేత్తలనో, రాష్ట్రపతి నుంచి అవార్డులు పొందిన ఉత్తమ ఉపాధ్యాయులనో, విద్యారంగంలోని నిపుణులనో నియమించడం కద్దు. విద్యార్థులకు కావాల్సింది శాస్త్రీయ దృక్పథం తప్ప పుక్కిటి పురాణాలు కాదు. చాగంటి బోధించేది సనాతన ధర్మమేమో? కేంద్ర ప్రభుత్వం దేశంపై రుద్దిన జాతీయ విద్యా విధానం యావత్తూ కార్పొరేటీకరణ-కాషాయీకరణల మయం. ఆ విధానాన్ని గతంలో వైసిపి, నేడు టిడిపి కూటమి ప్రభుత్వం మక్కికి మక్కి అమలు చేస్తున్నాయి. విద్యార్థుల మెదళ్లను విద్వేషాలతో మోడీ ప్రభుత్వం, ఆర్‌ఎస్‌ఎస్ పరివారం నింపుతుండగా, అందుకు కొనసాగింపు అన్నట్లు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చాగంటిని సలహాదారుగా వేసినట్లు భావించాలి. ఆయన నియామకం వెనుక బిజెపి ఒత్తిడి ఉండే ఉంటుంది. గతంలో టిడిపి హయాంలో ఖర్చు లేని ప్రకృతి వ్యవసాయం అంటూ సుభాష్ పాలేకర్‌ను ప్రభుత్వ సలహాదారుగా వేశారు. ఆయన యూనివర్శిటీలు దండగ, సైన్స్, శాస్త్రవేత్తలు, పరిశోధనలు శుద్ధ దండగన్నారు. ఆవు విసర్జితాలతో సేద్యం చేయమన్నారు. చాగంటి వారిదీ అదే బడి.

ఎవరు ప్రభుత్వంలో ఉన్నా నామినేట్ పోస్టులు అధికార పార్టీ నేతలు, కార్యకర్తలకు పునరావాస కేంద్రాలని పూర్వ అనుభవాలు గుర్తు చేస్తాయి. ఎంఎల్‌ఎ, ఎంపి టిక్కెట్లు రాని వారిని బుజ్జగించేందుకు నామినేటెడ్ పదవులను వాడుకుంటున్నారు. చంద్రబాబు చెప్పిందదే. సరైన వ్యక్తికి సరైన చోట టిక్కెట్ అనే విధానాన్ని ఎన్నికల్లో పాటించాం, అక్కడ పదవులు దక్కని వారికి నామినేటెడ్ పోస్టులిచ్చి సంతృప్తి పరుస్తున్నామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరింత మందికి పదవులిస్తామని ఆశ పెట్టారు. కాగా కొన్ని కార్పొరేషన్లను చూస్తుంటే బాధేస్తుంది. ఆఫీస్, కనీసం కూర్చోడానికి కుర్చీ, అటెండర్ సైతం లేనివి ఉన్నాయి. రూపాయి లేకుండా ఆయా సంస్థలు ఏం చేయగలుగుతాయి? ఆయా తరగతులకు ఏం ఆర్థిక లబ్ధి చేకూరుస్తాయి? నిధుల్లేకుండా సామాజిక న్యాయం సాధ్యమేనా? కేవలం కొంత మందికి పదవులిచ్చి చేతులు దులుపుకుంటే ఆయా తరగతుల జనం మొత్తానికీ న్యాయం జరుగుతుందా? తరగతుల వారీగా ఎన్ని కార్పొరేషన్లు ఏర్పరిచినా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోతే ఆయా తరగతుల జనం పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుంటుంది. కూటమి తొలి బడ్జెట్‌లో కార్పొరేషన్లకు నిధులేమీ లేవు. వైసిపి చెప్పులనే కూటమి సర్కారు వేసుకుందని తెలుస్తూనే ఉంది.

సాధారణ ప్రజానీకానికి
మతమంటే ఏమిటో తెలియదు.
వాళ్ళకు దేవుడొక్కడే.
జీవితావసరాలే
ఆ దేవుడు.
- ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్

బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం

ప్రభాత్ పట్నాయక్

రష్యా దేశపు పట్టణం కజన్‌లో బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సమావేశం అక్టోబర్ 22 నుండి 24 వరకు జరిగింది. ఈ చారిత్రాత్మక సమావేశం "భాగస్వామ్య దేశాలు" అనే ఒక కొత్త ప్రాతిపదికన 13 దేశాలను కలుపుకోడానికి ఆమోదం తెలిపింది. ఆ దేశాలు బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా)లో పూర్తి స్థాయి సభ్యత్వం పొందే క్రమంలో ఇది తొలి మెట్టు అవుతుంది. ఆ 13 దేశాలలో బొలీవియా, క్యూబా ఉన్నాయి. సామ్రాజ్యవాదుల పెత్తనం నుండి తమ తమ దేశాల స్వాతంత్ర్యాన్ని కాపాడుకోడానికి ప్రయత్నిస్తున్న దేశాలపై అమెరికా నాయకత్వంలో సామ్రాజ్యవాద దేశాలు ఏకపక్షంగా అమలు చేస్తున్న ఆంక్షలను ఈ సమావేశం వ్యతిరేకించింది. ఐఎంఎఫ్ కు, అంతర్జాతీయ ద్రవ్య వ్యవస్థకు సంస్కరణలు ప్రతిపాదించింది. డాలర్ ఆధిపత్యాన్ని అధిగమించవలసిన ఆవశ్యకతను, అధిగమించడానికి చేపట్టవలసిన చర్యలను కజన్ ప్రకటన క్లుప్తంగా తెలిపింది. ఇందుకు సంబంధించిన వివరాలు రష్యన్ ప్రభుత్వ సంస్థలు తమ తమ పత్రాలలో వివరంగా ప్రస్తావించాయి.

ఇవన్నీ మనం ఆహ్వానించవలసిన ముఖ్యమైన పరిణామాలు. ఐతే, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యు.టి.వో), ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ వంటి సంస్థల పట్ల బ్రిక్స్ అవలంబించిన వైఖరిలో ఉన్న మౌలికమైన పరిమితులను మనం ఎంతమాత్రమూ విస్మరించకూడదు. ఈ సంస్థలలో మరింత ఎక్కువ భాగస్వామ్యం ఇతర దేశాలకు కల్పించాలనే వైఖరిని బ్రిక్స్ తీసుకుంది. కాని అంతమాత్రం చేతనే మూడవ ప్రపంచ దేశాల సమస్యలు తీరిపోవు. బ్రిక్స్ అనేది భిన్న స్వభావం కల దేశాల కూటమి. దానికి అనేక పరిమితులు ఉన్నాయి. అందుచేత అది ఏదో విప్లవాత్మకమైన ఎజెండాను చేపట్టగలదని మనం ఆశించజాలం. ఎటువంటి ఎజెండాను చేపడితే అది విప్లవాత్మకమైన మార్పులకు దారి తీయగలదు అన్న అంశాన్ని నేనిక్కడ ప్రస్తావించదలిచాను.

ప్రపంచ వాణిజ్య సంస్థ, ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ వంటి సంస్థలన్నీ ప్రస్తుతం సామ్రాజ్యవాద దేశాల పెత్తనంలో కొనసాగుతున్నందువల్లనే వాటి ప్రకటిత లక్ష్యాలు నెరవేరడం లేదని, వాటిలో ఇతర దేశాలకు కూడా తగిన ప్రాతినిధ్యం కల్పిస్తే పరిస్థితిని చక్కదిద్దవచ్చునని భావించి బ్రిక్స్ దేశాలు కజన్‌లో ప్రకటన రూపొందించాయి. ఐతే, ఈ అంతర్జాతీయ సంస్థలు అనుసరించే విధానాల్లో ఉన్న లోపాలను ఇతర దేశాల భాగస్వామ్యంతో చక్కదిద్దవచ్చునని భావించడం సరైనది కాదు. ఈ సంస్థల సారాంశమే తప్పుడు లక్ష్యాలతో కూడినటువంటిది, అందుచేత వాటిని ఎవరు నిర్వహించినా ఆ నిర్వహణ లోపభూయిష్టంగానే ఉంటుంది. గుత్త పెట్టుబడిదారీ విధానం వలన, కార్టెల్స్ వలన కార్మికులు ప్రస్తుత వ్యవస్థలో దోపిడీకి గురౌతున్నారని, వాటి వరకూ నిషేధించి, తతిమ్మా స్వేచ్ఛా మార్కెట్ విధానాలను అమలు చేస్తే కార్మికులపై సాగే దోపిడీని నిర్మూలించవచ్చునని భావించడం ఎంత పొరపాటో, అంతర్జాతీయ సంస్థల పట్ల బ్రిక్స్ అనుసరిస్తున్న వైఖరిదీ అంతే పొరపాటు.

ప్రపంచ వాణిజ్య సంస్థనే ఉదాహరణగా తీసుకోండి. సంపన్న దేశాలు తమ తమ మార్కెట్లను రక్షణాత్మక చర్యలతో నియంత్రిస్తూ ప్రపంచ వాణిజ్య సంస్థ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని కజన్ ప్రకటన పేర్కొంది. ఈ విధంగా వ్యవహరించడం వలన మూడవ ప్రపంచ దేశాలు వివక్షతకు గురవుతున్నాయని ప్రకటించింది.

డబ్ల్యు.టి.వో లో ఇతర దేశాల ప్రాతినిధ్యం మెరుగుపడితే ఈ వివక్షత లేకుండా చూడవచ్చునని తెలిపింది. ఐతే, డబ్ల్యు.టి.వో ఏర్పడడానికి ప్రాతిపదిక స్వేచ్ఛా వాణిజ్య సూత్రం. ఈ సూత్రమే తప్పు. మార్కెట్‌లో మొత్తంగా చూసినప్పుడు డిమాండ్‌కు ఎన్నడూ కొరత ఉండదు అన్న 'సే' సూత్రం మీద స్వేచ్ఛా వాణిజ్య సిద్ధాంతం ఆధారపడింది. డిమాండ్‌కు కొరత ఉండదు గనుక మార్కెట్ల కోసం పోరాటం అనే ప్రశ్నే ఉత్పన్నం కాదని ఈ సిద్ధాంతం భావిస్తుంది. ప్రతీ దేశమూ పూర్తి స్థాయిలో ఉద్యోగాలను కల్పిస్తుందని, పూర్తి స్థాయిలో తన వనరులను వినియోగంలోకి తెస్తుందని భావిస్తుంది. స్వేచ్ఛా వాణిజ్యం అమలు చేయక ముందు గాని, అమలైన తర్వాత కాని ఈ స్థితిలో ఏ మార్పూ ఉండదని అంటుంది. ఆ యా దేశాలు ఏయే సరుకులు ఉత్పత్తి చేయాలన్న అంశం మాత్రమే అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా మారుతుందని స్వేచ్ఛా మార్కెట్ సిద్ధాంతం చెప్తుంది.

ఇది పెట్టుబడిదారీ విధానపు వాస్తవికతతో బొత్తిగా సంబంధం లేని అర్థరహితమైన అవగాహన. ఆర్థికంగా బలహీనమైన మూడవ ప్రపంచ దేశాలను స్వేచ్ఛా వాణిజ్యంలోకి నెట్టడమంటే వాటిని మనుగడ కోసం సాగే తీవ్రమైన పోటీలోకి దించడమే. దాని ఫలితంగా వాటి మధ్య పరస్పర సహకారం అందించుకునే అవకాశం దెబ్బతినిపోతుంది. డబ్ల్యు.టి.వో సిద్ధాంతాన్ని ఆచరణలో పెడితే అది వివిధ దేశాల నడుమ సహకారాన్ని పెంపొందించడం కాకుండా వాటి మధ్య పీకలు తెగ్గోసుకునేంత తీవ్రమైన పోటీ నెలకొంటుంది.

> ఆర్థికంగా బలహీనమైన మూడవ ప్రపంచ దేశాలను స్వేచ్ఛా వాణిజ్యంలోకి నెట్టడమంటే వాటిని మనుగడ కోసం సాగే తీవ్రమైన పోటీలోకి దించడమే. దాని ఫలితంగా వాటి మధ్య పరస్పర సహకారం అందించుకునే అవకాశం దెబ్బతినిపోతుంది. డబ్ల్యు.టి.వో సిద్ధాంతాన్ని ఆచరణలో పెడితే అది వివిధ దేశాల నడుమ సహకారాన్ని పెంపొందించడం కాకుండా వాటి మధ్య పీకలు తెగ్గోసుకునేంత తీవ్రమైన పోటీ నెలకొంటుంది.

ఏ దేశమూ రైతులకు మద్దతు ధరలు అమలు చేయకూడదన్నది డబ్ల్యు.టి.వో నిబంధనలలో ఇంకొకటి. దీనిని భారతదేశం అమలు చేస్తుందా లేక ఉల్లంఘిస్తుందా అన్నది పక్కన పెడితే ఇన్‌పుట్ సబ్సిడీలు అమలు చేయకూడదని, దాని వలన స్వేచ్ఛా మార్కెట్‌లో కొన్ని దేశాలు తక్కినవాటికన్నా ఎక్కువ ప్రయోజనం పొందుతాయని, పండిన పంట విలువ మీద ఆధారపడి కొంతమేరకు సబ్సిడీ ఇవ్వవచ్చునని డబ్ల్యు.టి.వో అంటుంది. స్వేచ్ఛా మార్కెట్ 'సామర్థ్యాన్ని' ఇన్‌పుట్ సబ్సిడీలు దెబ్బ తీస్తాయని అది అర్థం లేని వాదన చేస్తుంది.



> పపంచ వాణిజ్య సంస్థ, ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ వంటి సంస్థలన్నీ ప్రస్తుతం సామ్రాజ్యవాద దేశాల పెత్తనంలో కొనసాగుతున్నందువల్లనే వాటి ప్రకటిత లక్ష్యాలు నెరవేరడం లేదని, వాటిలో ఇతర దేశాలకు కూడా తగిన ప్రాతినిధ్యం కల్పిస్తే పరిస్థితిని చక్కదిద్దవచ్చునని భావించి బ్రిక్స్ దేశాలు కజన్‌లో ప్రకటన రూపొందించాయి. ఐతే, ఈ అంతర్జాతీయ సంస్థలు అనుసరించే విధానాల్లో ఉన్న లోపాలను ఇతర దేశాల భాగస్వామ్యంతో చక్కదిద్దవచ్చునని భావించడం సరైనది కాదు. ఈ సంస్థల సారాంశమే తప్పుడు లక్ష్యాలతో కూడినటువంటిది, అందుచేత వాటిని ఎవరు నిర్వహించినా ఆ నిర్వహణ లోపభూయిష్టంగానే ఉంటుంది.

అంతర్జాతీయ వాణిజ్యం అంతా డాలర్ కరెన్సీలోనే నడుస్తోందని, దానిని మార్చి అంతర్జాతీయ వాణిజ్యం ఆ యా దేశాల జాతీయ కరెన్సీల ద్వారా జరపాలని బ్రిక్స్ దేశాల ప్రకటన పేర్కొంది. డాలర్ పెత్తనాన్ని లేకుండా చేయాలన్న లక్ష్యం మంచిదే. కాని అది మాత్రమే సరిపోదు. దానితోబాటు ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యాన్ని కూడా తొలగించాలి. ఇది జరగాలంటే కనీసం మూడు షరతులు నెరవేర్చాలి. మొదటిది: అంతర్జాతీయ వాణిజ్యంలో లోటు ఖాతాలు ఉన్న దేశాల ఖాతాలను సర్దుబాటు చేయడం బదులు మిగులు ఖాతాలు ఉన్న దేశాల ఖాతాలను సర్దుబాటు చేయాలి. అప్పుడే ఖాతాలలో ప్రస్తుతం ఉన్న అసమానతలు తొలగిపోతాయి. రెండవది: ఈ అసమానతలు తొలగిపోయే వరకూ మిగులు ఖాతాలు ఉన్న దేశాలు లోటు ఖాతాలు ఉన్న దేశాల నుంచి అందవలసిన మొత్తాలను వసూలు చేయకుండా నిలిపివేయాలి. మూడవది: బకాయి ఉన్న రుణాలను చెల్లు వేసే పేరుతో ఒక దేశం ఆస్తులను వేరొక దేశానికి బదలాయించకూడదు.

వాణిజ్య ఖాతాలో మిగులు ఉన్న దేశాల ఖాతాలు సర్దుబాటు చేయడం అంటే ఆ దేశం తన ఎగుమతులను పెంచే బదులు దేశీయ వినియోగాన్ని పెంచాల్సి వుంటుంది. అప్పుడు లోటు ఖాతా ఉన్న దేశాల ఎగుమతులు పెరిగే అవకాశం ఉంటుంది. దేశీయంగా వాటి వినియోగం పెరగకపోయినా ఎగుమతులు పెరిగే అవకాశాలు విస్తరిస్తే ఆ దేశంలో ఉత్పత్తిని పెంచవలసి వస్తుంది. దానివలన ఆ దేశంలో ఉపాధి అవకాశాలు పెరిగి అది దేశీయ డిమాండ్ కూడా పెరగడానికి దోహదపడుతుంది. అటు మిగులు ఖాతా ఉన్న దేశాలలోనూ దేశీయ వినియోగం పెరిగి, ఇటు లోటు ఖాతా ఉన్న దేశంలోనూ డిమాండ్ పెరిగి మొత్తం ప్రపంచ స్థూల డిమాండ్ పెరుగుతుంది. సంపన్న దేశాలలోని కార్మికుల వినియోగం పెరిగినందువలన వాని జీవన ప్రమాణాలు మెరుగౌతాయి. ఇటు వెనుకబడిన దేశాలలో ఉపాధి అవకాశాలు పెరిగి అక్కడ కూడా శ్రామికుల పరిస్థితి మెరుగు పడుతుంది.

అలా కాకుండా, వాణిజ్య లోటు ఉన్న దేశాల ఖాతాలను సర్దుబాటు చేయడం అంటే (ప్రస్తుతం జరుగుతున్నది ఇదే) దేశీయంగా వినియోగాన్ని తగ్గించుకుని ఆ సరుకును ఎగుమతి చేయాలి. దాని వలన దేశీయంగా మాంద్యం నెలకొంటుంది. దాని వలన ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ తగ్గిపోతుంది. దీని ప్రభావం శ్రామికవర్గం మీద ప్రధానంగా పడుతుంది. అందుచేత వాణిజ్య ఖాతాలో మిగులు ఉన్న దేశాలలోనే వాణిజ్యంలో సర్దుబాటు చేయడం మెరుగైన విధానం ఔతుంది. అయితే దీనికి ఆ దేశాలను ఒప్పించడం కష్టం.

వాణిజ్య ఖాతాల్లో మిగులు, లోటులను సర్దుబాటు చేయకుండా డాలర్ ఆధిపత్యాన్ని నిర్మూలించడం అంటే ఆచరణలో అది మరొక దేశపు కరెన్సీ ఆధిపత్యానికే దారితీస్తుంది. బ్రిక్స్ దేశాలు తమలో తాము మాత్రమే వాణిజ్యం నిర్వహించుకుంటాయని అనుకుందాం. అటువంటి వాణిజ్యం నడవాలంటే ఆ యా దేశాల కరెన్సీల మారకపు విలువలను స్థిరంగా ఉండేలా నిర్ణయించాలి (అలా స్థిరమైన మారకపు రేటు లేకపోతే నిరంతరం కొనసాగే స్పెక్యులేషన్ వలన ఆ వాణిజ్యం కొనసాగించడం అసాధ్యం ఔతుంది. అటువంటి వాణిజ్యం అమలులో ఉన్నప్పుడు ఒకానొక దేశం మరొక దేశంతో పోల్చుకున్నప్పుడు లోటు వాణిజ్యంలో ఉందనుకుందాం. ఆ లోటును పూడ్చడానికి తన దేశీయ డిమాండ్‌ను తగ్గించుకోవడం గాని, ఆ రెండో దేశానికి తాను బకాయి పడ్డట్టు రుణ పత్రాన్ని రాసి ఇవ్వడం కాని చేయాల్సి వుంటుంది. అప్పుడు క్రమంగా తన కరెన్సీ వత్తిడికి లోనవుతుంది. దాని వలన స్థిరమైన కరెన్సీ మారకపు రేటును కొనసాగించడం అసాధ్యం ఔతుంది. ఆ దేశపు కరెన్సీ మీద ఖాతాలో మిగులు ఉన్న దేశపు కరెన్సీ పైచేయి సాధిస్తుంది. అంటే బ్రిక్స్ దేశాలు కోరుతున్నట్టు డాలర్ ఆధిపత్యం పోవచ్చు. కాని దాని స్థానంలో మరో దేశపు కరెన్సీ ఆధిపత్యం చెలాయించడం మొదలు పెడుతుంది. అందుచేత ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యం డాలర్ రూపంలో ఉన్నా, మరొక కరెన్సీ రూపంలో ఉన్నా అది వాంఛనీయం కాబోదు.

ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంక్‌ల నిర్వహణలో మరిన్ని ఎక్కువ దేశాలకు ప్రాతినిధ్యం కల్పించాలని బ్రిక్స్ ప్రకటన కోరుతోంది. దాని వలన మూడవ ప్రపంచ దేశాలు ఆర్థిక సహాయం మరింత చౌకగా లభిస్తుందని అది భావిస్తోంది. అంతేగాక ఆ సహాయం పొందే దేశాల మీద విధించే షరతులు మరింత సరళతరం ఔతాయని అది ఆశిస్తోంది. ఇందుకోసం బ్రిక్స్ బ్యాంక్ కూడా తన నిధులను తోడు చేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేసింది. ఇదెంత మంచి ఉద్దేశ్యంతో చేసిన ప్రతిపాదన అయినా, మూడవ ప్రపంచ దేశాల సమస్యను ఇది పరిష్కరించజాలదు. మరింత ఎక్కువ రుణాన్ని మరింత తేలికైన షరతులతో అందించడం అంటే ఆ దేశాల మెడలకు కట్టిన తాళ్ళ పొడవును మరికొంత పెంచడమే ఔతుంది. దాని వలన ఆ దేశాలు మరి కాస్త ఎక్కువ ప్రదేశంలో సంచరించగలుగుతాయే తప్ప వాటి మెడలకు కట్టిన తాళ్ళు తొలగిపోవు. ద్రవ్య పెట్టుబడి ఆవశ్యకతను తొలగిస్తే తప్ప మూడవ ప్రపంచ దేశాలకు విముక్తి లేదు.

ద్రవ్య పెట్టుబడి పాత్ర లేని అంతర్జాతీయ వాణిజ్యం అనే భావన ఊహాజనితంగా కొందరికి అనిపించవచ్చు. కాని సోవియట్ యూనియన్ ఉనికిలో ఉన్న కాలంలో భారతదేశంతో సహా పలు దేశాలు సోవియట్ యూనియన్‌తో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఉభయ దేశాల కరెన్సీల మారకపు రేటును స్థిరంగా ఉండేలా నిర్ధారించడం, ఒక ఏడాదిలో వాణిజ్యంలో ఏర్పడిన మిగులును గాని తగులును గాని తర్వాతి ఏడాదికి వాయిదా వేయడం గాని, పరస్పరం అంగీకరించిన మేరకు సరుకుల, సేవల మార్పిడి ద్వారా సర్దుబాటు చేయడం గాని జరిగేది. ఈ తరహా వాణిజ్యంలో ఒక దేశపు కరెన్సీ ఆధిపత్యం చెలాయించడం అనేది ఉండేది కాదు. వాణిజ్య లోటు ఏర్పడితే ఆ దేశం ఆ లోటును సర్దుబాటు చేయడం కోసం తన దేశంలో పొదుపు చర్యలు చేపట్టడం వంటి పద్ధతుల అవసరం ఏర్పడేది కాదు. సోవియట్ యూనియన్‌లో అమలు అయినది ప్రణాళికాబద్ధ ఆర్థిక వ్యవస్థ గనుక అటువంటి ద్వైపాక్షిక ఒప్పందాలను అది సర్దుబాటు చేయగల సామర్థ్యాన్ని కలిగి వుండేది. సామ్రాజ్యవాదుల ఆధిపత్యం నుండి మూడవ ప్రపంచ దేశాలను కాపాడాలని బ్రిక్స్ దేశాలు భావిస్తున్నట్లైతే అవి సోవియట్ యూనియన్ తరహా సహకార ఒప్పందాలను అమలు చేసే విషయాన్ని పరిశీలించాలి.

ఇప్పుడు డబ్ల్యు.టి.వో, ఐ.ఎం.ఎఫ్, ప్రపంచ బ్యాంక్ వంటి అంతర్జాతీయ సంస్థల ఆధిపత్యాన్ని ఆమోదించడం అంటే, వాటిని ఎంత ప్రజాస్వామీకరించినప్పటికీ, సామ్రాజ్యవాదం తన ప్రయోజనాల కోసమే రూపొందించిందన్న వాస్తవాన్ని విస్మరించడమే ఔతుంది.

(స్వేచ్ఛానుసరణ)

ఈ 'చక్కెర' మహా చేదు!

డా॥ టి. సేవకుమార్

మధుమేహం- డయాబెటిస్. ఈ పదం తెలియని, వినని వారు అరుదు. నేడు కుటుంబంలో ఒకరైనా మధుమేహ బాధితులు ఉంటున్నారు. ముఖ్యంగా మన దేశంలో మధుమేహం చాప కింద నీరులా చాలా వేగంగా వ్యాప్తి చెందుతోంది. ఇప్పటికే భారతదేశం ప్రపంచ మధుమేహ రాజధానిగా పేరు పొందింది. మధుమేహం వ్యాప్తి విషయంలో మన రెండు తెలుగు రాష్ట్రాలే ముందు వరుసలో ఉన్నాయి. ప్రపంచం మొత్తంలో గల మధుమేహ బాధితుల్లో 21 శాతం, మన భారతీయులేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు తెలుపుతున్నాయి. ఆ సంస్థ గణాంకాల ప్రకారం ఇప్పటికే మన దేశంలో 8 కోట్ల మంది మధుమేహంతో బాధ పడుతుంటే, ఆ సంఖ్య 2045 నాటికి 13 నుండి 14 కోట్లకు చేరుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేస్తోంది. గతంలో ఎక్కువగా 50 నుంచి 60 సంవత్సరాల వయసుగల వారిలో గుర్తించిన మధుమేహం, ఇప్పుడు యుక్తవయస్సులోనే 30 నుంచి 40 సంవత్సరాల్లోనే గుర్తించడం జరుగుతున్నది. ఇది భారతీయులను ఆందోళన కలిగించే విషయమే. ఇంకా చిన్న వయస్కులలో కూడా అంటే పిల్లలలో టైప్-2 మధుమేహం కనిపించడం మరింత ఆందోళన కలిగిస్తుంది. మన దేశంలోని స్కూలు పిల్లల్లో మధుమేహం బారిన పడ్డారని చెప్పలేకపోయినా, 60 శాతం పిల్లల్లో అసాధారణ బ్లడ్ షుగర్స్ ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఇంకా మన దేశంలో గుర్తించని మధుమేహ బాధితులు ఎంతోమంది ఉన్నారని ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. ఏదో ఒక ఆరోగ్య సమస్య సందర్భంలో యాదృచ్ఛికంగా బ్లడ్‌షుగర్ పరీక్ష చేసినప్పుడే చాలామందిలో మధుమేహం బయట పడుతున్నది. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో మధుమేహ బాధితుల సంఖ్యలో హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ, ఇది మాత్రం గ్లోబల్ సమస్య.

మన దేశంలోనే ఎందుకు ఎక్కువ?

జనాభాపరంగా మన దేశం ప్రపంచంలో ప్రథమ స్థానంలో ఉంది. చైనాని వెనక్కి నెట్టేసి ముందుకు వచ్చేసింది. జనాభాలో ముందున్నంత మాత్రాన, మధుమేహంలో ముందు ఉండాల్సిన అవసరం లేదు. మన ప్రభుత్వాల, ప్రజల స్వయంకృతాపరాధమే చాలావరకు మధుమేహం వ్యాప్తికి కారణమని చెప్పక తప్పదు. అధిక శాతం ప్రజల్లో శారీరక శ్రమ తగ్గిపోయింది. నిశ్చల శ్రమ తత్వం పెరిగిపోయింది. చాలామందిలో మానసిక ఒత్తిడి తప్ప, శారీరక కదలికలు లేవు. వీటికి తోడు పర్యావరణ మార్పులు, వంశపారంపర్యత (జనెటిక్), జీవన సరళిలో, ఆహారంలో వచ్చిన విప్లవాత్మక మార్పులు మధుమేహం విషయంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

మన దేశంలో తల్లిదండ్రులు ఇద్దరికీ మధుమేహం ఉన్నా, వారి పిల్లలలో కేవలం 7 శాతం మందిలో మాత్రమే జీవిత కాలంలో మధుమేహం బారిన పడ్డారు. వీరిలో కూడా ఆహారం, వ్యాయామం జీవన సరళిలో మార్పుల ద్వారా చాలావరకు నియంత్రించవచ్చునని పరిశోధనలో వెల్లడి అయింది. ఈ విధంగా మధుమేహం బారిన పడకుండా చాలాకాలం కాపాడవచ్చు. మన జన్యువులలోనే ఉంది కదా, ఎలా తప్పించుకోగలమని నిరుత్సాహ పడవలసిన అవసరం లేదు. నిరోధించగలమన్న ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొని సమస్యను అధిగమించాలి.

సాధారణంగా టైప్-1 మధుమేహం చిన్నపిల్లల్లో బయటపడుతుంది. వీరిలో ఇన్సులిన్ ఉత్పత్తి కాదు. టైప్-2 మధుమేహం పెద్దలలో కనిపిస్తుంది. వీరిలో ఇన్సులిన్ తగ్గవచ్చు. తగ్గకపోవచ్చు. చాలా మందిలో స్థాయికి మించి రక్తంలో ఇన్సులిన్ ఉంటుంది. అయితే వారి శరీర కణజాలం ఆ ఇన్సులిన్‌ను ఉపయోగించుకునే స్థితిలో ఉండదు. దీనినే 'ఇన్సులిన్ రెసిస్టెన్స్'గా పేర్కొంటారు. ఇదే ఎక్కువగా భారతీయుల్లోనే కనిపిస్తోంది. మన ఆహార విధానాలు, అందులోని కల్తీలు అందుకు కారణం కావచ్చు. మనం ఆహారంలో ఎక్కువగా కార్బోహైడ్రేడ్లు (పిండిపదార్థాలు) తీసుకుంటున్నాం. వీటి నుండి ఎక్కువగా రక్తం లోకి షుగర్ విడుదలవుతోంది. పీచు పదార్థాలు తగ్గిపోవడం, శరీర సాధారణ జీవన ప్రక్రియలకు, శ్రమించే శక్తికి మించి ఆహారం తీసుకోవడం కూడా కారణం అని చెప్పక తప్పదు. మన దేశంలో చాలామంది శిశువులు తక్కువ బరువులో జన్మిస్తున్నారు. వీరు బాలల స్థాయి నుండి యుక్త స్థాయికి వచ్చే క్రమంలో బాడీ మాస్ ఇండెక్స్ (బి.ఎం.ఐ)లో వస్తున్న మార్పులు ఇన్సులిన్ రెసిస్టెన్స్‌కు కారణమవుతున్నట్లు గుర్తించారు. వీరిలోనే ఎక్కువగా ఊబకాయాన్ని గుర్తించడం జరుగుతుంది.

> మధుమేహ నిరోధంలో, నియంత్రణలో వ్యక్తిగత జీవన విధానం కీలక పాత్ర పోషిస్తుందని ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. చేసే పనికి తగ్గ పోషకాహారం, వ్యాయామం తప్పనిసరి.గంటల తరబడి కుర్చీలో కూర్చోకుండా మధ్య మధ్య లేచి నాలుగు అడుగులు వేయడం మంచిదని వైద్య పరిశోధకులు చెప్తున్నారు. దీనివల్ల శరీరం రిలాక్స్ అవుతుంది. మానసికంగా ఉత్సాహంగా ఉంటుంది. వ్యాయామంతో పాటు ఆహారం కూడా ముఖ్యం. పీచు పదార్థాలు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవాలి.

జీవన సరళిలో మార్పులు అత్యవసరం

గత దశాబ్ద కాలంలో మన దేశ ప్రజల జీవన సరళిలో వచ్చిన మార్పులు ప్రతి ఒక్కరికీ తెలుసు. అయితే ఇవి మార్చుకోదగినవి అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ఈ మార్పులు ఒక్క మధుమేహానికే కాదు, అనేక అసాంక్రమిక జీవిత కాల ఆరోగ్య సమస్యలకూ కారణం అవుతున్నాయి.

శారీరక శ్రమ లేకపోవడమే ప్రధాన కారణం

ఒక వ్యక్తికి ఎన్ని రిస్క్ ఫ్యాక్టర్స్ ఉన్నా, అన్నింటికీ మూలం శారీరక వ్యాయామం లేకపోవడమే ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఇప్పుడు నగరాలు, పట్టణాలే కాదు. గ్రామాలలో కూడా శారీరక

నవంబర్ 14 న వరల్డ్ డయాబెటిస్ డే

వ్యాయామం తగ్గిపోయింది. నడిచే వారి సంఖ్య, పొలం పనులు చేసే వారి సంఖ్య బాగా తగ్గిపోయింది. వాహనాల వినియోగం పెరిగిపోయింది. ఆహారపు అలవాట్లలో మార్పులు వచ్చేశాయి. అందువల్ల గ్రామీణ ప్రాంతాలలో కూడా మధుమేహం క్రమంగా పెరుగుతోంది.

ఎలా తగ్గించుకోవాలి?

మధుమేహ నిరోధంలో, నియంత్రణలో వ్యక్తిగత జీవన విధానం కీలక పాత్ర పోషిస్తుందని ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. చేసే పనికి తగ్గ పోషకాహారం, వ్యాయామం తప్పనిసరి. శరీరం బరువు 7 శాతం తగ్గితే మధుమేహం వచ్చే అవకాశాలు 60 శాతం తగ్గిపోతాయని వైద్య పరిశోధనలు రుజువు చేస్తున్నాయి. ప్రతిరోజూ క్రమం తప్పకుండా 30 నిమిషాలైనా నడక, అవకాశం ఉన్నవారు స్విమ్మింగ్, రన్నింగ్ చేయడం మంచిది. గంటల తరబడి కుర్చీలో కూర్చోకుండా మధ్య మధ్య లేచి నాలుగు అడుగులు వేయడం మంచిదని వైద్య పరిశోధకులు చెప్తున్నారు. దీనివల్ల శరీరం రిలాక్స్ అవుతుంది. మానసికంగా ఉత్సాహంగా ఉంటుంది. వ్యాయామంతో పాటు ఆహారం కూడా ముఖ్యం. పీచు పదార్థాలు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవాలి. ఏది ఏమైనా భారతీయులు ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు, ప్రభుత్వాలు మధుమేహంపై దృష్టి సారించాలి. ప్రజారోగ్యం పైన, ఆర్థిక వ్యవస్థ మీద అత్యంత ప్రభావం చూపే మధుమేహం నిరోధంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై బాధ్యతగా వ్యవహరించాలి.

/వ్యాసకర్త ఎస్.హెచ్.ఓ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ వ్యవస్థాపకులు, గుంటూరు/

అక్కడ అడుగడుగునా...

అడుగడుగునా అంతర్యుద్ధం
మానవ నాగరికతను
అంచెలంచెల ప్రగతిని
అపహాస్యం చేస్తోంది.
నవజీవన వనాన్ని
యుద్ధ మదపుటేనుగు
ఛిన్నాభిన్నం చేస్తోంది
భూతల స్వర్గాన్ని
యుద్ధదైత్యుడు
నరకప్రాయం చేస్తున్నాడు.
యుద్ధం పురుట్లోనే
మనిషికి నేస్తమైంది
యుద్ధం బాల్యంలోనే
మనిషికి తోడైంది
యుద్ధం ఆదిమయుగం నుండి
పరిణామం చెందిన ఓ మారణ
ప్రక్రియ
శాంతి కపోతాలు
రక్తపుమడుగుల్లో తేలుతుంటే
నాగరికతా శిఖరాలు
కుప్పకూలుతున్నాయి
అభివృద్ధి సుధాభాండాలు
వ్రక్కలౌతున్నాయి.
పాలకు ఏడ్చే
పసికందును ఓదార్చేదెవరు?
బిడ్డ కోసం పరితపించే తల్లిని
ఊరడించేదెవరు?
కొంపలేదు కొలువులేదు
ప్రాణాలు ఉన్మత్తుల
చేతుల్లోకి వెళ్ళిపోయాయి.
శాంతి కాముకుల్లారా
విజ్ఞాన వేత్తల్లారా
యుద్ధాన్ని ఆపండి
సామాన్యుల్ని బతికించండి.

- మంకు శ్రీను, సెల్ : 9347100598

కూటమి మేనిఫెస్టోకు లభించని ప్రాధాన్యత

- సూపర్ సిక్స్‌కు అంతంత మాత్రపు నిధులే
- బడ్జెట్లో నామమాత్రపు ప్రస్తావన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్లో టిడిపి, బిజెపి, జనసేన కూటమి మేనిఫెస్టోకు పెద్దగా ప్రాధాన్యత లభించలేదు. ముఖ్యంగా సూపర్ సిక్స్‌లో గ్యాస్ సిలిండర్లకు నిధులు వెచ్చించడం మినహా మిగిలిన పథకాలపై పెద్దగా ధ్యాస కనిపించలేదు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సోమవారం ఉదయం అసెంబ్లీలో ఆర్థికశాఖ మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రభుత్వ ప్రాధాన్యతలపై దృష్టి సారించలేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నామనే ప్రకటనతో మొత్తం హామీల అంశాన్ని తక్కువగా చేసి చూపించారు. ఎన్నికల ముందు టిడిపి, జనసేన, బిజెపి కూటమి తరపున ఆరు పథకాలను ముఖ్యంగా ప్రస్తావించారు. వీటిల్లో యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నెలకు రూ.మూడువేల నిరుద్యోగ భృతి అంశాన్ని పేర్కొన్నారు. దీనికి నిధుల కేటాయింపులు చేయలేదు. అలాగే స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికీ ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని ప్రకటించింది. కానీ దానికి నిధుల కేటాయింపు సరిగ్గా లేదు. రైతులకు రూ.20 వేల ఆర్థికసాయం పై స్పష్టమైన ప్రకటన చేయలేదు. 19 సంవత్సరాలు నుండి 59 సంవత్సరాలలోపు మహిళలకు నెలకు రూ.1,500 సాయం ఇస్తామని ప్రకటించినా సంక్షేమ రంగంలో ఆ దిశగా కేటాయింపులు చేయలేదు. దీనికి సంబంధించి కనీస ప్రస్తావనా చేయలేదు. ప్రతి ఇంటికీ మూడు గ్యాస్ సిలిండర్లకు పథకానికి మాత్రం గ్యాస్ ఏజెన్సీలకు సుమారు రూ.890 కోట్లు కేటాయించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పినప్పటికీ కొత్త బస్సుల కొనుగోళ్లు, మహిళల ప్రయాణానికి సంబంధించిన రాయితీల అంశంపై కనీస మాట మాత్రమూ ప్రస్తావించలేదు. వినాయకచవితి, దసరా, దీపావళి ఇలా కాలం గడుపుకుంటూ పోతున్నారు మినహా ఈ పథకాలకు సంబంధించిన నిధుల కేటాయింపు ఇప్పటి వరకూ జరగలేదు. బడ్జెట్‌కు ముందు నామినేటెడ్ పోస్టులు భర్తీ చేశారు. అలాగే కుల కార్పొరేషన్ల ఛైర్మన్లనూ నియమించిన సంగతి తెలిసిందే.

స్మార్ట్ మీటర్లపై ముందుకే..

- లక్ష్యం 59.81 లక్షల కనెక్షన్లు
- సెకీ కొనసాగింపునకు మొగ్గు
- గతంలో విమర్శలు గుప్పించిన టిడిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రతిపక్షంలో ఒక మాట, అధికారంలో మరో మాట అన్నట్లుగా టిడిపి వ్యవహరిస్తోంది. ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లు, సెకీ ఒప్పందాలను వ్యతిరేకిస్తూ తీవ్ర విమర్శలు చేసింది. ఇప్పుడు ఆ రెండు నిర్ణయాలను కొనసాగిస్తూ ప్రభుత్వం తన బడ్జెట్‌లో పొందుపరిచింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పునర్ వ్యవస్థీకరించబడిన పంపిణీ రంగ పథకం (ఆర్‌డిఎస్ఎస్) గత వైసిపి ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది. వ్యవసాయ పంపుసెట్ల స్మార్ట్ మీటర్లు బిగించే ఈ ప్రక్రియ పట్ల రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడమే కాకుండా బిగించిన మీటర్లను కూడా పగులకొట్టారు. అధికారంలోకి వస్తే ఈ మీటర్లు బిగించబోమని టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో పలుసార్లు హామీ ఇచ్చారు. ఇప్పుడు ఇదే పనులను కొనసాగిస్తామని వ్యవసాయశాఖ బడ్జెట్‌లో ప్రభుత్వం పొందుపరచడం గమనార్హం. స్మార్ట్ మీటరింగ్ పనుల కింద 59,81,558 మీటర్లు అమర్చేందుకు అనుమతి లభించినట్లు పేర్కొంది. ఇప్పటి వరకు 2,56,943 కనెక్షన్లకు మీటర్లు ప్రక్రియ పూర్తయినట్లు వెల్లడించింది. స్మార్ట్ మీటర్ల పేరుతో అదానీ, షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ కంపెనీలకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దోచిపెడుతున్నారని టిడిపి నాయకులు తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికారంలోకి వచ్చిన తరువాత మరలా కొనసాగిస్తున్నారు. అలాగే వ్యవసాయ సరఫరా అవసరాల కోసం 2021 డిసెంబరు ఒకటిన రాష్ట్ర ప్రభుత్వంతో సెకీ ఒప్పందంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందాన్ని సవాల్ చేస్తూ అప్పటి పిఎసి ఛైర్మన్, ప్రస్తుత ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కోర్టులో పిటిషన్ కూడా వేశారు. యూనిట్ విద్యుత్ ధర రూ.2 లోపే లభిస్తున్న సమయంలో సెకీ నుంచి రూ.2.49లకు ఎందుకు కొనుగోలు చేశారని పిటిషన్‌లో ప్రశ్నించారు. ఇప్పుడు ఇదే సెకీ నుంచి అదానీకి చెందిన విద్యుత్‌ను తీసుకునేందుకు సిద్ధమైంది. 7 వేల మెగావాట్ల సౌర విద్యుత్ కొనుగోలు కోసం సెకీతో 30 ఏళ్లపాటు త్రైపాక్షిక ఒప్పందం కుదిరినట్లు వెల్లడించింది. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల సంఖ్యలో ఒక్కోచోట ఒక్కో సంఖ్య చెప్పింది. వ్యవసాయ బడ్జెట్‌లో 21.81 లక్షల వ్యవసాయ పంపుసెట్లు ఉన్నట్లు పేర్కొంది. రైతుల వ్యవసాయానికి పగటిపూట 9 గంటలు ఇచ్చే ఉచిత విద్యుత్ కార్యక్రమానికి రూ.5,760.74 కోట్లు కేటాయించినట్లు పేర్కొంది. ఇందులో మాత్రం 18.63 లక్షల కనెక్షన్లు ఉన్నట్లు తెలిపింది.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు

- వైద్యారోగ్యశాఖ కమిషనరు హరికిరణ్

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో

అంటు వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు వైద్యారోగ్యశాఖ కమిషనరు సి హరికిరణ్ ఆదేశించారు. మంగళగిరి ఎపిఐఐసి టవర్స్ వైద్యారోగ్యశాఖ ప్రధాన కార్యాలయంలో సంబంధిత అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మలేరియా, డెంగీ, చికున్ గున్యా ప్రబలేందుకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండేటట్లు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజల ఫోన్‌లకు మెసేజ్‌లు పంపాలన్నారు. డయేరియా విషయంలో 24 గంటలూ పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈ సమావేశంలో డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం ఎడి సుబ్రహ్మణ్యేశ్వరి, జెడి మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత: 1) శ్రీమతి పగడాల రాధాదేవి, భర్త: శ్రీ పగడాల సుబ్రమణ్యం, డోర్ నెం.2-67, బెల్లంవారి స్ట్రీట్, ఆటోనగర్ రోడ్డు, రామవరప్పాడు, విజయవాడ-521108 మరియు **హామీదారు: 2) శ్రీ పగడాల సుబ్రమణ్యం, తండ్రి: పి.వెంకటరత్నం,** డోర్ నెం.2-67, బెల్లంవారి స్ట్రీట్, ఆటోనగర్ రోడ్డు, రామవరప్పాడు, విజయవాడ-521108.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీమతి పగడాల రాధాదేవి వారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.07-04-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 12-10-2021** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు** చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయబడతాయి మరియు హెచ్చుధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కోటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.07-04-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు ...

తేది : 08-11-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — కోరెటిపాడు బ్రాంచి-03141, హరిహర మహల్ ఎదురు, కొరిటిపాడు, గుంటూరు 522007. ఫోన్ నెం. 0863-2251683,9324988341

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(Rule 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** కోరెటిపాడు బ్రాంచి (పూర్వపు ఆంధ్రాబ్యాంక్), హరిహర మహల్ ఎదురు, కోరెటిపాడు, గుంటూరు-522007 యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12) కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : శ్రీ వెన్నపూస బాపిరెడ్డి,** తండ్రి : కొటిరెడ్డి & శ్రీమతి వెన్నపూస వాసవి, భర్త: బాపిరెడ్డి, ఇద్దరు కి ఆర్/ఓ డి.నెం. 1-572, కొత్తపాలెం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా-523247 గారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 55,25,331.94/- (అక్షరాలా యాభై ఐదు లక్షల ఇరవై ఐదు వేల మూడు వందల ముప్పై ఒక్క రూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే)** ...

తేది : 06-11-2024 — అధీకృత అధికారి
స్థలం : గుంటూరు — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — UMFB గుడివాడ బ్రాంచి (01461) # 10/52-1, గౌరీశంకరపురం, గుడివాడ - 521301

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, UMFB గుడివాడ (పూర్వపు ఆంధ్రాబ్యాంక్) శాఖ # 10/52-1, గౌరీశంకరపురం, గుడివాడ అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూల్ 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ...

ఇ-వేలం తేది & సమయం : 29-11-2024, ఉ. 12.00గం. నుండి సా. 05.00 గం. వరకు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)/ రూల్ 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు

తేది : 08-11-2024 — అధీకృత అధికారి
ప్రదేశం : గుడివాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ UMFB బ్రాంచి

వైఫల్యాలపై ప్రభుత్వాన్ని నిలదీయండి

ఎమ్మెల్సీలకు వైఎస్ జగన్ సూచన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వ వైఫల్యాలపై శాసనమండలిలో వైసిపి ఎమ్మెల్సీలు నిలదీయాలని ఆ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు. రాజకీయాల్లో నిబద్ధత, ఓర్పు ముఖ్యమని, విలువలతో కూడిన రాజకీయం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తాడేపల్లిలోని ఆయన నివాసంలో సోమవారం ఎమ్మెల్యే, శాసనమండలి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని, కేసులు పెడతారని ఎవరూ భయపడొద్దని, అందరికీ అండగా ఉంటానని స్పష్టం చేశారు. వైసిపికి 40 శాతం ఓట్ షేర్ సాధించినప్పటికీ ప్రతిపక్షంగా గుర్తించడం లేదన్నారు. సభలో ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీస్తామని పాలక పక్షానికి భయమని, అందుకే తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదనిచేశారు. అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కోరుతూ కోర్టులో పిటిషన్ వేశామన్నారు. ఎమ్మెల్యేలందరూ తమ గళాన్ని మీడియా వేదికగా ప్రజలకు వినిపిస్తారని, ప్రతిరోజూ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు మీడియా వేదికగా ప్రజలకు వినిపిస్తారని అన్నారు.

ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జలవనరులశాఖకు 16705 కోట్లు కేటాయించిన నేపథ్యంలో ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు ఇలా ఉన్నాయి.

ప్రాజెక్టు	కేటాయింపు కోట్లలో	ప్రాజెక్టు	కేటాయింపు కోట్లలో
ఏలేరు రిజర్వాయర్	3.24	హంద్రీనీవాసుజల స్రవంతి	1867
తారకరామ కృష్ణవేని	0.82	పోలవరం ప్రాజెక్టు	5448
తాండవరిజర్వాయర్	7.50	ఉత్తరాంధ్ర సుజల స్రవంతి	63
గుండ్లకమ్మ	10	కెసి కెనాల్	253
కృష్ణదేవరాయ జిఎన్ఎస్ఎస్	2438	శ్రీశైలం రైట్ బ్రాంచ్	48
పులివెందుల కెనాల్	304	గాజులదిన్నె	11
వంశధార స్టేజ్-2	63.5	గురురాఘవేంద్రస్వామిలిఫ్టు	82
తోటపల్లి	32	గోదావరి డెల్టా సిస్టమ్స్	59
తారకరామ తీర్థసాగర్	28	కృష్ణాడెల్టా సిస్టమ్స్	138
పూల సుబ్బయ్యవెలిగొండ	393	చింతలపూడి లిఫ్ట్	150
తుంగభద్ర హైలెవల్-2	26	పులిచింతల	29

జార్ఖండ్‌లో తొలిదశకు ముగిసిన ప్రచారం

- 31 అసెంబ్లీ, ఒక లోక్‌సభ స్థానం ఉప ఎన్నికకు కూడా

న్యూఢిల్లీ : జార్ఖండ్‌లో తొలి దశ అసెంబ్లీ ఎన్నికలకు సోమవారం సాయంత్రంతో ప్రచార పర్వం ముగిసింది. అలాగే దేశవ్యాప్తంగా మరో 31 అసెంబ్లీ, ఒక లోక్‌సభ స్థానాల్లో జరగనున్న ఉప ఎన్నిక కూడా సోమవారంతో ప్రచార గడువు ముగిసింది. ఇక్కడ ఈ నెల 13న పోలింగ్ జరగనున్న సంగతి తెలిసిందే. నిజానికి ఇసి షెడ్యూల్ ఎన్నికల ప్రకారం బుధవారం మొత్తంగా 33 స్థానాల్లో పోలింగ్ జరగాలి. అయితే సిక్కింలోని రెండు స్థానాలను అక్కడ అధికార పార్టీ సిక్కిం క్రాంతికారి మోర్చా (ఎస్‌కెఎం) ఏకగ్రీవంగా గెలుచుకుంది. దీంతో ఈ రెండు స్థానాల్లోనూ ఉప ఎన్నిక నిర్వహించాల్సిన అవసరం లేకపోయింది. జార్ఖండ్‌లోని మొత్తం 81 అసెంబ్లీ స్థానాలకు రెండు దశల్లో ఎన్నికలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నెల 13న 43 స్థానాలకు, ఈ నెల 20న మిగిలిన స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. అలాగే బుధవారం ఉత్తరప్రదేశ్‌లోని తొమ్మిది స్థానాలకు, రాజస్థాన్‌లోని ఏడు అసెంబ్లీ స్థానాలకు, పశ్చిమ బెంగాల్‌లోని ఆరు అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. అస్సాంలో ఐదు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. బీహార్, పంజాబ్‌ల్లో నాలుగేసి స్థానాలు, కర్ణాటకలో మూడు స్థానాలకు, కేరళ, మధ్యప్రదేశ్‌ల్లో రెండేసి స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఛత్తీస్‌గఢ్, గుజరాజ్, మేఘాలయలో ఒకొక్క స్థానానికి బుధవారం ఉప ఎన్నిక జరుగుతోంది. వీటిల్లో ఎక్కువ స్థానాల్లో ఎమ్మెల్యేలు ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీలుగా ఎన్నికకావడంతో ఉప ఎన్నికలు నిర్వహించాల్సి వస్తోంది. అలాగే మరికొన్ని స్థానాల్లో ఎమ్మెల్యేలు మరణించిన కారణంగా ఉప ఎన్నిక జరుగుతున్నాయి. బుధవారం కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానంలో కూడా ఉప ఎన్నిక జరుగుతుంది. గత ఎన్నికల్లో ఇక్కడ నుంచి విజయం సాధించిన రాహుల్‌గాంధీ రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమయింది. కాంగ్రెస్ నుంచి ప్రియాంక గాంధీ, సిపిఐ నుంచి సత్యన్ మోకెరి, బిజెపి నుంచి నవ్య హరిదాస్ పోటీ చేస్తున్నారు.

మాజీ ఎంపి ప్రజ్వల రేవన్న బెయిల్ పిటీషన్ కొట్టివేత

న్యూఢిల్లీ : అత్యాచారం, లైంగిక వేధింపుల కేసులో అరెస్టయిన జెడి(ఎస్) మాజీ ఎంపి ప్రజ్వల్ రేవన్న దాఖలు చేసి బెయిల్ పిటీషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం కొట్టివేసింది. ఈ కేసులో రేవన్న బయటకు వస్తే విచారణను ప్రభావితం చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ సతీష్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. రేవన్నకు బెయిల్ తిరస్కరిస్తూ అక్టోబర్ 21న కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పుపై జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది.

మేజిస్ట్రేట్ ముందుకు తిరుపతి లోకేష్

- హైకోర్టుకు తెలిపిన పోలీసులు

ప్రజాశక్తి-అమరావతి

అక్రమ నిర్బంధంలో ఉన్నారంటూ దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌లో పోలీసులు సంబంధిత వ్యక్తిని మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చారు. నిందితులను అరెస్టు చూపించిన పోలీసులు సంబంధిత మేజిస్ట్రేట్ల ఎదుట హాజరుపర్చినట్లు హైకోర్టుకు తెలియజేశారు. కోర్టు ఆదేశాల మేరకు వారందరినీ జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు చెప్పారు. దీంతో హెబియస్ కర్పస్ పిటిషన్లపై తదుపరి విచారణను ఈ నెల 25కు వేస్తున్నట్లు జస్టిస్ రావు రఘునందన్‌రావు, జస్టిస్ కె మహేశ్వరరావుతో కూడిన ధర్మాసనం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సోషల్ మీడియా పోస్టులకు సంబంధించి పోలీసులు అన్యాయంగా కేసులు నమోదు చేశారంటూ వైసిపి కార్యకర్తలు హైకోర్టును ఆశ్రయించారు. విశాఖపట్నంకు చెందిన తిరుపతి లోకేష్‌ను విజయవాడ టాస్క్‌ఫోర్స్ డిసిపి కార్యాలయంలో అక్రమంగా నిర్బంధించారనే హెబియస్ కార్పస్ పిటిషన్‌లో పోలీసుల తరపున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది విష్ణు తేజ వాదించారు. నిందితుడిని కింది కోర్టులో హాజరుపర్చామన్న హామీని రికార్డు చేసిన హైకోర్టు, ఎస్‌హెచ్‌ఒను సుమోటో ప్రతివాదిగా చేర్చింది. హైకోర్టు ఆదేశాల మేరకు లోకేష్‌ను హైకోర్టులో ఎందుకు హాజరుపర్చలేదని పిటిషనరు తరపున న్యాయవాది చింతల సుమన్ ప్రశ్నించారు. అలాగే సుధారాణి అనే మహిళ పట్ల పోలీసులు అనుచితంగా వ్యవహరించారంటూ దాఖలైన మరో కేసులో హైకోర్టు.. ఆమె న్యాయవాది చెబుతున్న నాలుగు పిఎస్‌లలో ఈ నెల 3 నుంచి 8వ తేదీ వరకు సిసి కెమెరాల పుటేజీని సీల్డ్ కవర్‌లో సంబంధిత మేజిస్ట్రేట్ కోర్టులో ఇవ్వాలని పోలీసులను ఆదేశించింది. పోలీసుల అక్రమ నిర్బంధంలో బోసా రమణ ఉన్నారంటూ దాఖలైన మరో హెబియస్ కార్పస్ పిటిషన్‌ను కూడా హైకోర్టు విచారించింది. బుధవారం ఆమెను తమ ముందు హాజరుపరచాలని పోలీసులకు ఆదేశించింది.

హైకోర్టును ఆశ్రయించిన సజ్జల భార్గవ్ రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి

సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టారని ఆరోపిస్తూ.. గుడివాడ పోలీసులు నమోదు చేసిన కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు సజ్జల భార్గవ్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఆ కేసులో తదుపరి చర్యలన్నీ నిలిపేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే కేసు నమోదు చేశారని చెప్పారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు మంగళవారం విచారణ జరిపే అవకాశం ఉంది.

కౌంటర్లు దాఖలు చేయండి

- జగన్ పిటిషన్‌లో శాసనసభ, స్పీకరు కార్యదర్శులకు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

అసెంబ్లీలో తనకు ప్రతిపక్ష నేత హోదా ఇచ్చేలా స్పీకర్‌కు ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిటిషన్‌లో శాసనసభ కార్యదర్శి, స్పీకరు కార్యదర్శులు కౌంటర్లు దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. గతంలో ఇచ్చిన గడువు ముగియడంతో ఈసారి నాలుగు వారాల గడువు మంజూరు చేస్తూ జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. చట్ట ప్రకారం శాసనసభలో ప్రతిపక్షనేత హోదా ఇచ్చేలా శాసనసభ కార్యదర్శి, స్పీకరు కార్యదర్శిని ఆదేశించాలంటూ జగన్ పిటిషన్ దాఖలు చేశారు.

KVB Karur Vysya Bank Smart way to bank

ది కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్

తిరువూరు బ్రాంచ్

చిరునామా: డి.నెం.7-56, చిత్తలూరి వారి వీధి, నడిమి తిరువూరు, తిరువూరు-521235

బంగారు నగల వేలము ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారుడు బంగారు నగలపై మా శాఖలో అప్పు తీసుకొని సకాలంలో తమ బకాయిలు చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనలు ప్రకారం **తేది.22.11.2024 అనగా శుక్రవారం సాయంత్రం 3.00 గం॥లకు** మా బ్రాంచ్ ఆవరణలో వేలం వేసి బాకీలు వసూలు చేసుకుందామని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

షరతులు నిబంధనలు: 1) వేలంలో పాల్గొనదలచినవారు **రూ.10,000/-లు** ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. 2) హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 3) నగలు బరువునకు, నాణ్యతకు బ్యాంకు వారి పూచీ ఏమాత్రం లేదు. 4) ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుకొనుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ, వేలం ఆపుటకు గానీ, రద్దు చేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 5) అడ్రస్ నిర్ధారించు ఆధార్ కార్డు కాపీని గాని, పాన్‌కార్డు కాపీని జతచేయవలెను. 6) ఈ ఖాతాదారులలో ఎవరైననూ మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లుగా భావించవలెను. 7) అప్పు వసూలు నోటీసు అందనివారు మరియు నోటీసులు తిరస్కరించినవారు ఈ ప్రకటన తుది నోటీసుగా భావించి వేలం తేదీలోగా సొమ్ము చెల్లించవలెను. 8) జి.ఎస్.టి. వర్తించబడును., 9) ఆన్‌లైన్ బిడ్స్ కూడా స్వీకరించబడును.

ఖాతా నెం.	ఋణగ్రస్తుని పేరు మరియు చిరునామా	ఆభరణముల సంఖ్య	బంగారం బరువు గ్రా॥లో
4890953000023039	కొప్పుల కృష్ణారావు, 14-104, కొత్త కాలనీ, రాజుపేట, తిరువూరు-521235	03	17.6
4890953000022942	కొటమర్తి రామకృష్ణ, 2-47, చింతగూడెం, ముత్తగూడెం పోస్ట్, పెనుబల్లి-507209	01	7.8

తేది : 11.11.2024
ప్రదేశం : తిరువూరు

సం/- అధీకృత అధికారి,
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

FORM NO. 14 [See Regulation 33(2)]
OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

R.P.No.16 of 2017 in OA No.312 of 2014

Bank of Maharashtra, Eluru Branch
Versus
Sri Manadalapu Venkata Radha Krishna & another

To
(CD 1) **Sri Manadalapu Venkata Radha Krishna, S/o Sri Subba Rao,** R/at D.No. 4-16, Chakkapalli, Musunuru Mandalam, Krishna District.
(CD 2) **Sri Ganne Srinivasa Rao, S/o Sri Rama Mohan Rao,** R/at S-3, Venkatarama Towers, LIC Office Road, Jangareddygudem, West Godavari District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the **Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in OA/312/2014** an amount of **Rs.10,46,575/- (Rupees Ten Lakhs Forty Six Thousand Five Hundred and Seventy Five Only)** along with pendentellite and future interest @ 10.55% p.a. with half yearly rests w.e.f. 02-06-2014 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipt of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **26-11-2024 at 10:30 am.** for further proceedings.
5. In addition to the sum aforesaid, you will be liable to pay:
   (a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
   (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: **04-11-2024**

Sd/- (B.N.S.V.S.K.Bangarraju) Recovery Officer

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

IDFC FIRST Bank

(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)
సిఐఎన్: L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం : కెఆర్‌ఎమ్ టవర్స్, 8వ అంతస్తు, హారింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031.
టెలి: +91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022.

అనుబంధం- IV (రూల్ 8(1))

స్వాధీనపు నోటీసు (స్థిరాస్తి కొరకు)

... 40891/1 మరియు **హద్దులు : తూర్పు :** రోడ్డు, **పడమర :** పి.జ్యోతి మొదలైనవారి ఆస్తి, **ఉత్తరం :** జె.రాఘవాచారి ఆస్తి, **దక్షిణం :** బావిశెట్టి సూర్యప్రకాశరావు ఆస్తి.

తేది:06-11-2024
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
రుణ ఖాతా నం: 12498567, 17421339 & 34736371

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS *Translating Dreams into Reality*

కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

బ్రాంచి ఆఫీస్ : # 4-1-1, గాయత్రి ప్లాజా, 1వ అంతస్తు, కొరిటిపాడు మెయిన్ రోడ్డు, హరిహర్ మహల్ థియేటర్ ప్రక్కన, గుంటూరు-522007.
ఫోన్ : 0863-2333064. మొబైల్ : 76250 79146
ఇ-మెయిల్ : guntur@canfinhomes.com
CIN No.L85110KA1987PLC008699

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

[proviso to rule 9 (1)]

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద నిబంధన 9 (1) ప్రకారం, బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము కొరకు అమ్మకం ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా/చార్జ్‌డ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, గుంటూరు** బ్రాంచ్ వారిచే **భౌతికంగా స్వాధీనత** చేసుకోబడి **తేది.28.11.2024** న **"ఎక్కడ ఉన్నది అక్కడే", "అక్కడ ఏమున్నదో అదే"** మరియు **"అక్కడ ఏది ఉన్నా సరే"** అనే ప్రాతిపాదికపై వేలం ద్వారా అమ్మకం జరుపబడును. **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారిచే **శ్రీ చెరుకూరి విజయ కుమార్ (ఋణగ్రహీత)** మరియు **శ్రీమతి చెరుకూరి జ్యోత్స్న (సహ-ఋణగ్రహీత)** వార్లను **తేది.11.11.2024 నాటికి రూ.32,68,709/- (అక్షరాల ముప్పై రెండు లక్షల అరవై ఎనిమిది వేల ఏడు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే)** వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతో సహా.

రిజర్వు ధర రూ.26,00,000/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల రూపాయలు మాత్రమే)
ధరావత్తు రూ.2,60,000/- (అక్షరాల రెండు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

గుంటూరు రిజిస్ట్రేషన్, గుంటూరు సబ్-జిల్లా మరియు రిజిస్ట్రేషన్, గుంటూరు గ్రామం, ప్లాట్ నెం.7 గా గల మున్సిపల్ డోర్ నెం.136-3-66, గుంటూరు సిటీ అసెస్‌మెంట్ నెం.1021052464, రెడ్డిపాలెం రోడ్డు, ఆదిత్య నగర్, 1వ లేన్, గుంటూరు గ్రామ డి.నెం.357/ఎ లో ఉన్న ఎ.2.72 సెంట్లు మరియు డి.నెం.358/బి లో ఎ.1-93 సెంట్లలో 168.1/2 చ॥గ॥లు లేదా 140.88 చ॥మీ॥ల స్థలమునకు **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.8, **దక్షిణం :** 21 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** పప్పుల సుబ్బారెడ్డి గారికి మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **ఉత్తరం :** ప్లాట్ నెం.6.

పై హద్దుల మధ్య విస్తీర్ణం 168.1/2 చ॥గ॥లు లేదా 140.88 చ॥మీ॥ల స్థలం ఆర్‌సిసి బిల్డింగ్‌తో డోర్, డోర్ వేస్, విండోస్ ట్రాన్స్‌ఫర్లతో సహా.

ఋణభారములు : లేవు

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి అధికారిక వెబ్‌సైట్ : **(https://www.canfinhomes.com/SearchAuction.aspx)** నందు ఇవ్వబడినవి.

ఇ-వేలంలో పాల్గొనడానికి **https://sarfaesi.auctontiger.net** లింకను చూడగలరు.

తేది : 11.11.2024
ప్రదేశం : గుంటూరు

సం/- అధీకృత అధికారి
కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

ADITYA BIRLA CAPITAL

రక్షిత పెట్టుబడి ఆర్థిక సలహా

ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్

అనుబంధం-4 స్వాధీనతా ప్రకటన

(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1))

ఏదైతే, క్రింది సంతకందారు ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ ...

"స్థిరాస్తి వివరణ"

... లేదా నేలకు ఏవేని పర్మనెంట్లీ ఫాస్టెనెడ్ మరియు దానిపై నిర్మించిన మరియు నిర్మాణాలు మరియు అన్ని ఇతర భవనముతోపాటు మరియు దానికి అటాచ్‌చేయబడిన ఈజిమెంట్స్ తోసహా.

తేది: 11.11.2024,
ప్రదేశం: విజయవాడ.
లోన్ అకౌంట్ నం.లు: HCFVIJTER00001000488, HCFVIJTER00001000489, HCFVIJTER000100531 & ABFVIJTER00001002984

ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ తరపున
అధీకృత అధికారి
(మొబైల్: 9710917596)

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, # 48-14-111, శ్రీ నిత్యా కాంప్లెక్స్, విశాఖపట్నం - 530013. ఫోన్ నెం.: 0891-2567546 / 2505919.
ఈ - మెయిల్ : iob2579@iob.in

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు) (రూల్ 8(1))

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారము సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో పేర్కొన్న **తేది.09.08.2024 నాటికి రూ.28,38,80,020/- (అక్షరాల ఇరవై ఎనిమిది కోట్ల ముప్పై ఎనిమిది లక్షల ఎనభై వేల ఇరవై రూపాయలు మాత్రమే)** మరియు బకాయి పూర్తిగా వసూలు అగువరకు ఒప్పంద రేటు ప్రకరం వర్తించు తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥వితో కలిపి ఈ నోటీసు స్వీకరించిన 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **మెస్సర్స్ శ్రీ శివకామేశ్వరి ఎడ్యుకేషనల్ సొసైటీ,** # 396/2ఎహెచ్, డోర్ నెం.5-353, విద్యా నగర్, జగ్గయ్యపేట, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521175. **మరియు సొసైటీ మెంబర్స్ మరియు తనఖాదారులు కమ్ హామీదారులు : 1) శ్రీమతి మండవ సుజాత (తనఖాదారు & హామీదారు), భర్త. శ్రీ మండవ వెంకటేశ్వర రావు,** డి.నెం.2-127/1, గాంధీ చౌక్, వీనస్ బజార్, శ్రీనగర్ కాలనీ, గన్నవరం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521101. **2) శ్రీ మండవ శ్రీధర్ (తనఖాదారు & హామీదారు),** ...

తేది : 07.11.2024
స్థలం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

గౌరవ డెట్స్ రికవరీ అప్పిలేట్ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారి సమక్షంలో

O.A.NO.495 OF 2024

వీరి మధ్య :
మెసర్స్ ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
ప్రతినిధియైన దీని అధీకృత అధికారి శ్రీ ఎస్.రమేష్ కుమార్
ఆఫీసు: నెం.47-14-10, విదిషా టవర్స్, ద్వారకానగర్ మెయిన్ రోడ్, విశాఖపట్నం-530 016. **...దరఖాస్తుదారు బ్యాంక్**
మరియు
1) **మెసర్స్ చంద్ర ఆర్కేడ్,** **ప్రొప్రైటర్ బండారు శ్రీనివాసరావు,** డి.నెం.27-6-79, ప్రకాశం రోడ్, గవర్నర్‌పేట్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520002.
2) **శ్రీ శ్రీనివాసరావు బండారు తండ్రి భావన రుషి బండారు,** డి.నెం.52-2-20, ఫ్లాట్ నెం.207, అరుణ టవర్స్, లయోలా కాలేజ్ రోడ్, సాయి మెస్ దగ్గర, గుణదల, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520 008.
3) **శ్రీమతి బండారు శివ మల్లీశ్వరి భర్త శ్రీ. శ్రీనివాసరావు,** డి.నెం.52-2-20, ఫ్లాట్ నెం.207, అరుణ టవర్స్, లయోలా కాలేజ్ రోడ్, సాయిమెస్ దగ్గర, గుణదల, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520 008. **....ప్రతివాదులు**

పత్రికా ప్రచురణ రూపంలో ప్రతివాది నెం. డి 1 కిసమన్ల ప్రత్యామ్నాయ సేవ

డి. 1. **మెసర్స్ చంద్ర ఆర్కేడ్, ప్రొప్రైటర్ బండారు శ్రీనివాసరావు,** డి.నెం.27-6-79, ప్రకాశం రోడ్, గవర్నర్‌పేట్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520002.

1) ఏదైతే, దరఖాస్తుదారు బ్యాంక్ ప్రస్తుత మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఉపశమనాలతోసహా అందులో పేర్కొన్న మొత్తాల కొరకు మీ పై రికవరీ ఆఫ్ డెట్స్ ట్యూ టు బ్యాంక్స్ అండ్ ఫైనాన్సియల్ ఇన్‌స్టిట్యూషన్ చట్టం, 1993లోని యొక్క సెక్షన్ 19 క్రింద దరఖాస్తును దాఖలుచేశారు. మీరు **29.11.2024**న ట్రిబ్యునల్ కన్వీనియన్స్ ప్రకారం ఉ.10.30గం.లకు లేదా ఆ తరువాత సదరు సమయానికి ఈ ట్రిబ్యునల్ సమక్షంలో హాజరై వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌ను దాఖలుచేయుటకు ఇంముమూలంగా మీకు సమన్లు ఇవ్వబడుతున్నవి, మీరు ట్రిబ్యునల్ ముందు హాజరైనప్పుడు దరఖాస్తు మరియు అనుబంధం యొక్క కాపీని సేకరించవలసిందిగా నిర్దేశించబడ్డారు.
2) ఒకవేళ మీరు ఏదేనిపత్రాలను సమర్పించుటకు ఉద్దేశిస్తే, మీరు వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌తోసహా లిస్ట్‌తో వాటిని దాఖలు చేయవచ్చును.
3) మీరు నేరుగా లేదా సముచితంగా సూచించిన ప్లీడర్ /అడ్వకేట్ ద్వారా కాని ట్రిబ్యునల్ సమక్షంలో మీరు హాజరైనప్పుడు మీ రిజిష్టర్డు చిరునామా మరియు మెమోను మీరు సమర్పించాలి.
4) మీరు గమనించాల్సిందేమనగా మీరు పేర్కొన్న తేదిన హాజరు అగుటలో డిఫాల్ట్ చెందిన విషయంలో, విచారించి మీకు పరోక్షముగా తీర్మానించ బడును.

తేది. 8 నవంబర్, 2024న ఈ ట్రిబ్యునల్ యొక్క సీలువేసి నా సాహస్తాలతో ఇవ్వబడినది.

అసిస్టెంట్ రిజిస్ట్రార్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్,
విశాఖపట్నం

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

రికవరీ ఆఫీసర్ కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro2.drtvpatnam@gmail.com. ఫోన్: 0891-2957045

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు

R.P. No.204 of 2023 in OA No.292 of 2018

... ఏరియా, చిలకలూరిపేట గ్రామం, డి.నెం.473/D2 నందు **ఎ. 0.26 సెంట్లు ఖాళీ స్థలము. హద్దులు:** తూర్పు: టి. హనిమిరెడ్డి ఆస్తి, దక్షిణం: టి. వెంకటేశ్వర రెడ్డి ఆస్తి, పడమర: యు. శ్రీనివాసరావు ఆస్తి, ఉత్తరం: యు. ప్రమీళరాణి ఆస్తి. **Location Coordinates: 16.113321, 80.153051.**

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.24-10-2024 న జారీచేయడమైనది)

సం/- బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

UNITY Small Finance Bank

యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, శాంతాక్రూజ్(ఈ), ముంబై-400098

స్వాధీనతా నోటీసు (రూల్ 8(1) చూడండి (స్థిరాస్తుల కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 3 తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ సదరు నోటీసు రసీదు తేది నుండి 60 రోజులలోగా మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా రుణగ్రహీత/సహ రుణగ్రహీతలు/హామీదారులను పిలువడం జరిగింది.

రుణగ్రహీత/సహ రుణగ్రహీతలు/హామీదారులు పేర్కొన్న మొత్తమును తిరిగి చెల్లించడంలో విఫలమైనందువల్ల, రుణగ్రహీత/సహ రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమేమనగా పేర్కొన్న చట్టం యొక్క రూల్ 8 తో చదువుతూ సెక్షన్ 13 (4) క్రింద దిగువసంతకందారు తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది.

ముఖ్యంగా రుణగ్రహీత/సహ రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తి (స్థిరాస్తి వివరణ) తో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌కు మొత్తం మరియు దానిపై వడ్డీ, ఖర్చులు చెల్లించి జరుపవచ్చు.

రుణగ్రహీత/సహ రుణగ్రహీతలు/హామీదారులు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

రుణగ్రహీత/సహ రుణగ్రహీతలు/ హామీదారులు పేరు మరియు లోన్ ఎకౌంట్ నంబరు	సెక్యూర్డ్ అసెట్స్/ తనఖా ఆస్తుల వివరణ	డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి మొత్తం
1. శ్రీ. ప్రేమయ్య డైరీ ఫార్మ్, 2. కొమ్మెర్ల అరుణ్ కుమార్, 3. కొమ్మెర్ల రాజు లోన్ ఎకౌంట్ నం.: USFBVJWLOAN00005006748 స్వాధీనతా తేది : 06.11.2024	గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి (పశ్చిమం) ఉపజిల్లా, అంబేద్కర్ నగర్ మండల్ క్రింద టిఎస్, టిఎస్ క్రింద గ్రామం వద్ద ఉన్న స్థిరాస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ డో.నం.288, మూల్యాంకనం నం.225 సైట్ విస్తీర్ణం 154 చ.గ.లు.తో ఆర్‌సిసి భవనం మరియు ఎసిసి షీటెడ్ ఇంటి బేరింగ్ డో.నం.3-16. ఉన్న హద్దులు (తనఖా దాక్యుమెంట్ ప్రకారం) : తూర్పు : పంచాయతీ బజారు, పడమర : మేడికొండ కాంతయ్య ఆస్తి, ఉత్తరం : పంచాయతీ బజారు, దక్షిణం : గురువిందు సంషానం ఆస్తి. ఈ సరిహద్దుల సైట్ పరిధి 154 చ.గ.లు. లేదా 128.764 చ.మీ.లు. తో ఆర్‌సిసి భవనం మరియు ఎసిసి షీటెడ్ ఇంటి ప్లింత్ ఏరియా : ఆర్‌సిసి 456 అ.లు., ఎసిసి 240 అ.లు.	డిమాండ్ నోటీసు తేది : 12.06.2024, 10.06.2024 నాటికి మొత్తం రూ.15,55,898/- (పదిహేను లక్షల యాభై ఐదు వేల ఎనిమిది వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) ప్లస్ వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు.

తేది: 12.11.2024
ప్రదేశం: గుంటూరు, ఆంధ్రప్రదేశ్

సం/- (అధీకృత అధికారి)
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

2020 ఢిల్లీ అల్లర్ల కేసులో గుల్ఫిషా ఫాతిమా బెయిల్ పిటీషన్ తిరస్కరణ

- 25న విచారించాలని ఢిల్లీ హైకోర్టుకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ : 2020 ఢిల్లీ అల్లర్ల కేసులో 31 ఏళ్ల సామాజిక కార్యకర్త గుల్ఫిషా ఫాతిమా దాఖలు చేసిన బెయిల్ పిటీషన్‌ను విచారణకు స్వీకరించడానికి సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. ఫాతిమా బెయిల్ పిల్‌ను ఈ నెల 25న విచారించాలని ఢిల్లీ హైకోర్టును సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ సతీష్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో ఉపా చట్టం కింద అరెస్టయిన ఫాతిమా నాలుగేళ్ల ఏడు నెలల నుంచి నిర్బంధంలో ఉన్నారు. 2020 ఫిబ్రవరిలో జరిగిన ఢిల్లీ అల్లర్లకు భారీ కుట్ర చేశారని ఆరోపిస్తూ ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. సరైన విచారణ కూడా లేకుండా ఆమెను నిర్బంధంలోనే ఉంచారని, విచారణలో అనవసర జాప్యం జరిగితే ఉపా చట్టం వర్తించిందని ఆమె తరుపు న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు.

పోలీసు కార్యాలయం ఎదుట యువతి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ప్రేమ పేరుతో మోసానికి గురైన యువతి తీవ్ర మనస్తాపంతో ఎస్‌పి కార్యాలయం ఎదుట పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. పోలీసులు వెంటనే ఆమెను జిజిహెచ్‌కు తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల వివరాల మేరకు.. కర్ణాటకకు చెందిన యువతి, ప్రకాశం జిల్లా పొదిలి సమీపంలోని చినారికట్లకు చెందిన మత్తయ్య సింగరాయకొండ రొయ్యల ఫ్యాక్టరీలో పనిచేస్తున్నప్పుడు ప్రేమించుకున్నారు. మత్తయ్యకు ఇదివరకే భార్య, ఇద్దరు పిల్లలున్నారు. మత్తయ్య పెళ్లి చేసుకోవడానికి నిరాకరించాడు. తన తమ్ముడు కనిపించడం లేదని మత్తయ్య సోదరి తాజాగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో విషయం తెలుసుకున్న సదరు యువతి తను మోసపోయినట్లు తెలుసుకుంది. ఎస్‌పి కార్యాలయానికి వచ్చి గ్రీవెన్స్‌సెల్‌లో ముత్తయ్యపై ఫిర్యాదు చేయడంతోపాటు ఆత్మహత్యకు ప్రయత్నించింది.

సచివాలయ ఉద్యోగిని ఆత్మహత్యాయత్నం

- టిడిపి కూటమి నాయకుల వేధింపులే కారణమని నోట్

ప్రజాశక్తి- డెంకాడ (విజయనగరంజిల్లా)

టిడిపి కూటమి నాయకుల వేధింపులతో సచివాలయ ఉద్యోగిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. బాధితురాలి కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. డెంకాడ మండలం రఘుమండ సచివాలయంలో పిల్లా శ్రీవాణి వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల భోగాపురం మండలం బైరెడ్డిపాలెం సచివాలయానికి ఆమె బదిలీ అయ్యారు. మరలా అక్కడ నుంచి రఘుమండ సచివాలయానికి బదిలీపై వచ్చారు. స్థానిక టిడిపి కూటమి నాయకులు నియోజకవర్గ నాయకులపై ఒత్తిడి తెచ్చి గొలగాం సచివాలయానికి బదిలీ చేయించారు. అక్కడ పనిచేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్, శ్రీవాణి మ్యూచువల్ అండర్ స్టాండింగ్‌తో మళ్లీ తిరిగి ఆమె రఘుమండ సచివాలయానికి వచ్చారు. దీంతో, ఆ గ్రామానికి చెందిన నాయకులు శ్రీవాణిని వేధింపులకు గురిచేశారు. మనస్తాపానికి గురైన ఆమె నలుగురు టిడిపి కూటమి నాయకులు వేధింపులకు గురిచేస్తున్నట్లు లేఖ రాసి శుక్రవారం రాత్రి రఘుమండలోని తన నివాసంలో ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. శ్రీవాణి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో అబార్షన్ అయింది. గ్రామానికి చెందిన పిల్లా రాజు, బెవర రాము, పిల్లా శేషుబాబు, తమ్మిన సురేష్ మానసికంగా ఎంతో బాధపెట్టారని ఆస్పత్రి అవుట్ పోస్ట్ పోలీసులకు ఆమె ఫిర్యాదు చేశారు. దీనిపై డెంకాడ పోలీస్ స్టేషన్లో సోమవారం విచారణ చేపట్టారు.

సమ్మెకాలపు వేతనాల విడుదలకు ఉత్తర్వులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కెజిబివి), సమగ్రశిక్షా పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమ్మెకాలపు వేతనాలను విడుదల చేసేందుకు పాఠశాల విద్యాశాఖ సోమవారం ఉత్తర్వులు విడుదల చేసింది. వైసిపి ప్రభుత్వ హయాంలో 2023 డిసెంబరు 20 నుంచి 2024 జనవరి 10వ తేదీ వరకు 21 రోజులపాటు సమ్మెలో పాల్గొన్నారు. ఈ కాలానికి వేతనం చెల్లించాలని విద్యాశాఖ మంత్రిని సమగ్రశిక్షా కాంట్రాక్టు అండ్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రతినిధులు కలిసి కోరారు. మంత్రి లోకేష్ వేతనాలు విడుదల చేసేందుకు అంగీకరించారు. వేతనాలకు సంబంధించిన ఉత్తర్వుల విడుదలపై ఎపి సమగ్రశిక్షా కాంట్రాక్టు అండ్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ హర్షం వ్యక్తం చేసింది. సమ్మె కాలాన్ని పనిచేయాలనే నిబంధనను తొలగించాలని ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బి కాంతారావు, యు కళ్యాణి డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ వర్కర్లకు ఇచ్చినట్లే సమ్మెకాలాన్ని ఓడిగా పూర్తి జీతాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు.

సమ్మె రోజులు పని చేయాలనడాన్ని వెనక్కు తీసుకోవాలి : పిడిఎఫ్

సమ్మె రోజులు పనిచేయాలని మెమోలో ఉన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు.. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను డిమాండ్ చేశారు. విద్యాశాఖ ఇచ్చిన మెమోలో లీవ్‌గా పరిగణించి జీతాలు చెల్లించాలని చెప్పడం సరికాదని పేర్కొన్నారు. న్యాయంగా చెల్లించాల్సిన జీతాలు చెల్లిస్తున్నారా? అని ప్రశ్నించారు.

ఉమ్మడి కార్యాచరణే కీలకం !

- వాతావరణ నిధి తక్షణావశ్యకత
- అజర్‌బైజాన్ రాజధానిలో కాప్-29 ప్రారంభం

బాకు : ట్రంప్ మళ్లీ అధికారంలోకి రావడంతో పారిస్ ఒప్పంద లక్ష్యాల అమలుపై కారు మేఘాలు కమ్ముకుంటున్న నేపథ్యంలో కాప్-29 సదస్సు సోమవారం నాడిక్కడ ప్రారంభమైంది. పన్నెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సును అంఅజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలియెవ్ ప్రారంభించారు. వాతావరణ మార్పులపై ఈ సదస్సు పురోగతి సాధించేందుకు అందరూ సహకరించాలని కోరారు. వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు అవసరమైన వాతావరణ నిధిపై తక్షణమే చర్చ జరగాల్సిన ఆవశ్యకత కనిపిస్తోంది. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ గ్లోబల్ వార్మింగ్ బోగస్ అని బాహాటంగా వ్యాఖ్యానించడమే గాక, చారిత్రక పారిస్ ఒప్పందం నుండి అమెరికా వైదొలగుతుందన్న సంకేతాలు కూడా ఇచ్చారు. వాతావరణ చర్చలు మళ్లీ గాడి తప్పడాన్ని భరించే పరిస్థితి లేదని పలువురు నిపుణులు హెచ్చరిస్తున్నారు.

సంయుక్త కార్యాచరణే కీలకం

ప్రపంచ ఆహార భద్రతకు వాతావరణ మార్పులు పెను ముప్పుగా పరిణమిస్తున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వడగాడ్పులు, పెను తుపానులు, భారీ వర్షాలు, తరచుగా సంభవిస్తున్న వరదలు, కరువు కాటకాలు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలను, ప్రాంతాలను అతలాకుతలం చేస్తున్నాయి. మానవాళి ఆరోగ్యాన్ని అనేక రకాలుగా దెబ్బ తీస్తున్నాయి.కీలకమైన మౌలిక వసతులను, జీవనోపాధులను నాశనం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ సమాజం సమర్ధవంతమైన చర్యలు తీసుకుని తక్షణమే అమలు చేయని పక్షంలో లక్షలాదిమంది ప్రజలు క్షుద్బాధ వైపునకు నెట్టబడతారు. ఇప్పటికే వాతావరణంలో సంభవిస్తున్న పెను మార్పులతో పంట దిగుబడులు తగ్గిపోయాయి. దీనివల్ల ఆఫ్రికా ఖండం తీవ్ర ఇబ్బందులకు గురవుతోంది. కొన్ని ఆఫ్రికా దేశాల్లో వాతావరణ మార్పులు పంట దిగుబడులను దాదాపు 40శాతం మేర ప్రభావితం చేశాయని కొన్ని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఆసియా, లాటిన్ అమెరికా దేశాల్లో సగటు పంట దిగుబడి 20నుండి 30శాతం తక్కువగా వుంటోంది. పశు, వ్యవసాయ రంగాల్లో కూడా ఉత్పాదకత బాగా పడిపోయింది. పైగా వ్యవసాయ రంగంలో చీడపీడలను, తెగుళ్లను నియంత్రించడం కూడా కష్టమైపోతోంది. కొత్త కొత్త వైరస్‌లు, క్రిమి కీటకాలు పుట్టుకొస్తున్నాయ. కొత్త ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయి. పెరుగుతున్న సముద్ర మట్టాలు మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి.

2015-2024 దశాబ్ద కాలం అత్యధిక వేడిమి గల దశాబ్దం కానుందని ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యుఎంఒ) ఇప్పటికే హెచ్చరించింది. ప్రతి దేశమూ 1.5 డిగ్రీల సెంటిగ్రేడ్ దిగువకే ఉష్ణోగ్రతలను కట్టడి చేసేందుకు కృషి చేయాలని సూచించింది. ఇప్పటికే 2024 సంవత్సరం 1.5 డిగ్రీలను దాటేసిందని ఇయు వాతావరణ పర్యవేక్షక సంస్థ కోపర్నికస్ హెచ్చరించింది.

ఇటువంటి పరిస్థితుల్లో యావత్ ప్రపంచం సాహసోపేతమైన వాతావరణ కార్యాచరణకు ఉపక్రమించాల్సిన అవసరముంది. వ్యవసాయంతో సహా అన్ని రంగాలు కాలుష్య కారక వాయువులను తగ్గించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాల్సి వుంది. పంటలను, సాగు పద్దతులను వైవిధ్యభరితంగా రూపొందించాల్సి వుంది. ఇందుకోసం అధునాతన సాంకేతికతలను ఉపయోగించాలి. ఇవి ఆఫ్రికా వంటి దేశాల్లో చిన్న రైతులకు కూడా అందుబాటులో వుండేలా చూడాలి. నిరుపేద దేశాల్లో వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవించే గ్రామీణ నిరుపేద ప్రజానీకానికి ఉపాధి కల్పనకు కొత్త అవకాశాలను కల్పించాలి.

పైన పేర్కొన్న రంగాల్లో సత్వర కార్యాచరణ చేపట్టడానికి మరిన్ని నిధులు అవసరం. ఇటువంటి సమయంలో అధికాదాయ దేశాలు తమ అంతర్జాతీయ బాధ్యతలను గుర్తెరగాలి. తక్కువ, మధ్య తరగతి ఆదాయ దేశాలకు సాయమందించాలి. బలమైన రీతిలో అంతర్జాతీయ సహకారం వుంటేనే ఆకలి బాధలు లేని ప్రపంచం సాకారమవుతుంది. పారిశ్రామిక దేశాల బాధ్యతారహిత్యం వల్ల పారిస్ వాతావరణ ఒప్పంద లక్ష్యాలు పెద్ద ప్రమాదంలో పడుతున్నాయి.

పర్యావరణ సమస్యలు లేవనెత్తినందుకు
ప్రజా భద్రతా చట్టం కింద యువకుడి అరెస్టు

- జమ్ముకాశ్మీర్ పోలీసుల దౌర్జన్యం

శ్రీనగర్ : పర్యావరణ సమస్యల అంశాన్ని లేవనెత్తినందుకు ప్రజా భద్రత చట్టం (పిఎస్‌ఎ) కింద ఒక యువ సామాజిక కార్యకర్తను జమ్ముకాశ్మీర్ పోలీసులు అరెస్టు చేయడం చర్చనీయాంశమైంది. ఈ చట్టాన్ని 2016లోనే జమ్ముకాశ్మీర్ హైకోర్టు రద్దు చేసినా, పోలీసులు ఈ చట్టం కింద అరెస్టు చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దోడా పట్టణానికి చెందిన 25 ఏళ్ల రెహమతుల్లా ఈ నెల 6న పట్టణంలో పర్యావరణ సమస్యల గురించి ప్రస్తావిస్తూ సోషల్ మీడియాలో ఒక వీడియో పోస్టు చేశారు. పట్టణంలో ఘన వ్యర్థాలు పేరుకుపోతున్నాయని, దోడా డిప్యూటీ కమిషనర్ నియమాలను అమలు చేయడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. వ్యర్థాలను అశాస్త్రీయంగా డంప్ చేయడం, నిప్పు అంటించిన కారణంగా ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు. ఈ నెల 9న రెహమతుల్లాపై పట్టణ పోలీసులు పిఎస్‌ఎ కింద కేసు నమోదు చేశారు. ఉగ్రవాదులకు సానుభూతిపరుడిగా రెహమతుల్లా పనిచేస్తున్నాడని ఎఫ్‌ఐఆర్‌లో ఆరోపించారు.

ఆదివారం ఉదయం 5 గంటల సమయంలో ఇంటి నుంచి అదుపులోకి తీసుకున్నారు. పర్యావరణ సమస్యలపై ప్రశ్నించినందుకే రెహమతుల్లాను అరెస్టు చేశారని అతని కుటుంబ సభ్యులు, దోడా ఎమ్మెల్యే మహరాజ్ మాలిక్ (ఆప్) విమర్శించారు. కొన్ని రోజుల క్రితమే కిస్తవార్ జిల్లా చీనాబ్ వాల్యీలో నిర్మిస్తున్న పవర్ ప్రాజెక్టుల వలన పర్యావరణ సమస్యలు, ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసిన ఐదుగురు ట్రేడ్ యూనియన్ నాయకులను కూడా పిఎస్‌ఎ కింద జమ్ముకాశ్మీర్ పోలీసులు అరెస్టు చేశారు.

హీరా గోల్డ్ కేసులో...
నౌషేరా ఆస్తుల వేలానికి సుప్రీం అనుమతి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా స్కీముల పేరుతో అక్రమంగా డిపాజిట్లు సేకరించి రూ.వేల కోట్ల కుంభకోణానికి తెరలేపిన హీరా గోల్డ్ కేసులో ఎమ్‌డి నౌషేరా ఆస్తులను వేలం వేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి)కి సుప్రీంకోర్టు అనుమతించింది. అలాగే ఎలాంటి వివాదాలు లేకుండా ఉన్న ఆస్తుల వివరాలను ఇడికి ఇవ్వాలని నౌషేరాకు స్పష్టం చేసింది. హీరా గోల్డ్ స్కామ్ కేసులో దాఖలైన పలు పిటిషన్లపై అక్టోబర్ 18న విచారించిన సుప్రీంకోర్టు ఆ సంస్థ ఎమ్‌డికి గతంలో ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేసింది. అలాగే ఈ కేసుకు సంబంధించి దాఖలైన అన్ని పిటిషన్లనూ డిస్మిస్ చేసింది. అయితే... ఈ కేసులో ఉపశమనం కల్పించాలని కోరుతూ గత నెల 22న నౌషేరా సుప్రీంకోర్టులో మిస్ లీనియస్ అప్లికేషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను సోమవారం జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా తన ఆస్తులు వేలం వేసి డిపాజిటర్ల డబ్బులు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నట్లు నౌషేరా తరపున న్యాయవాదులు ధర్మాసనాన్ని అభ్యర్థించారు. ఈ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, ప్రస్తుతం నౌషేరా పేరుపై హైదరాబాద్‌లోని రెండు ఆస్తులను వేలం వేసేందుకు ఇడిని అనుమతించింది. అలాగే ఎలాంటి వివాదాలు లేని ఇతర ఆస్తుల వివరాలను ఇడికి సమర్పించాలని ఆదేశించింది. మూడు నెలల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. కాగా, ఈ కేసు డిసెంబర్ 17న మరోసారి ధర్మాసనం ముందుకు వచ్చే అవకాశం ఉంది.

ట్రంప్, పుతిన్ సంభాషణ ఉత్తదే!

- వాషింగ్టన్ పోస్ట్ కథనంపై క్రెమ్లిన్ వివరణ

మాస్కో : ఉక్రెయిన్ ఘర్షణలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ ఫోన్లో మాట్లాడుకున్నట్లు వచ్చిన వార్తలు నిరాధారమైనవని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన అమెరికా ఎన్నికల్లో రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్, పుతిన్‌కు ఫోన్ చేసి మాట్లాడారని, ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరించడంపై తన దార్శనికతను గురించి చర్చించారని ఆదివారం వాషింగ్టన్ పోస్ట్ తన కథనంలో పేర్కొంది. ఈ నేపథ్యంలో క్రెమ్లిన్ వివరణ వెలువడింది. 'కొన్ని గౌరవనీయమైన వార్తా సంస్థలు ప్రచురించిన సమాచార నాణ్యతకు ఇదొక స్పష్టమైన ఉదాహరణ.' అని పెస్కోవ్ వ్యంగ్యంగా పేర్కొన్నారు. 'ఇందులో వాస్తవం కించిత్ కూడా లేదు. పూర్తిగా కల్పితం." అని ఆయన చెప్పారు. ఉక్రెయిన్ విషయమై అమెరికా, రష్యా నేతలు మాట్లాడుకోవడానికి ముందుగానే కీవ్‌కు ఆ సమాచారం తెలియజేశారని, దానికి కీవ్ కూడా ఆమోదాన్ని తెలియజేసిందని వాషింగ్టన్ పోస్ట్ తన కథనంలో పేర్కొనడాన్ని ఉక్రెయిన్ ఇప్పటికే తిరస్కరించింది.

తాను గనక రెండోసారి అధికారంలోకి వస్తే 24గంటల్లోగా ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరిస్తానని ట్రంప్ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటారో లేదో చూడాలి.ఉక్రెయిన్ ఘర్షణలకు సంబంధించి రష్యా కొన్ని కీలకమైన అంశాలు లేవనెత్తింది. వాటిని పరిష్కరించకుండా ఏం చెప్పినా ఉపయోగం ఉండదని రష్యా అభిప్రాయపడుతోంది.

నెతన్యాహు అనుమతితోనే
పేజర్ పేలుళ్లు

జెరూసలెం : ఇటీవల లెబనాన్‌లో సంభవించిన పేజర్ పేలుళ్లు తన ఆమోదంతోనే జరిగాయని పచ్చి మితవాది నెతన్యాహూ అంగీకరించారు. లెబనాన్‌లో పేజర్ పేలుళ్లకు తాను ఓకె చెప్పినట్లు ప్రకటించారు. సెప్టెంబర్‌లో లెబనాన్‌లోని సూపర్ మార్కెట్లు, వీధుల్లో హిజ్బుల్లా కార్యకర్తలు వినియోగించిన పేజర్లు వరుసగా రెండు రోజుల పాటు పేలిన సంగతి తెలిసిందే. ఈ పేలుళ్ళలో 40మంది మరణించగా, సుమారు 3వేల మందికి పైగా గాయపడ్డారు.

గాజాపై విరుచుకుపడ్డ ఇజ్రాయిల్

గాజాలోని నుస్రత్ శరణార్థ శిబిరంలో నివాస భవనాలపై ఇజ్రాయిల్ ట్యాంకులు విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో డజన్ల సంఖ్యలో పాలస్తీనియన్లు గాయపడ్డారు. మరోవైపు దక్షిణ లెబనాన్ నుండి ప్రజలను ఖాళీ చేయాల్సిందిగా ఇజ్రాయిల్ ఆర్మీ హూకుం జారీ చేసింది. అవాలీ నదికి ఉత్తర ప్రాంతంగా వెళ్ళాల్సిందిగా ఆదేశించింది. ఇదిలావుండగా, సిరియా రాజధాని డమాస్కస్‌లో నివాస భవనంపై జరిపిన దాడిలో ఏడుగురు మరణించారని సిరియా రక్షణ శాఖ వర్గాలుతెలిపాయి.

గాజా నుంచి వైదొలగాలి: అబ్బాస్

ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి తీర్మానం 2735ని ఇజ్రాయిల్ గౌరవించాలని, గాజా నుండి పూర్తిగా వైదొలగాలని పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్ పిలుపునిచ్చారు. అరబ్-ఇస్లామిక్ సదస్సులో ఆయన ప్రసంగించారు. గాజాలోకి సాయాన్ని అనుమతించాలన్నారు. గాజాలో దాడులతో నాశనం చేసినదంతా పునర్నిర్మాణం చేసి ఇవ్వాలన్నారు. వెస్ట్ బ్యాంక్, జెరూసలేం నుండి గాజాను వేరు చేయాలనే ఆలోచన మానుకోవాలన్నారు.

జపాన్ ప్రధానిగా మళ్లీ ఇషిబా

- మైనార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధం

టోక్యో : జపాన్ ప్రధాన మంత్రి షిగెరు ఇషిబా తిరిగి లాంఛనంగా ఎన్నికయ్యారు. పార్లమెంటు చరిత్రలో అరుదైన రీతిలో రనాఫ్ రౌండ్‌లో ఆయన ఎన్నికయ్యారు. దీంతో ఆయన నేతృత్వంలో మైనార్టీ సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ప్రతిపక్ష కూటమి నుంచి ఆయనకు ఈ సారి గట్టి ప్రతిఘటన ఎదురవుతుంది. కొత్త ప్రధాని ఎన్నిక దగ్గర నుంచే ప్రతిఘటన మొదలైంది. ప్రధాన మంత్రి పదవి కోసం పలువురు అభ్యర్థులు బరిలోకి దిగారు. మొత్తం 465 స్థానాలు ఉన్న పార్లమెంటులో సాధారణ మెజార్టీకి అవసరమైన 233 ఓట్లు ఎవరికీ లభించలేదు. దీంతో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన అభ్యర్థుల మధ్య రనాఫ్ ఎన్నిక నిర్వహించగా, ఇషిబాకు 221 ఓట్లు వచ్చాయి. ఆయన ప్రత్యర్థి, ప్రధాన ప్రతిపక్షమైన జపాన్ కానిస్టిట్యూషనల్ డెమొక్రాటిక్ పార్టీ నాయకుడు యోషి హికో నోడాకు 160 ఓట్లు లభించాయి. 84 ఓట్లు చెల్లనివిగా పరిగణించడంతో ఇషిబాను విజేతగా ప్రకటించారు. దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధంగా ఇషిబా సంకీర్ణ ప్రభుత్వం గత నెల 27న జరిగిన ఎన్నికల్లో పరాజయం పాలైంది. ఇషిబా నేతృత్వంలోని పాలక లిబరల్ డెమొక్రటిక్ పార్టీ (ఎల్‌డిపి), జూనియర్ భాగస్వామి కొమెటో మెజారిటీని కోల్పోయాయి. ఆర్థిక వ్యవస్థ నిర్వహణలో ఎల్‌డిపి వైఫల్యంపై ప్రజల్లో నెలకొన్న తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం ఈ ఫలితాల్లో ప్రతిబింబించింది. జపాన్ రాజ్యాంగం ప్రకారం ఎన్నికలు ముగిసిన 30రోజుల్లోగా కొత్త నేతను ఎన్నుకోవాల్సి వుంది. అందుకోసం ప్రత్యేక పార్లమెంటరీ సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేశారు.. గత కేబినెట్ సభ్యుల్లో చాలామందిని తిరిగి నియమించే అవకాశాలు వున్నాయి. ఎన్నికల్లో ఓడినా ఇషిబా గద్దె దిగడానికి తిరస్కరించారు.

బెస్ట్ పాలసీతో పారిశ్రామిక రంగంలో ఉత్తమ ఫలితాలు

- 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ప్రణాళికలు
- పారిశ్రామికవేత్తల టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

రానున్న రోజుల్లో 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ప్రణాళికలు అమలు చేసి ఫలితాలు సాధిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అవకాశాల కల్పనతో సంపద సృష్టి సాధ్యమవుతుందని, తద్వారా వచ్చిన సంపద పేద తరగతులకు పంచి ప్రజల జీవన ప్రమాణాలు పెంచవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్-2047 లక్ష్య సాధనపై సచివాలయంలో పారిశ్రామికవేత్తలతో ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ కమిటీ తొలి సమావేశం చంద్రబాబు అధ్యక్షతన సోమవారం జరిగింది. విజన్-2047 పాలసీపై ప్రభుత్వ ఆలోచనలు, పాలసీలను పారిశ్రామికవేత్తలతో సిఎం పంచుకున్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో 13.5 శాతం వృద్ధి రేటు సాధించామని గుర్తుచేశారు. ఇప్పుడు టెక్నాలజీ మరింత అభివృద్ధి చెందిందని, దీన్ని సద్వినియోగం చేసుకుని యువతకు అవకాశాలు కల్పిస్తే తిరుగులేని ఫలితాలు వస్తాయని అన్నారు. ఇప్పుడు 15 శాతం వృద్ధి రేటు సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. దీనికి అవసరమైన ప్రణాళికలు, పాలసీలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఎపిలో పెట్టుబడులకు అవసరమైన సహజ వనరులు, మానవ వనరులు, మౌలిక సదుపాయాలు హైవేలు, రోడ్లు, ఎయిర్‌పోర్టులు ఉన్నాయని అన్నారు. వీటికి తోడు బెస్ట్ పాలసీలు ప్రకటించామని చెప్పారు. వీటి ద్వారా పారిశ్రామికరంగంలో ఉత్తమ ఫలితాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, కొత్త ఆవిష్కరణలకు, ఆలోచనలకు వేదికగా ఉండాలను కుంటున్నామని తెలిపారు. నాడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడామని, నేడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడుతున్నామని చెప్పారు. నాడు ప్రతి ఇంటి నుంచి ఒక ఐటి ఉద్యోగి ఉండాలని లక్ష్యంగా పనిచేశామని, నేడు ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. సిఎం ఛైర్మన్‌గా ఉన్న ఈ టాస్క్‌ఫోర్స్‌లో కో-ఛైర్మన్‌గా టాటాసన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ చంద్రశేఖరన్, సిఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, జిఎంఆర్ గ్రూప్ ఛైర్మన్ జి.ఎం.రావు, ఎల్‌అండ్‌టి ఛైర్మన్ వేణుశ్రీనివాసన్, అపోలో ప్రతినిధి ప్రీతారెడ్డి, పిరమిల్ గ్రూప్ ఛైర్మన్ అజయ్ పిరమిల్, రెడ్డి ల్యాబొరేటరీస్ ఛైర్మన్ సతీష్‌రెడ్డి సభ్యులుగా ఉన్నారు.

శ్రీలంక పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం

కొలంబో : ఈ నెల 14న శ్రీలంక పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించడానికి రంగం సిద్ధమైంది. ఈ మేరకు ఎన్నికల కమిషనర్ జనరల్ సమన్ శ్రీ రత్ననాయకె తెలిపారు. దేశ 17వ పార్లమెంట్‌కు జరుగుతున్న ఈ ఎన్నికల బరిలో 8,800మందికి పైగా అభ్యర్థులు వున్నారు. దేశవ్యాప్తంగా 13,141 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. 1,71,40,354మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 75వేల మందికి పైగా పోలీసు అధికారులు బందోబస్తు విధుల్లో వున్నారు. నేషనల్ పీపుల్స్ పవర్ ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న మొదటి ఎన్నికలు ఇవి. అధ్యక్షుడు దిసనాయకె నేతృత్వంలో దేశ రాజకీయ భవిష్యత్‌ను నిర్దేశించి ఎన్నికలుగా భావిస్తున్నారు. 225మంది సభ్యులు గల పార్లమెంట్‌లో మెజారిటీకి 113 సీట్లు అవసరం. 196మందిని ఎలక్టోరల్ జిల్లాల్లో దామాషా ప్రాతినిధ్యం ద్వారా ఎన్నుకోగా, జాతీయ జాబితా ద్వారా 29మందిని నియమిస్తారు. కొలంబో జిల్లాలో అత్యధికంగా 996మంది అభ్యర్థులు బరిలో వుండగా, పొలన్నరువా జిల్లాలో అత్యల్పంగా 120మంది అభ్యర్థులు వున్నారని ఎన్నికల కమిషన్ వర్గాలు తెలిపాయి.

కాలుష్యాన్ని ప్రోత్సహించడాన్ని మతం సమర్థించదు : సుప్రీంకోర్టు

- 25లోగా బాణసంచా శాశ్వత నిషేధంపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశం

న్యూఢిల్లీ : కాలుష్యాన్ని ప్రోత్సహించడాన్ని లేదా ప్రజల ఆరోగ్యంతో రాజీపడే కార్యకలాపాలకు ఏ మతం కూడా మద్దతు ఇవ్వదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 'రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం కాలుష్య రహిత వాతావరణంలో జీవించడం ఒక ప్రాథమిక హక్కు. ఏ మతం కూడా కాలుష్యాన్ని ప్రోత్సహించే లేదా ప్రజల ఆరోగ్యంతో రాజీపడే చర్యలను ప్రోత్సహించదని మేం భావిస్తున్నాం' అని ధర్మాసనం పేర్కొంది. సంబంధిత భాగస్వామ పక్షాలతో చర్చించిన తరువాత ఈ నెల 25లోపు బాణసంచాపై శాశ్వత నిషేధంపై నిర్ణయం తీసుకోవాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని ఆదేశించింది.దేశరాజధానిలో బాణసంచా నిషేధాన్ని సమగ్రంగా అమలు చేయడంలో విఫలమైన ఢిల్లీ పోలీసులు ముడిసరుకును మాత్రమే స్వాధీనం చేసుకోవడం ఒక కంటితుడుపు చర్యగా విమర్శించింది. బాణసంచా శాశ్వత నిషేధంపై భాగస్వామ్య పక్షాలన్నింటికీ తక్షణమే సమాచారం ఇవ్వాలని, బాణాసంచా తయారీ, విక్రయాల నిషేధం గురించి వివరణ ఇవ్వాలని ఢిల్లీ పోలీస్ కమిషనర్‌ను జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. బాణసంచా నిషేధాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని, నిషేధం అమలు కోసం తీసుకున్న చర్యలను పేర్కొంటూ వ్యక్తిగతంగా అఫిడవిట్‌ను దాఖలు చేయాలని కూడా ఢిల్లీ పోలీస్ కమిషనర్‌ను ధర్మాసనం ఆదేశించింది.

బాసర ట్రిపుల్ ఐటిలో విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటిలో పియుసి-2 చదువుతున్న నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ప్రాంతానికి చెందిన విద్యార్థిని స్వాతిప్రియ సోమవారం ఆత్మహత్య చేసుకున్నారు. వ్యక్తిగత కారణాలతో విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందని ట్రిపుల్ ఐటి అధికారులు పేర్కొంటుండగా.. తల్లిదండ్రులు మాత్రం తమ కుమార్తె ఆత్మహత్యకు కళాశాల అధికారులే కారణమని ఆరోపిస్తున్నారు. విద్యార్థినికి సోమవారం ఉదయమే పరీక్షలు ఉండగా.. అదే రోజు ఆత్మహత్య చేసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు చేరవేసిన అధికారులు వారొచ్చే లోపు బాలిక మృతదేహాన్ని భైంసా ఆస్పత్రికి తరలించారు. తల్లిదండ్రులు రవీందర్-ఉజ్వల ట్రిపుల్ ఐటికి చేరుకొని తమ బిడ్డ ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని తెలిపారు. తాము వచ్చేలోపు తమ బిడ్డ మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. హాస్టల్ రూమ్‌లో గదిని సైతం శుభ్రం చేశారని, ఆరోపించారు. ట్రిపుల్ ఐటి అధికారులు తమ బిడ్డను బలి తీసుకున్నారని ఆరోపించారు. పియుసి-3 అబ్బాయి, పియుసి-2 అమ్మాయి గొడవలో తమ బిడ్డను బెదిరించడంతో ఇటీవల ట్రిపుల్ ఐటి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌కు తమ కూతురు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అధికారులు స్పందించకపోవడంతోనే ఈ ఘోరం జరిగిందని వారు కన్నీటి పర్యంతమయ్యారు.

గుజరాత్‌లో ఐఒసి రిఫైనరీలో పేలుడు

- కాంట్రాక్టు కార్మికుడు మృతి

వడోదర: గుజరాత్‌లోని వడోదరలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్లాంట్‌లో పేలుడు సంభవించడంతో ఒక కాంట్రాక్టు కార్మికుడు చనిపోయారు. బెంజిన్ స్టోరేజి ట్యాంక్‌లో పేలుడు వల్ల మంటలు వ్యాపించి ఉండొచ్చని భావిస్తున్నారు. ప్రమాదానికి కారణాలు తెలియరాలేదు. ఐఒసి రిఫైనరీ ప్లాంట్‌కు వాటిల్లిన నష్టం గురించి అంచనా వేసే పనిలో అధికారులు ఉన్నారు. ప్రమాదం జరిగినప్పుడు ప్లాంట్‌లో ఎంతమంది కార్మికులు పనిచేస్తున్నారు? వారి పరిస్థితి ఏమిటి అన్నదానిపై స్పష్టత లేదు. అగ్నిమాపక దళాలు పరిస్థితిని అదుపులోకి తెచ్చినట్లు వడోదర పోలీస్ కమిషనర్ నరసింహ కుమార్ చెప్పారు.

బిజెపితో ప్రజాస్వామ్యానికి ముప్పు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పాలని ప్రశ్నించారు. గత పదేళ్లుగా మహిళలపై దాడులు చేయడం కొందరి హక్కుగా మారిపోయిందన్నారు. హత్యాచారానికి గురైన వారేపైనే తప్పు మోపే విధంగా వ్యవస్థ తయారైన వైనం పెరిగిందని పేర్కొన్నారు. గుజరాత్‌లో బిజెపి ప్రభుత్వం తప్పు చేసిన వారికి శిక్షపడకుండా బాధితులదే తప్పని తీర్పు చెప్పిందన్నారు. దళితులు, మైనార్టీలపై ఇటువంటి దాడులు ఇంకా పెరిగాయన్నారు. వక్ఫ్ బోర్డులను నిర్వీర్యం చేయడానికి బిజెపి పూనుకుంటుంటే చంద్రబాబు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. అమరావతి కోసం 15 వేల కోట్ల రూపాయల రుణం ప్రపంచ బ్యాంకు నుండి అప్పు తీసుకొస్తున్న నేపథ్యంలో ఈ అప్పు ఎలా తీరుస్తారో ప్రజలకు చెప్పాలని, ఈ వివరాలను శాసనసభలో పెట్టి చర్చించాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష వైసిపి తన పాత్రను పోషించకుండా అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించడం సమంజసం కాదన్నారు. పోలవరం డయాఫ్రం వాల్, రక్షణ గోడలు అన్ని ఒకేసారి నిర్మిస్తామని చెప్పి చంద్రబాబు ఊరిస్తున్నారని, దీని సాధ్యసాధ్యాలు పరిశీలించాలని, సరైన పరిశోధన చేయాలని, ప్రజలకు నమ్మకం కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సిపిఎం ఆధ్వర్యాన ఈ నెల 7 నుండి 14 వరకు దేశవ్యాప్తంగా చేపట్టిన ప్రచారం, ఆందోళనలకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ రూపాల్లో చంద్రబాబు అప్పుడే బాదుడు ప్రారంభించారన్నారు. విద్యుత్ భారాలు వేల కోట్ల రూపాయలు పెంచారని, స్మార్ట్ మీటర్ల ప్రమాదం ఇంకా అలానే ఉందని, వరద సహాయం వేలాదిమందికి ఇవ్వలేదని తెలిపారు. ప్రతి ఇంటికీ మంచినీరు అందకపోయినా చంద్రబాబు పాలనలో మద్యం మాత్రం ప్రతి వ్యక్తికీ అందుతోందన్నారు. ఉచిత ఇసుక హామీ అమలు కావడం లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజల తరపున అడిగేందుకు సిపిఎం ప్రజాపోరు నిర్వహిస్తోందని వివరించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షత వహించిన ఈ సభలో ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీదేవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.సత్యబాబు, జిల్లా కమిటీ సభ్యులు బి.రమణారావు, కె.దుర్గారావు, పి.కృష్ణ. టి.ప్రవీణ్‌కుమార్ తదితరులు ప్రసంగించారు.

భారత ప్రధాన న్యాయమూర్తిగా
జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణస్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

న్యాయమూర్తిగా ఆయన పలు ప్రముఖ తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు. ఎన్నికల బాండ్లను రద్దు చేయడం, ఇవిఎంలు విశ్వసనీయమైనవని ప్రకటించడం, 370 అధికరణ రద్దును సమర్థించడం, ఢిల్లీ మాజీ సిఎం కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం లాంటి కీలక తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో జస్టిస్ ఖన్నా భాగస్వామిగా ఉన్నారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా న్యాయమూర్తుల కుటుంబం నుంచి వచ్చారు. ఆయన తండ్రి జస్టిస్ దేవరాజ్ ఖన్నా ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. చిన్నాన్న జస్టిస్ హన్సరాజ్ ఖన్నా సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా వ్యవహరించారు.

చంద్రచూడ్ తనదైన ముద్ర

రెండేళ్ల పాటు సిజెఐగా పనిచేసిన జస్టిస్ డివై చంద్రచూడ్ పదవీ కాలం ఆదివారంతో ముగిసింది. అయోధ్య జన్మభూమి వివాదం, ఆర్టికల్ 370 రద్దు, స్వలింగ సంపర్కాన్ని నేరరహితం చేయడం వంటి తీర్పులలో భాగస్వామి కావడమే కాక, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా 38 రాజ్యాంగ ధర్మాసనాలలో ప్రాతినిధ్యం వహించారు. సుప్రీంకోర్టులో 500కి పైగా తీర్పులు ఇచ్చారు. ఒక్క తీర్పులలోనే కాక, న్యాయ విభాగంలో పలు సంస్కరణలు ప్రవేశపెట్టి తనదైన ముద్ర వేశారు. ఇప్పటివరకు కళ్లకు గంతలతో ఉన్న న్యాయదేవత స్థానంలో ఒక చేతిలో త్రాసు, మరో చేతిలో రాజ్యాంగం చేతబట్టిన కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు.

యురేనియం తవ్వొద్దు

(మొదటి పేజీ తరువాయి)

జి.రామకృష్ణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్. రాధాకృష్ణ, శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పి.నిర్మల మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తవ్వకాలకు అనుమతులు ఇస్తే ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం కూడా అనుమతించడం దుర్మార్గమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అండతో సాగుతున్న తవ్వకాలను నిలిపివేయాలని ప్రజలు గత పది రోజులుగా ఆందోళన చేపడుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. యురేనియం తవ్వకాల వల్ల ఈ ప్రాంతంలో గాలి, నీరు, పర్యావరణ కలుషితమై ప్రభావిత గ్రామాల ప్రజలు అనారోగ్యానికి గురవుతారని, వ్యవసాయ భూములు సాగుకు పనికిరాకుండా పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు లబ్ధి చేకూర్చేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జోక్యం చేసుకొని యురేనియం తవ్వకాలను నిలిపివేస్తూ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరశేఖర్, కప్పట్రాళ్ల, యురేనియం ప్రభావిత గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మీకోసం

చీపురికి పట్టిన డస్ట్ పోవాలంటే దువ్వెనతో పై నుండి కిందకి కాసేపు దువ్వాలి.

జీవన సౌరభం

సన్మానం పొందడంలో గొప్పతనం లేదు. దాన్ని పొందడానికి నీకున్న అర్హతలోనే గొప్పతనం ఉంది.

మార్పు

తాటక మను అడవిలో
బూటకమను సింహము
విచక్షణే లేకుండగ
జీవుల వేటాడుచుండె

'ఇలాగైతే అడవిన
మనజాలుట కష్టము
బతుకుంటే బలుసాకు
తినుటయే ఉత్తమం'

అనుకుంటూ జంతువులు
కాన వదుల నెంచెను
అక్కడి కొచ్చిన కాకి
తెలివిగ మాట్లాడెను

'మరో అడవిన కూడా
ఆపదలన్నవి రావా
అపాయాన్ని ఉపాయంతో
దాటడమే మంచి పని'

అంటూ తన ఆలోచన
జంతువులకు పంచెను
చేయ వలసిన పని
చక్కగ వివరించెను

ఉదయాన్నే మృగరాజు
దూకుడుగా దూసుకొచ్చే
ఆదమరిచిన లేడిని
సరదాపడి కొట్టెను

తీరికగా ఒక్కచోట
కూర్చుని తిన సాగెను
కావుకావు అంటూ కాకి
ఎగురుకుంటు వచ్చెను .

'ఏమిటిది మృగరాజా
ఎంత పని చేసినారు
గిరి నాగు కాటేసిన
లేడినేమో చంపినారు

కాలకూట విషమంతా
మీకు ఎక్కునేమో మరి
ప్రతిసారీ తొందరేలా
కళ్ళు నీలముగ మారె'

అన్న కాకి మాటలకు
సింహమెంతో వణికెను
భయంతోటి కళ్ళు తేల
బిక్కచచ్చి పోయెను

కోతి వైద్యుని తెచ్చెను
అడవిలో జంతువులు
రాజుగార్ని కాపాడమని
వినయంగా ప్రార్థించెను

ఆలోచన చేసి కోతి
మంచి మందు తెచ్చి ఇచ్చే
జంతువుల మంచితనం
మృగరాజు గుర్తించెను

'క్షమించండి నన్నం'టు
చేతులెత్తి మొక్కెను
ఒకే ఒక్క సంఘటన
ఎవరినైన మార్చును!

గిరినాగు అన్న పాము
మన అడవిన లేదుగా
అనబోయిన కోయిలమ్మ
నోరుమూసె కాకమ్మ!

- కూచిమంచి నాగేంద్ర,
91821 27880.

దారి చూపండి

చిన్నారులూ, బయటకు వచ్చిన జంతువు తిరిగి అడవిలోకి వెళ్లాలి. మరి దానికి దారి చూపి సాయం చేయరూ!



నేను గీసిన బొమ్మ

ఉప్పాడ జై దేవ్,
2వ తరగతి,
హరి గోపాల్ స్కూల్,
రైల్వే న్యూ కాలనీ,
విశాఖపట్నం.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

చీర 'కట్టు'తో జీ అలర్ట్..!



భారతీయ పరిశోధకులు కావేరీ రసియా, భూషన్ మద్యే, పీయుష్ కుమార్ ఇటీవల ఓ నివేదికను సమర్పించారు. 'పెటీకోట్ క్యాన్సర్' పేరుతో అది ప్రచురితమైంది. సాధారణంగా పెద్ద వయసు మహిళల్లో గుర్తించే, అంతగా ప్రమాదం కాని 'మార్జోలిన్ అల్సర్' క్రమంగా క్యాన్సర్‌గా మారుతోందని ఈ అధ్యయనంలో తేలింది.

70 ఏళ్ల మహిళకి నడుం కుడిపక్కన చర్మం రంగుమారిపోయి (పిగ్మెంటేషన్) పుండులా మారడం గుర్తించారు. ఆమె చాలాకాలంగా శారీ పెటీకోట్ తాడుని టైట్‌గా కట్టుకోవడం వల్ల అక్కడి చర్మం బాగా దెబ్బతింది. వైద్యపరంగా లోతైన పరిశీలన చేసిన తరువాత రంగుమారిన చర్మంపై ఉన్న పొలుసుల్లో కణ క్యాన్సర్ నిర్ధారించబడింది. 'నేను కొన్ని దశాబ్దాలుగా చీరలు కట్టుకుంటున్నాను. పెటీకోట్ గట్టిగా కట్టుకోవడం వల్ల ఆరోగ్యం ఇంతలా దెబ్బతింటుందని నేనసలు ఊహించలేదు. మొదట నడుం చుట్టూ చర్మంలో చిన్న మార్పు వచ్చింది. రంగు మారిన చోట కొంచెం బాధగా కూడా ఉండేది. క్రమంగా అది నయం కాని పుండుగా మారి, చర్మ క్యాన్సర్‌గా నిర్ధారణ అయింది' అని ఆ మహిళ పరిశీలకులకు చెప్పింది. 'ఇది నన్ను శారీరకంగా, మానసికంగా ఎంతో కుంగదీసింది. కానీ నా అనుభవం ద్వారా, ఎవరైనా వారి చర్మంలో చోటుచేసుకునే అసాధారణ మార్పులకు తక్షణం చికిత్స చేసుకుంటారని భావిస్తున్నాను' అని ఆమె ఎంతో భావోద్వేగంతో మాట్లాడింది.

ఆహారం, నీళ్లు, గాలితో పాటు కాస్మోటిక్స్, బట్టలు, నగలు వంటివి కూడా మన ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తాయని తెలుసు. అయితే బట్టలు, నగల వల్ల చర్మవ్యాధులు, ఇతర ఎలర్జీలు వస్తాయని ఇప్పటివరకు అందరూ భావించారు. ఈ అంచనా తప్పని తాజా అధ్యయనం ఒకటి రుజువుచేస్తోంది. ఆ నివేదిక ప్రకారం దీర్ఘకాలంపాటు నడుం చుట్టూ సన్నని తాడుతో కూడిన పెటీకోట్‌లు, ధోతీలు ధరిస్తున్నవారిలో క్యాన్సర్ ప్రమాదముందని తేలింది. 'పెటీకోట్ క్యాన్సర్' లేక 'శారీ క్యాన్సర్' అని పిలుస్తున్న ఈ అధ్యయనంపై 'బిఎంజె కేస్ రిపోర్ట్స్'లో ప్రచురితమైన కథనం గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

ఛత్తీస్‌గఢ్‌కి చెందిన 60 ఏళ్ల ఉగ్గాది మరో అనుభవం. ఆమె పెటీకోట్ లేకుండా చీరలు కట్టుకునేది. సౌకర్యం కోసం చీర కొసను చాలా గట్టిగా నడుం చుట్టూ బిగించుకునేది. క్రమంగా ఆమె చర్మంలో శోషరస కణుపులకు వ్యాపించే పుండు అభివృద్ధి చెందిందని నివేదికలో వివరించారు. నడుం చుట్టూ చర్మంపై దీర్ఘకాలం పడే ఈ ఒత్తిడి అక్కడి ప్రాంతాన్ని సన్నబరుస్తుంది. అది చివరికి వ్రణోత్పత్తికి దారితీస్తుంది. ఇది ప్రాణాంతకమైన మార్పుకు గురై లోతైన గాయాన్ని సృష్టిస్తుందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. 2014లో చెన్నై, బెంగుళూరులో కూడా ఈ తరహా కేసులను గుర్తించారు. 2020లో ముంబయిలో కూడా ఇది బయటపడింది. అయితే ఈ సమస్య మహిళల్లో మాత్రమే కనిపించడం లేదు. ధోతీలు కట్టుకునే పురుషులు కూడా ప్రమాదంలో ఉన్నారని నిపుణులు చెబుతున్నారు. 'ది టెలిగ్రాఫ్' కథనం ప్రకారం 8 మంది పురుషులు ఈ పరిస్థితి ఎదుర్కొన్న తరువాత పాథాలజిస్ట్ వసంత్ ఖానోల్కర్ దీన్ని 'ధోతీ క్యాన్సర్'గా అభివర్ణించారు.

ఎందుకు.. ఎలా ...

నడుం చుట్టూ సన్నని వస్త్రాన్ని బిగించి కట్టుకోవడం వల్ల అక్కడ గాలి ప్రసరణ సరిగ్గా ఉండదు. దీంతో 'మార్జోలిన్ అల్సర్' సంభవించవచ్చు. అయితే ఆ తాడు కొన్ని దశాబ్దాలపాటు అలాగే బిగించి ఉంచడం వల్ల 'డెర్మాటోసెస్' అని పిలవబడే చర్మ ఇన్‌ఫెక్షన్‌కి దారితీస్తుంది. ఇది క్రమంగా అల్సర్లకి, ఆపై ప్రాణాంతకంగా మారుతుంది.

వేడి, తేమతో కూడిన వాతావరణం ఉన్న ప్రాంతాలలో పెటీకోట్ లేదా ధోతి నుండి వచ్చే చికాకు చాలా తీవ్రంగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఆ ప్రాంతంలో చెమట వల్ల చర్మంపై దుమ్ము పేరుకుపోతుంది. గ్రామీణ,



మారుమూల ప్రాంతాల్లో ఆరోగ్య సంరక్షణ సేవలు చాలా పరిమితంగా ఉంటాయి. తేలికపాటి స్థాయి సంకేతాలు, చర్మం రంగుమారి, మచ్చలుగా ఏర్పడే పిగ్మెంటేషన్ వంటి ప్రారంభ లక్షణాలపై ఎవరూ శ్రద్ధ చూపరు.

'చర్మంపై ఒత్తిడి, దాని పర్యవసానాలు పెటీకోట్ తాడు గట్టిగా బిగించడం వల్లే వస్తాయి. అయితే బెల్ట్ కూడా గట్టిగా బిగించుకుంటాం. కానీ దాని ద్వారా క్యాన్సర్ ప్రమాదం రాదని గట్టిగా చెప్పవచ్చు. ఎందుకంటే పెటీకోట్ తాడు కంటే బెల్ట్ ఎక్కువ వెడల్పు ఉంటుంది. పెటీకోట్ తాడు సన్నగా ఉండడం వల్ల ఒత్తిడి తీవ్రంగా ఉంటుంది' అని పరిశోధకుడు భూషణ్ మద్యే చెబుతున్నారు.

ఈ జాగ్రత్తలు తీసుకోవాలి

'శారీ క్యాన్సర్' అరుదైన పరిస్థితి. చీరలు కట్టుకోవడం వల్ల క్యాన్సర్ వస్తుందని చాలామంది అపోహ పడే అవకాశం ఉంది. ఇది కేవలం పెటీకోట్ టైట్‌గా కట్టుకోవడం వల్లనే వస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఈ పరిస్థితి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. పెటీకోట్ తాడును వదులుగా కట్టుకోవడం, వెడల్పాటి బెల్టును ఎంచుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. వ్యక్తిగత పరిశుభ్రత వల్ల 'మార్జోలిన్ అల్సర్' పరిస్థితి రాకుండా నివారించవచ్చని చెబుతున్నారు. తద్వారా తీవ్ర అనారోగ్యాలకు గురికాకుండా సురక్షితంగా ఉండొచ్చని సూచిస్తున్నారు.

చలికాలం పెదాల రక్షణ

చలికాలం చలికి పెదాలు పొడిగా మారి, చర్మం చీలి ఒక్కోసారి రక్తం కూడా వస్తుంది. ఆ నొప్పి, మంట భరించలేనిది. పెదాలు పగలకుండా, పగిలినప్పుడు మృదువుగా చేయడానికి కొన్ని చిట్కాలు పాటించాలి.

- స్నానం చేసిన తర్వాత పెదవులను శుభ్రం చేసి బాదం నూనెను రాసి సున్నితంగా మర్దన చేస్తూ ఉండాలి. దాంతో రోజంతా పెదాలపై తేమ ఉండి పగలకుండా ఉంటాయి.
- కొబ్బరి నూనెను రోజుకు 2-3 సార్లు పెదవులపై రాయాలి. దీంతో పెదవుల నొప్పి నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది.
- పగిలిన పెదవులకు తేనెతో మర్దన చేయడం వల్ల మంట, నొప్పి వెంటనే తగ్గుతుంది.
- వెన్నలో ఉండే మంచి కొవ్వు పదార్థాలు శరీర గాయాలకు వెంటనే ఉపశమనం కలిగిస్తాయి. ఇందులోని అరాచిడోనిక్ యాసిడ్ పెదాలపై పగుళ్లను ఐదు, ఆరు గంటల్లో తగ్గిస్తాయి. పడుకునే ముందు వెన్న రాసుకుంటే ఉదయాకల్లా పగుళ్ల ఉండవు.
- కలబంద గుజ్జు రాసినా మంచి ఫలితం ఉంటుంది. రాత్రి పడుకునే ముందు పెదాలకు రాసి పడుకుంటే ఉదయం వరకు పెదాలకు కావాల్సిన తేమ అందుతుంది.
- కొన్ని దానిమ్మ గింజలను తీసుకొని జ్యూస్ తీయాలి. ఆ జ్యూస్‌ను ఫ్రిజ్‌లో నిల్వ చేసుకోవాలి. రోజూ కొద్ది మొత్తంలో ఆ జ్యూస్‌ను తీసుకొని అందులో కాటన్ బాల్స్ ముంచి వాటితో పెదాలపై సున్నితంగా మర్దన చేయడం వల్ల పగుళ్ల ఏర్పడకుండా ఉంటాయి.
- చలికాలం ఎక్కువగా దాహం వేయదు. కానీ శరీరానికి కావాల్సినంత నీరు అందించాలి. ప్రతి గంటకు ఓ గ్లాసు నీరు తాగడం మంచిది. అప్పుడు పెదవులు, శరీరం పగలకుండా ఉంటాయి.

జిఓ 36 ప్రకారం మున్సిపల్ కార్మికులకు జీతాలు

- **మంత్రి నారాయణకు వినతి**

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో విధులు నిర్వహిస్తున్న ఇంజినీరింగ్ కార్మికులకు జిఓ ఎంఎస్ నెంబరు 36 ప్రకారం 01.03.2024 ప్రకారం వేతనాలు చెల్లించాలని ప్రభుత్వానికి ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ అధ్యక్షులు కె నాగభూషణ, ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వర రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్‌వై నాయుడు సోమవారం మున్సిపల్‌శాఖ మంత్రి పి నారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రమాదకరమైన పనులు నిర్వహిస్తున్న ఇంజినీరింగ్ కార్మికులకు రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని, చట్టబద్ధమైన వారాంతపు, క్యాజువల్, జాతీయ సెలవులు అమలు చేయాలని మంత్రిని కోరారు. ఇంజినీరింగ్ కార్మికులకు అదనపు పనులు కేటాయించినప్పుడు తప్పనిసరిగా టిఎ, డిఎలు చెల్లించాలని, వాహనాల మరమ్మతుల భారాన్ని కార్మికులపై నెట్టివేసే ధోరణి మారాలని వారు విజ్ఞప్తి చేశారు.

బేవరేజెస్ హమాలీలకు ప్రమాద బీమా కల్పించాలి : ముఖేష్‌కుమార్ మీనాకు వినతి

రాష్ట్రంలోని ఎపిఎస్‌బిసిఎల్ 29 డిపోల్లో పనిచేస్తున్న హమాలీలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ మద్యం దుకాణాల నుంచి తిరిగి డిపోలకు తీసుకొచ్చిన మద్యం పెట్టెలకు, ఇతర సామగ్రి దిగుమతి చేసిన హమాలీలకు దిగుమతి కూలిరేటు ఒక పెట్టెకు రూ.10 ఇప్పించాలని ఎపిఎస్‌బిసిఎల్ అండ్ ఐఎంఎఫ్‌ఎల్ డిపోస్ హమాలీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు యాక్షన్ కమిటీ గౌరవాధ్యక్షులు కె ఉమామహేశ్వరరావు, ఎం మదన్‌మోహన్, ఎన్ వెంకటసుబ్బయ్య, ఎల్ లోకేశ్వరరావు, ఎన్‌వి సుబ్బారెడ్డి, వి కొండలరావు సోమవారం ఎక్సైజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేష్ కుమార్‌మీనాను కలిసి వినతిపత్రం అందజేశారు.

గ్రామ పంచాయతీ కార్మికులకు బకాయి జీతాలు చెల్లించాలి

గ్రామ పంచాయతీ కార్మికులకు బకాయి జీతాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఎపి గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె ఉమామహేశ్వరరావు, అధ్యక్షులు వెంకట్రామయ్య.. పంచాయతీరాజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి కె శశిభూషణ్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల ఉపాధికి ప్రమాదం తెస్తున్న టెండర్ల విధానాన్ని నిలిపేసి 2015 హైకోర్టు తీర్పును అమలు చేస్తూ రాజకీయ వేధింపులతో అక్రమ తొలగింపులు నివారించాలని వారు కోరారు.

భారత్ బోణీ

ఆసియాకప్ మహిళల హాకీలో మలేషియాపై 4-0గోల్స్‌తో గెలుపు

రాజ్‌గిర్(బీహార్): మహిళల ఆసియాకప్ హాకీలో డిఫెండింగ్ ఛాంపియన్ భారతజట్టు శుభారంభం చేసింది. సోమవారం జరిగిన గ్రూప్ లీగ్ తొలి మ్యాచ్‌లో భారత్ 4-0గోల్స్‌తో మలేషియాపై ఘన విజయం సాధించింది. కెప్టెన్ సలీమా నేతృత్వంలోని భారత జట్టు తొలుత డిఫెన్స్‌కే ప్రాధాన్యతనిచ్చింది. తొలి గోల్‌ను 6వ నిమిషంలో సంగీత కుమారి చేయడంతో భారత్ 1-0 ఆధిక్యతలో నిలిచింది. ఆ తర్వాత ఇరుజట్లు గోల్ చేయడంలో విఫలమయ్యాయి. దీంతో తొలి అర్ధభాగం ముగిసే సరికి భారత్ 1-0 ఆధిక్యతలో నిలిచింది. ఈ అర్ధభాగంలో ఎక్కు వ పెనాల్టీ కార్నర్‌లు లభించినా గోల్ చేయడంలో విఫలమైంది. ఇక మూడో క్వార్టర్‌లో ఇరుజట్లు గోల్ కోసం తీవ్రగా ప్రయత్నించినా.. భారత్ 2గోల్స్ కొట్టగా.. మలేషియా ఆటగాళ్లను భారత మహిళా డిఫెండర్లు సమర్ధవంతంగా నిలువరించారు. మూడో క్వార్టర్‌లో ప్రీతీ దూబే రెండు పెనాల్టీ కార్నర్‌లను గోల్స్‌గా మలిచింది. దీంతో మూడో క్వార్టర్ ముగిసే సరికి భారత్ 3-0గోల్స్ ఆధిక్యతలో నిలిచింది. సంగీత

కుమారి నాల్గో క్వార్టర్‌లో ఒక గోల్ కొట్టడంతో భారత్ 4-0తో విజయం సాధించింది. ఈ ఏడాది ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్‌లో ఆడిన 16 మ్యాచ్‌లలో భారత్ ఏకంగా 13 మ్యాచ్‌లలో ఓడింది. అంతేగాక పారిస్ ఒలింపిక్స్‌కూ అర్హత సాధించలేదు. దీంతో ఈ ఆసియా కప్‌లో రాణించి మార్గం సుగమనం చేసుకుంది. 14న జరిగే రెండో లీగ్ పోటీలో భారతజట్టు థాయ్‌లాండ్‌తో తలపడనుంది.

విద్యారంగానికి కేటాయింపులు పెంచాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు పెంచాలని యుటిఎఫ్ డిమాండ్ చేసింది. విద్యారంగానికి కేటాయించిన నిధులు 9.8 శాతం మాత్రమేనని ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి 30 శాతం నిధులు తమ బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించాలని కొఠారి కమిషన్ సిఫార్సులు దరిదాపుల్లో కూడా బడ్జెట్‌లో లేవని పేర్కొన్నారు. మిగిలిపోయిన నాడు-నేడు పనులు పూర్తిచేసేందుకు నిధులు కేటాయించలేదని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిల గురించి, 12వ పిఆర్‌సికి సంబంధించిన అంశాలు ప్రస్తావించకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

యువతను విస్మరించిన బడ్జెట్ : డివైఎఫ్ఐ

బడ్జెట్‌లోనూ యువతను విస్మరించారని డివైఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు వై రాము, జి రామన్న విమర్శించారు. యువజన సర్వీస్, పర్యాటక, సాంస్కృతిక శాఖలకు కలిపి రూ.322 కోట్లు ప్రతిపాదించడాన్ని తప్పుపట్టారు. క్రీడా పాలసీ ప్రకటించి త్వరలో జాతీయ క్రీడలు రాష్ట్రంలో నిర్వహిస్తామని గొప్పలు చెబుతూ, నిధుల కేటాయింపులకు మొండి చెయ్యి చూపారన్నారు. యువజన సర్వీసులశాఖకు ప్రత్యేక కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా 3 శాతాన్ని ఎప్పట్నుంచి అమలు చేస్తారో చెప్పాలన్నారు. నిరుద్యోగ భృతిపై ఒక్కమాట కూడా మాట్లాడలేదని, 20 లక్షల ఉద్యోగాలు ఎలా ఇస్తారో చెప్పలేదని పేర్కొన్నారు.

వర్గీకరణకు అనుగుణంగా డిఎస్‌సి

- **పిడిఎఫ్ ఎమ్మెల్సీలతో మంత్రి లోకేష్**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎస్‌సి వర్గీకరణ ఆధారంగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలనేది తమ రాజకీయ నిర్ణయమని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్.. పిడిఎఫ్ ఎమ్మెల్సీలతో చెప్పారు. డిఎస్‌సి నోటిఫికేషన్ గురించి అసెంబ్లీలో మంత్రి లోకేష్‌తో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మంత్రితో చర్చించారు. నవంబర్ 6న నోటిఫికేషన్ ఇచ్చి మార్చిలోపు నియామకాలు చేస్తామని ప్రభుత్వం గతంలో తెలిపిందని పేర్కొన్నారు. ఈ విద్యాసంవత్సరంలోనే డిఎస్‌సి ప్రక్రియ వేగవంతం చేసి మాట నిలుపుకోవాలని, లేదంటే విద్యారంగం చాలా నష్టపోతుందని ఎమ్మెల్సీలు చెప్పారు. ఉపాధ్యాయుల శిక్షణ నిలుపుదల చేయాలని మంత్రిని కోరారు. ప్రభుత్వం మారినా శిక్షణ, యాప్‌లు, ఇతర పనుల భారం తగ్గలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాల్ట్ పథకాల కోసం, అప్పుల కోసం శిక్షణ పేరుతో తరగతి గది బోధనకు ఉపాధ్యాయులకు దూరం చేస్తున్నారని తెలిపారు. అప్పులు, పథకాల్లో భాగంగా ఈ శిక్షణ తప్పడం లేదని ఎమ్మెల్సీలతో మంత్రి చెప్పారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- **యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైద్యారోగ్య శాఖలో పనిచేస్తోన్న వివిధ కేడర్ల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ కోరింది. ఈ మేరకు యూనియన్ గౌరవాధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు మాధవి, జి సంధ్యారాణి, కె అన్నమ్మ, టి శ్రీలక్ష్మి, సుభాషిణి, ఢిల్లీశ్వరి తదితరులు ఆ శాఖ డైరెక్టరు కె పద్మావతిని సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. వైద్యారోగ్య శాఖలోని రెగ్యులర్ ఉద్యోగులకు సంబంధించిన 143, 32 జిఓలలో రీ డిప్లాయ్‌మెంట్ రద్దు చేయాల్సిందిగా కోరారు. ఈ నెల ఒకటి నుంచి వేతనంతో లింక్ చేయబడిన ఎఫ్‌ఆర్‌ఎస్‌ను క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న సిబ్బందికి మినహాయింపు ఇవ్వాలని, ఇతర కేడర్లకు వేతనంతో లింక్ చేయకూడదన్నారు. ప్రతి పిహెచ్‌సిలో నలుగురు ఎంఎన్‌ఒలను గానీ ఎఫ్‌ఎన్‌ఒలను గానీ కంటింజెంట్‌లను నియమించాలని తెలిపారు. ప్రతి పిహెచ్‌సిలో రిపోర్టుల తయారీకి, ఆన్‌లైన్ వర్క్, డేటా ఎంట్రీ పనులకు డిఇఒను నియమించాలని కోరారు. పిహెచ్‌సిలలో పని చేస్తున్న ఎఫ్‌ఎన్‌ఒ, ఎంఎన్‌ఒ, కంటిజెంట్, స్టాఫ్ నర్సులకు వర్తించేలా 35 రోజుల క్యాజువల్ లీవ్, వీక్లీ ఆఫ్‌లు, పబ్లిక్ హాలిడేస్‌ను అమలు చేయాలన్నారు. 15 రోజుల లీవ్ వర్తించే వారికి (ఆప్కాస్) అన్ని పబ్లిక్ హాలిడేస్, పండగ సెలవులు, వీక్లీ ఆఫ్‌లు, జాతీయ సెలవులు వర్తిస్తున్నందున, తదనుగుణంగా వెంటనే అన్ని జిల్లాల అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఇటీవల విడుదల చేసిన జిఓ 124 ప్రకారం ఎఎన్‌ఎం గ్రేడ్-3 (హెల్త్ సెక్రెటరీ)లను వైద్యారోగ్య శాఖకు కేటాయిస్తూ తగు మార్గదర్శకాలను విడుదల చేసి, వారు వైద్యారోగ్య శాఖ పనులు మాత్రమే చేసే విధంగా ఆదేశాలు జారీ చేశారని, ఇవి జిల్లా కలెక్టర్ల నుంచి కింద స్థాయి అధికారులకు చేరలేదని, అవి చేరేలా, వారికి ఇతర పనుల నుంచి మినహాయింపు ఇచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ఒకవేళ ఇతర శాఖల పనులు చేస్తే ఆరోజు వైద్యశాఖకు సంబంధించి అన్ని పనులూ మినహాయింపు ఇవ్వాలన్నారు. ఇందుకనుగుణంగా డిఎంహెచ్‌ఒలు.. మెడికల్ అధికారులకు ఆదేశాలివ్వాలని కోరారు. ఎఎన్‌ఎం గ్రేడ్-3 నుంచి ఎంపిహెచ్‌ఎ (ఫీమేల్) ప్రమోషన్ కోసం విడుదల చేసిన సీనియార్టీ లిస్టులో ఒకే రకమైన ప్రాతిపదిక లేకుండా విడుదల చేశారని, గతంలో ప్రకటించిన ర్యాంకులకు, ఇటీవల ప్రకటించిన ర్యాంకులకు వ్యత్యాసం ఉందన్నారు. ఈ వ్యత్యాసాలను సవరిస్తూ మార్కులు, వెయిటేజ్, డేట్ ఆఫ్ జాయినింగ్‌లతో లిస్టులను ప్రకటించాల్సిందిగా కోరారు. గ్రేడ్-3 ఎఎన్‌ఎంలకు ఎంపిహెచ్‌ఎలుగా పారదర్శకంగా సినియార్టీ లిస్టును త్వరితగతిన తయారుచేసి పదోన్నతులు కల్పించాలన్నారు. ఇంటెన్సిఫైడ్ జిఎన్‌ఎం ట్రైనీలకు జిఓ 115 అమలు చేయాల్సిందిగా కోరారు. డిఎస్‌సి పారామెడికల్ సిబ్బందికి గ్రాస్ శాలరీని పునరుద్ధరిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

వర్రా రవీందర్‌రెడ్డి అరెస్టు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి, అర్బన్

వైసిపి సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీంద్రర్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. అతనితో పాటు సుబ్బారెడ్డి, ఉదయ్ అనే మరో ఇద్దరు అనుచరులను అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం రాత్రి ప్రకాశం జిల్లా మార్కా పురంలో కుంట ఆత్మకూరుకు వెళ్లే మార్గంలో పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. సోమవారం తెల్లవారుజామున కడప జిల్లా చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సాయంకాలం కోర్టుకు హాజరుపరిచారు.

తాడేపల్లి కేంద్రంగా వ్యవస్థీకృత నేరాలు : డిఐజి కోయ ప్రవీణ్

కొందరు ప్రముఖులు వ్యవస్థగా ఏర్పడి అసాంఘిక శక్తులతో కలిసి తాడేపల్లి కేంద్రంగా వ్యవస్థీకృత నేరాలకు పాల్పడ్డారని కర్నూలు రేంజి డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టిన వర్రా రవీందర్‌రెడ్డి, నేరస్థుడని తెలిసి అతనికి ఆశ్రయం కల్పించిన వెంకటసుబ్బారెడ్డి (అలియాస్ సుబ్బారెడ్డి), ఉదయకుమార్‌రెడ్డిని అరెస్టు చేశామని చెప్పారు.

ముగిసిన వాలీబాల్ పోటీలు

బాలుర విభాగంలో శ్రీకాకుళం, బాలికల్లో కడప విజేతలు

ప్రజాశక్తి-భోగాపురం (విజయనగరం జిల్లా)

విజయనగరం జిల్లా భోగాపురంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మూడు రోజులపాటు జరిగిన అండర్-14 వాలీబాల్ పోటీలు సోమవారంతో ముగిశాయి. బాలుర విభాగంలో శ్రీకాకుళం జట్టు, బాలికల విభాగంలో కడప జట్టు విజేతగా నిలిచాయి. ఆతిథ్యం ఇచ్చిన విజయ నగరం మూడో స్థానంలో నిలిచింది. బాలుర విభాగంలో శ్రీకాకుళం, విశాఖ పట్నం జట్ల మధ్య హోరాహోరీగా సాగిన ఫైనల్లో శ్రీకాకుళం క్రీడాకారులు సమిష్టిగా రాణించడంతో విజయం సాధించారు. ఇక బాలికల విభాగంలో కడప, గుంటూరు జిల్లాల మధ్య కూడా హోరాహోరీగా మ్యాచ్ సాగింది. చివరికి కడప జట్టును విజయం వరించింది. గెలుపొందిన జట్లకు విజయ నగరం జిల్లా విద్యాశాఖ అధికారి మాణిక్యం నాయుడు, డిఎస్‌డిఒ వెంకటేశ్వర రావు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కె.కృష్ణంరాజు బహుమతులు అందజేశారు. ఈ కార్య క్రమంలో వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి టి.వి.భగవాన్ దాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కెవిఎఎన్ రాజు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి జట్టు ఎంపిక

వారణాసిలో జరిగే అండర్-14 జాతీయ స్థాయి క్రీడా పోటీలకు రాష్ట్ర స్థాయి జట్టును ఎంపిక చేశారు. కె.వినయ్‌కుమార్, బి.కృష్ణ, పి.దుర్గాప్రసాద్ (శ్రీకాకుళం), నీలం భాను, పి.రాముడు, కె.రాజ్ కుమార్ (విశాఖ), ఎ.సంతు, వి.రాఘవేంద్ర (విజయనగరం), యువరాజ్, కె.శ్రీరామ్ (గుంటూరు), నవీన్‌కుమార్, కె.మహిధర్, ప్రవీణ్ (పశ్చిమగోదావరి), జె.మల్లేష్ (తూర్పుగోదావరి), గోవర్ధన్ (అనంతపురం), పి.రాజు (చిత్తూరు), జి.అభిషేక్ (కడప), టి.శ్రీహర్ష (నెల్లూరు)ను ఎంపిక చేశారు.

ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ముగ్గురు నామినేషన్

- **చివరి రోజు ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు దాఖలు**

ప్రజాశక్తి- విజయనగరం

ఉమ్మడి విజయనగరం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు సంబంధించి సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు నామినేషన్ల దాఖలు గడువు ముగిసింది. మొత్తం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. చివరి రోజు ఇద్దరు అభ్యర్థులు మూడు సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్లు జాయింట్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఎస్.సేతు మాధవన్ తెలిపారు. శృంగవరపుకోట మండలం బొడ్డవరకు చెందిన ఇందుకూరి సుబ్బలక్ష్మి స్వతంత్ర అభ్యర్థిగా రెండు సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఆమె ప్రస్తుత ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు భార్య. శృంగవరపుకోట మండలం వసి గ్రామానికి చెందిన కారుకొండ వెంకటరావు స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ పత్రాలు అందజేశారు. ఇప్పటికే మూడు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన వైసిపి అభ్యర్థి శంబంగి వెంకట చినప్పలనాయుడు రిటర్నింగ్ అధికారికి సోమవారం బి-ఫారం అందజేశారు. నామినేషన్ పత్రాల స్క్రూట్నీ మంగళవారం జరగనుంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68